కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

సోమవారం 17, ఆగస్టు 2026 16 పేజీలు



ప్రమాదాలకు పిలుపు.. గోపాల్ పల్లె మలుపు



గోదావరిఖని, ప్రభాతవార్త : పాత గనులు ఒక్కొక్కటిగా మూతపడుతున్న వేళ.. కొత్త బొగ్గు బ్లాకుల సాధన సింగరేణికి కొండంత అండగా నిలుస్తోంది. బొగ్గు ఉత్పత్తి తగ్గకుండా, సంస్థ ఆర్థిక పరిపుష్టిని కాపాడేందుకు కొత్త గనులే కీలకం కానున్నాయి. ఇటీవల తాడిచర్ల-2 బొగ్గు బ్లాక్‌ను నేరుగా సింగరేణికి కేటాయించడం, మనుగూరు పీకేఓసీ-2 డిప్‌సైడ్ బ్లాక్‌ను వేలంలో సంస్థ దక్కించుకోవడం సింగరేణి భవిష్యత్తుపై ఆశలు పెంచింది. ఈ రెండు బ్లాకుల ద్వారా వందల మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు సంస్థ ఖాతాలో చేరనున్నాయి.

సింగరేణికి కొత్త ఊపిరి

తాడిచర్ల-2, పీకేఓసీ-2తో పెరిగిన నిల్వలు

మూతపడే గనుల స్థానంలో కొత్త ప్రాజెక్టులు

రూ.2,550 కోట్ల వేలం ప్రీమియం భారం తప్పిన సంస్థ

వేలాది మందికి ఉపాధి.. ప్రభుత్వానికి భారీ ఆదాయం

కొత్త గనులు.. కొత్త నిల్వలు..

కొత్త ఉపాధి

పాత గనులకు ప్రత్యామ్నాయం....

సింగరేణిలో ప్రస్తుతం కొనసాగుతున్న కొన్ని గనులు 2027-28 నాటికి ఉత్పత్తి నిలిపివేసే దశకు చేరనున్నాయి. దీంతో వాటి ద్వారా వస్తున్న బొగ్గు ఉత్పత్తిలో గణనీయమైన లోటు ఏర్పడే అవకాశం ఉంది. ఈ పరిస్థితిని ముందుగానే అంచనా వేసిన

హుజురాబాద్ మున్సిపాలిటీలో..

సొంతింట్లో కుంపటి.. ?

ఆజ్యం పోస్తున్న ఆ ఇద్దరు మహిళ నేతలు ఎవరు..?

బహిష్కరణలో .. ఆ షాడో నేత ఎవరు..?



జమ్మికుంట/ హుజురాబాద్, ప్రభాతవార్త:

రాజకీయాలలో బలమైన పాలకపక్షానికంటే రెండింతెల రెట్టింపు ఉన్న ప్రతిపక్షం పటిష్టంగా ఉన్నప్పుడే అన్ని వర్గాల ప్రజలకు ఆశించిన రీతిలో సుపరిపాలన జరిగి నిజమైన లబ్ధిదారులకు అన్ని పథకాలు అందుతూ ఉంటాయి. సమర్థవంతమైన స్వపక్షం లేకున్న.. బలవంతమైన ప్రతిపక్షం లేకున్న.. అది గ్రామపంచాయితీ మొదలుకుని దేశ పార్లమెంట్ వరకు ఆశించిన పాలన ప్రజలకు లభించదు అంటే అతిశయోక్తి కాదు.

ఇక్కడ మాత్రం అలా కాదు సుమా.. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మున్సిపాలిటీలో వారం రోజుల క్రితం మున్సిపాలిటీ సర్వసభ్య సమావేశం మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని,



పనికిరాని పథకంగా మిషన్ భగీరథ

చొప్పదండి, ప్రభాతవార్త

కోట్లాది రూపాయలు వెచ్చించి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రతి గ్రామానికి మంచినీటి పథకంలో భాగంగా మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికి నల్ల కనెక్షన్ ఇచ్చి ప్రజల దాహార్తి తీర్చేందుకు గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చేపట్టిన మిషన్ భగీరథ పథకం నేడు ప్రజలకు ఉపయోగపడని పథకంగా మారి అటకెక్కింది. ముఖ్యంగా గ్రామీణ,

లక్షలు ఖర్చుపెట్టి నిర్మించిన వాటర్ ట్యాంకులు నిర్వీర్యం

లక్షలు వెచ్చించారు కానీ లక్షణంగా అమలుపరచక పోయారు

గ్రామాల్లో తాగునీటికి పనికిరాని పథకం అయింది

కాట్నపల్లిలో నల్ల పంపింగ్ తో మంచినీటి కి క్యూ లైన్

చొప్పదండి పట్టణంలో ప్రమాదకరంగా తలపిస్తున్న మునిసిపల్ వాటర్ ట్యాంక్

కొత్త గనులు.. కొత్త నిల్వలు.. కొత్త ఉపాధి..

మొదటి పేజీ తరువాయి..

యాజమాన్యం కొత్త బొగ్గు ప్రాజెక్టుల అభివృద్ధిపై దృష్టి పెట్టింది. కొత్త బ్లాకులు అందుబాటులోకి రావడం వల్ల పాత గనుల మూసివేతతో ఏర్పడే లోటును భర్తీ చేయడానికి అవకాశం ఏర్పడింది.

తాడిచర్ల-2తో భారీ ప్రయోజనం

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని తాడిచర్ల-2 బొగ్గు బ్లాక్ సింగరేణికి నేరుగా కేటాయించడం సంస్థకు ఆర్థికంగా ఎంతో ప్రయోజనకరంగా మారింది. ఈ బ్లాక్‌లో సుమారు 182 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నాయి. ఏటా సుమారు 6 మిలియన్ టన్నుల ఉత్పత్తి సాధించే అవకాశం ఉండగా, 40 నుంచి 50 ఏళ్ల వరకు గని కార్యకలాపాలు కొనసాగించవచ్చని అంచనా.సాధారణంగా వేలం ద్వారా బ్లాక్ దక్కించుకుంటే చెల్లించాల్సిన వేలం ప్రీమియం ఈసారి సింగరేణికి తప్పింది. దీంతో సంస్థకు కనీసం రూ.2,550 కోట్ల మేర ఆర్థిక భారం తగ్గనుంది. అంతేకాకుండా ఈ బ్లాక్ ద్వారా దీర్ఘకాలంలో రూ.64 వేల కోట్లకుపైగా ఆదాయం వచ్చే అవకాశం ఉందని కేంద్ర బొగ్గు శాఖ వెల్లడించింది. సుమారు 1,200 మందికి ప్రత్యక్ష ఉపాధి అవకాశాలు ఏర్పడే అవకాశం ఉంది.

మణుగూరు వైపు మరో బలం.....

ఇటీవల మణుగూరు పరిధిలోని పీకేఓసీ-2 డిప్‌సైడ్ బొగ్గు బ్లాక్‌ను సింగరేణి వేలంలో దక్కించుకుంది. ఈ బ్లాక్‌లో సుమారు 180 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నట్లు అంచనా. ఏటా 6 మిలియన్ టన్నుల చొప్పున సుమారు 25 ఏళ్ల పాటు ఉత్పత్తి కొనసాగించే అవకాశం ఉంది. ప్రాజెక్టు ద్వారా దాదాపు 2,000 మందికి ఉద్యోగాలు లభించే అవకాశముంది.పీకేఓసీ-2లోని బొగ్గు నాణ్యత కూడా సింగరేణికి కలిసొచ్చే అంశంగా మారనుంది. ఉత్పత్తి ప్రారంభమైతే మనుగూరు ప్రాంతంలో సంస్థ కార్యకలాపాలు మరింత విస్తరించే అవకాశం ఉంది.

నైనీతో మరో అడుగు.....

ఒడిశాలోని నైనీ బొగ్గు బ్లాక్ కూడా సింగరేణి భవిష్యత్తులో కీలక పాత్ర పోషించనుంది. ఈ బ్లాక్‌లో సుమారు 340 మిలియన్ టన్నుల నిల్వలు ఉన్నట్లు కేంద్ర బొగ్గు శాఖ పేర్కొంది. ఏటా సుమారు 10 మిలియన్ టన్నుల ఉత్పత్తి సాధించే అవకాశం ఉండటంతో సింగరేణి ఉత్పత్తి సామర్థ్యానికి ఇది అదనపు బలం కానుంది.

ఆదాయం.. ఉపాధికి ఊతం..

కొత్త బొగ్గు గనుల అభివృద్ధితో సింగరేణి ఉత్పత్తి పెరగడమే కాకుండా తెలంగాణ ప్రభుత్వానికి రాయల్టీలు, ఇతర మార్గాల్లో భారీ ఆదాయం సమకూరే అవకాశం ఉంది. తాడిచర్ల-2 ద్వారా రాష్ట్రానికి సుమారు రూ.16 వేల కోట్ల వరకు ఆదాయం వచ్చే అవకాశం ఉందని కేంద్ర మంత్రి తెలిపారు. కొత్త గనుల చుట్టూ రవాణా, యంత్రాల నిర్వహణ, కాంట్రాక్టు పనులు, సేవారంగాల్లోనూ ఉపాధి అవకాశాలు పెరగనున్నాయి.

అసలు సవాలు.. ఉత్పత్తి ప్రారంభం...

కొత్త బ్లాకులు సాధించడం ఒక విజయమైతే.. వాటిని సకాలంలో అభివృద్ధి చేసి ఉత్పత్తి ప్రారంభించడం సింగరేణికి అసలు సవాలుగా మారనుంది. భూసేకరణ, పర్యావరణ అనుమతులు, అటవీ అనుమతులు, మౌలిక వసతుల కల్పన వంటి ప్రక్రియలను వేగంగా పూర్తి చేయాల్సి ఉంటుంది. కొత్త గనుల నుంచి ఉత్పత్తి నిర్దేశిత సమయంలో ప్రారంభమైతే పాత గనుల మూసివేతతో ఏర్పడే లోటును పూడ్చడంతో పాటు సింగరేణి భవిష్యత్తుకు దీర్ఘకాలిక భరోసా లభించనుంది.

కొత్త గనులు.. కొత్త నిల్వలు.. కొత్త ఉపాధి.....

ఇటీవలి పరిణామాలు సింగరేణికి రాబోయే దశాబ్దాల ఉత్పత్తి ప్రణాళికకు బలమైన పునాది వేస్తున్నాయి. అయితే ఈ అవకాశాలను సంస్థ ఎంత సమర్థంగా వినియోగించుకుంటుందన్నదే కీలకం.

హుజురాబాద్ మున్సిపాలిటీలో.. సొంతింట్లో కుంపటి.. ?

మొదటి పేజీ తరువాయి..

కమీషనర్ కిషన్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా.. ఇక్కడ విచిత్రమైన పరిణామాలు చోటు చేసుకున్నాయి. మున్సిపాలిటీలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ పాలకవర్గానికి చెందిన స్వపక్ష సభ్యులు.. బిఆర్ఎస్, బిజెపి పార్టీలకు చెందిన కౌన్సిలర్లు అందరు ఏకదాటిగా.. ముకుమ్మడిగా మున్సిపల్ సమావేశాన్ని బహిష్కరించారు అంటే ఈ తతంగంలో.. సొంత పార్టీలోనే కుంపటి రగులుతున్నట్లు రాజకీయ విశ్లేషకులు 30వార్డులలో ఓట్లు వేసిన ప్రజలు చర్చోపచర్చలు జరుపుతున్నారు. దీని కంతటికి కారణం మున్సిపల్ చైర్‌పర్సన్ ఏ నిర్ణయాలు తీసుకున్న.. ? ఏ పనులకు నిధులు కేటాయించిన..? ఏ వార్డు సందర్శనకు వెళ్లిన కనీసం ఆ వార్డు కౌన్సిలర్‌కు అయిన సమాచారం లేకుండా వెళ్తున్నారని, మున్సిపల్ కౌన్సిలర్లకు ఇవ్వవల్సిన కనీస గౌరవం ఇవ్వడం లేదన్న నేపంతో.. స్వపక్షానికి చెందిన మున్సిపల్ కౌన్సిలర్‌లు సమావేశానికి బహిష్కరించారని కొందరు కౌన్సిలర్లు

వాపోతుండగా ప్రతిపక్ష పార్టీలకు చెందిన బిఆర్ఎస్ కౌన్సిలర్‌ల వెనుక శాసనసభ్యుని హస్తం ఉందని మరికొందరు వాదిస్తున్నారు..? బిజెపి కౌన్సిలర్‌ల బహిష్కరణ వెనుక ఎవరు ఉన్నట్లు...? అని రాజకీయ విశ్లేషకులు, హుజురాబాద్ పట్టణానికి చెందిన మేదావి వర్గాలు పట్టణంలోని ప్రధాన కూడళ్లలో అక్కడక్కడ చర్చలు చేస్తున్నారు. ఒక్కమాటలో చెప్పాలంటే పట్టణ ప్రజలు చెబుతున్న తతంగంలో మున్సిపాలిటీలోని ఒక మహిళ ప్రజా ప్రతినిధి, మరో ప్రభుత్వ అధికార సంస్థలో పచ్చ పెన్ను అర్హత ఉన్న మరో మహిళ ప్రతినిధి వీరిద్దరి బలాన్ని అవకాశంగా అడ్డుపెట్టుకుని పొలిటికల్‌లో షాడోగా అధికార పార్టీలో చలామణి అవుతున్న ఒక నాయకుడు మున్సిపల్ సమావేశం బహిష్కరణకు పావులు కదిపారని పట్టణ ప్రజలు బాహాటంగా వేలెత్తి చూపుతున్నారు..? మున్సిపాలిటీలో



ఇక్కడి వింత సంఘటనపై చర్చలు జరుగుతున్నాయి. మున్సిపాలిటీలో చోటు చేసున్న సంఘటనలపై నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఓడితల ప్రణవ్ ఆదేశాలతో ఓ కాంగ్రెస్ నేత ఓ రహస్య ప్రాంతంలో గత వారం రోజులుగా విడుతల వారిగా చర్చలు, సమావేశాలు, బుజ్జగింపులు, పలు పలు విధాలుగా పడరాని పాట్లు పడుతున్నారు. అక్కడ ఎంత మెనత్ చేయడం జరిగిన స్వపక్షంలో ఉండి అనేక విధాలుగా రెండున్నర సంవత్సరాలలో అధికార కాంగ్రెస్ పార్టీ సహాకారంతో పదవులు పొంది, ఓ వెలుగు వెలుగుతున్న ఆ షాడో నేత బహిరంగంగా బయటకు రాకపోవడం తన చేతిలో రిమోట్ పెట్టుకుని మహిళ నేతలతో సొంతింటిలో కుంపటిలు పెట్టడం ఏ వర్గం ప్రజల సైతం జీవించుకోలేకపోతున్నారు. పరిస్థితులు ఇలాగే కొనసాగుతే రేపు రాబోయే రోజుల్లో ఎవరికి నష్టం జరుగుతుందో..? ఎవరికి మేలు జరుగుతుందో..? ఆత్మవలోకనం చేసుకోవల్సిన బాధ్యత ఆ షాడో నేతపై, ఆయన అనుచర వర్గంపై ఉంది అని పట్టణ ప్రజలు బాహాటంగా అంటున్నారు. ఇంత జరుగుతున్న అధికార పార్టీ పెద్దల దృష్టికి సమస్యను తీసుకెళ్లి కొరడ జుళిపించవల్సిన చోట జుళిపించకపోవడాన్ని స్వపక్ష పార్టీలలోని కౌన్సిలర్‌లు తప్పుపడుతున్నారు. ప్రతిపక్ష పార్టీలకు చెందిన కౌన్సిలర్‌లు అధికార పార్టీలోని అనేక్యతను పసిగట్టి వారి పటిష్టానికి రానున్న కాలంలో చేపట్టవల్సిన కార్యక్రమాల గూర్చి వారు ఇప్పటి నుండే ప్రణాళికలు రచించుకుంటున్నారు. ఏదిఎమైనప్పటికి హుజురాబాద్ నియోజకవర్గంలో ఉన్న మున్సిపాలిటీలలో ఒకటి అధికార కాంగ్రెస్ పార్టీకి, మరోకటి జమ్మికుంట మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీకి ఉండడంతో రాష్ట్ర ప్రభుత్వం నుండి ఆశించిన మేర నిధులు తెచ్చుకుని మున్సిపాలిటీని అభివృద్ధి చేసుకునే అవకాశం ఒక్క హుజురాబాద్ మున్సిపాలిటీకే ఉంది. అలాంటిది బహిష్కరణలతో ఎవరికి లాభం..?, ఎవరికి నష్టమో..? పునరాలోచనలు చేయాలని పట్టణ ప్రజలకు కోరుకుంటున్నారు.

ఏకచక్రాదిపత్యం జరుగుతుందన్న ఆలోచనలు చేస్తున్న ఆ ఇద్దరు మహిళలు వారిని అడ్డుపెట్టుకుని రాజకీయాలలో షాడోగా అధికారాన్ని చలాయిస్తున్న ఆ ప్రజాప్రతినిధి నియోజకవర్గ అధికార పార్టీకి చెందిన అధినేతను ప్రతిపక్ష పార్టీల ముందు పలుచన చేయాలన్న దురుద్దేశంతో పావులు కదుపుతున్నారని పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు ప్రభాతవార్తతో తమ ఆవేదనను వ్యక్తం చేసారు. ఏదిఎమైనప్పటికి హుజురాబాద్ మున్సిపాలిటీలో అధికార పార్టీకి చెందిన సభ్యులు సంపూర్ణ మెజారిటీ ఉన్నప్పటికి పార్టీ అధేశాలను

దిక్కరించి, సొంతటిలో కుంపటి వెలిగించడం పట్ల రాజీకయ విశ్లేషకులు పరిపరి విధాలుగా సమలోచనలు చేస్తున్నారు. ఒక సామాజిక వర్గం ప్రజలు ఆవేదనతో విద్యావంతురాలైన ఒక దళిత మహిళ మున్సిపల్ చైర్‌పర్సన్ కావడాన్ని కొన్ని వర్గాల ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారని.. ఇంతకాలం ఆ వర్గాలకు చెందిన నేతలు ఎన్నో ఉన్నతమైన పదవులు చేపట్టి మమ్మల్ని పాలించలేదా..? వారి ఆగడాలను మేము బరించలేదా..? ఇప్పుడు అధికార పార్టీ ఆగ్రనేతను ప్రతిపక్షాల ముందు చిన్నబుచ్చడానికి రాజకీయాలను శాసిస్తున్న ఆ షాడో రాజకీయ నేత మహిళలను అడ్డుపెట్టుకుని వారి సొంతింటిలోనే కుంపటి వెలిగించి పోగ పెట్టడాన్ని సర్వత్ర వ్యతిరేకిస్తున్నారు.

వారం రోజులుగా..

కౌన్సిలర్‌లతో మంతనాలు..

హుజురాబాద్ మున్సిపాలిటీలో మున్సిపల్ సమావేశాన్ని కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీలకు చెందిన అన్ని పార్టీల కౌన్సిలర్‌లు బహిష్కరించడంతో ఒక్కసారిగా హుజురాబాద్ పట్టణ ప్రజలతో పాటు యావత్తు కరీంనగర్ పాతజిల్లా పరిదిలోని మున్సిపాలిటీ పరిధిలో

పనికిరాని పథకంగామిషన్ భగీరథ

మొదటి పేజీ తరువాయి..

పట్టణ ప్రాంతాల ప్రజల దాహార్తి తీర్చేందుకు అప్పటివరకు గ్రామాల్లో ఉన్న సంప్రదాయ మంచినీటి బావుల ద్వారా నల్ల నీరు అందించే విధానానికి స్వస్తి పలికి కొత్త తరం పథకం ద్వారా ఇంటింటికి నల్ల కనెక్షన్ ఇచ్చి ప్రజలందరి దాహార్తి తీర్చాలన్న గత ప్రభుత్వ విధానం నేడు ఎందుకు పనికి రాకుండా పోయింది. తిరిగి గతంలో గ్రామ పంచాయతీల ద్వారా తవ్వించి ఏర్పాటు చేసుకున్న మంచినీటి బావులే నేడు గ్రామాల ప్రజల కు దిక్కయ్యాయి. ముఖ్యంగా సంప్రదాయ పద్ధతిలో వేసిన పైప్ లైన్ లను కొత్తగా వేసిన మిషన్ భగీరథ పైపులైన్లను వేయడంతో పాత పైపులైన్లన్నీ ధ్వంసం అయిపోయి, సీసీ రోడ్లన్నీ కూడా తీవ్రంగా ధ్వంసమై నష్టాన్ని తీసుకువచ్చాయి. చొప్పదండి పట్టణంలో అమృత్ పథకం కింద తాగునీటికై కోట్లాది రూపాయలను వెచ్చించి కొత్తగా బావిని తవ్వి పెద్ద ఎత్తున పైపులైన్లు వేసి మంచి నీరు అందించేందుకు తవ్వకాలు ప్రారంభించడంతో మిషన్ భగీరథ పథకం కింద వేసిన పైప్ లైన్లు ఎందుకు పనికిరాని పరిస్థితి ఏర్పడింది. పైగా మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికి నల్ల కనెక్షన్ చాలా ప్రాంతాలలో ఇచ్చిన దాఖలాలు కూడా లేవు. మరో ప్రక్క చొప్పదండి మండలంలో ఆర్నకొండలో పాత వాటర్ ట్యాంకులు మూడు ఉండగా మిషన్ భగీరథ ద్వారా మరో మూడు ట్యాంకులు నిర్మించారు. భూపాలపట్నంలో పాతది ఒకటి, మిషన్ భగీరథ ద్వారా మరొకటి నిర్మించారు. చాకుంటలో పాతవి ఒకటి, మిషన్ భగీరథ ద్వారా రెండు నిర్మించారు. చిట్యాల పల్లి లో పాతది ఒకటి, భగీరథ కింద ఒకటి నిర్మించారు. దేశాయిపేటలో పాతది ఒకటి, భగీరథ కింద ఒకటి, గుమ్లాపూర్ లో పాతది ఒకటి, భగీరథ ఒకటి, కాట్నపల్లిలో పాతవి రెండు, మిషన్ భగీరథ రెండు, మల్లన్న పల్లిలో మిషన్ భగీరథ ఒకటి, సాంబయ్య పల్లి లో భగీరథ ఒకటి, కొలిమి కుంటలో పాతది ఒకటి, భగీరథ ఒకటి, గుంటూరు పల్లి లో భాగీరథ ఒకటి, కొలిమికుంటలో పాతది ఒకటి, భగీరథ ఒకటి, కోనేరుపల్లిలో పాతది ఒకటి, మంగళంపల్లిలో పాతది ఒకటి, పెద్ద కురుమ పల్లిలో పాతది ఒకటి, భగీరథ ఒకటి, బీరం రాజయ్య పల్లి లో భగీరథ ఒకటి, రాగం పేటలో పాతది ఒకటి, భగీరథ ఒకటి, రేవెల్లిలో పాతది ఒకటి, భగీరథ ఒకటి, పెద్ద కుర్మపల్లిలో భగీరథ ఒకటి, రుక్మాపూర్ లో పాతవి రెండు, భగీరథ ఒకటి, రామలింగంపల్లిలో పాతది ఒకటి, భగీరథ ఒకటి, వెదురు గట్టలో పాతవి ఒకటి, భగీరథ ఒకటి వాటర్ ట్యాంకులు ఉన్నాయి. మండలంలో గ్రామ పంచాయతీల ద్వారా నిర్మించినది 17 ఉండగా, మిషన్ భగీరథ ద్వారా 23 వాటర్ ట్యాంకులను నిర్మించారు. గ్రామాల్లో అటు మిషన్ భగీరథ నీళ్లు ఏ గ్రామంలో కూడా మంచినీటికై ప్రజలు వాడుకోవడం లేదు. మురికి నీరు వస్తుందని, బాగాలేవని ప్రజలు వాటిని కేవలం ఇతర అవసరాలకు మాత్రమే వాడుకుంటున్నారు. ఇక్కడ మిషన్ భగీరథ నీటి ప్రస్తావనే లేదు. రుక్మాపూర్ గ్రామంలో మిషన్ భగీరథ వాటర్ ట్యాంకు పూర్తిగా ప్రజలు వాడకపోవడంతో నిర్వీర్యం అయింది. రాగం పేటలో పంచాయతీ వాటర్ ట్యాంక్ చెడిపోయి ప్రమాదకరంగా మారి మీరు అంతా కిందికి కారిపోతుంది. ఇది దాదాపు శిథిలం కావడంతో ఇక్కడ కూడా ప్రజలు వాడటం లేదు. ఈ గ్రామంలో కూడా గతంలో నిర్మించిన మంచినీటి భావిద్వారా వచ్చిన నీటిని తాగునీటికై ప్రజలు ఉపయోగిస్తున్నారు. కొన్ని గ్రామాల్లో రక్షిత మంచినీటి పథకం కింద నిర్మించిన వాటర్ ట్యాంకులు అత్యవసరం అయ్యాయి. రాగంపేట గ్రామంలో శిథిలావస్థకు ప్రధాన వాటర్ ట్యాంక్ చేరడంతో అక్కడ ఒక రక్షి త మంచినీటి వాటర్ ట్యాంకు అవసరం ఉంది. కాట్న పెల్లిలో గతంలో నిర్మించిన వాటర్ ట్యాంకు పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో దానిని కూల్చివేశారు. ఇక్కడ సైతం మరో వాటర్ ట్యాంకు ప్రజలకు అత్యవసరం ఉంది. మిషన్ భగీరథ పథకం ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజలకు మంచినీరు అందించాలన్న సంకల్పం మంచిదే అయినప్పటికీ అది కాస్త అందుకు ఉపయోగపడకపోవడం తో ప్రజలు వేస్తూ పోతున్నారు. కోట్లాది రూపాయలు వెచ్చించి చేపట్టిన పథకం నేడు ప్రజల తాగునీటి అవసరాలకు ఉపయోగపడకపోవడంతో ప్రజలు ఈ పథకంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మిషన్ భగీరథ నిర్మాణ సమయంలో చేసిన తప్పుల వల్లే ముఖ్యంగా గుడ్ మానేరులో ఉన్న సంపుల ఏర్పాటు చేసే క్రమంలో ఆ ప్రాంతాల్లో ఉన్న గ్రామాల శిథిలాలను పూర్తిగా తొలగించకుండానే సంపులు ఏర్పాటు చేయడం వల్లే నేడు మిషన్ భగీరథ నీళ్లు మురికినీరుగా మారి ప్రజలకు మంచినీటి అవసరాలకు ఉపయోగపడని విధంగా తయారయ్యాయి అన్న అపవాదు నెలకొంది. ఈ ట్యాంకుపై పలుమార్లు ఫిర్యాదులు చేసిన, చివరికి ప్రజావాణిలో కలెక్టర్కు ఫిర్యాదు చేసిన ఇంతవరకు ఎలాంటి చర్యలు చేపట్టక పోవడంతో ప్రజలు అభ్రప్రతాభావంతో కొట్టుమిట్టాడుతున్నారు. వాటర్ ట్యాంకు కు మరమ్మతులు చేపట్టిన ఫలితం లేదని ఈ ప్రాంత ప్రజలు పేర్కొంటున్నారు. పూర్తిగా తొలగించే పరిస్థితి ఉండడంతో కొత్త ట్యాంకును నిర్మించాల్సిన అవసరం ఉంది.

అనాలోచితంగా సంపుల ఏర్పాటు వైఫల్యం వల్లే ఈ దుస్థితి..

సింగిరెడ్డి కృష్ణారెడ్డి, బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాగం పేట

మిషన్ భగీరథ పథకం నిర్మాణ సమయంలో మేడ్ మానేరులో ఏర్పాటు చేసిన సంపుల ప్రాంతంలో కోల్పోయిన గ్రామాల శిథిలాలను పూర్తిగా తొలగించక అలాగే వదిలివేయడం వల్లే నేడు నీరు పూర్తిగా కలుషితమైంది. దీంతో ఆ సమయంలో 15 రోజుల పాటు నీటిని కూడా నిలిపివేశారు. ఇప్పటికైనా ఆ శిథిలాలను తొలగించి నీటిని శుద్ధ జల కేంద్రం ద్వారా శుద్ధి చేసి మెరుగైన మంచినీటిని ప్రజలకు అందించాలి. అధికారుల పర్యవేక్షణ ఎప్పటికప్పుడు కొనసాగాలి.

ప్రమాదంలో ఉన్న వాటర్ ట్యాంకులు తొలగించాలి

సంగ నరేష్, బీజేపీఎం జిల్లా అధ్యక్షులు, చొప్పదండి

చాలా ఏళ్ల క్రితం నిర్మించిన రక్షి త మంచినీటి పథకం వాటర్ ట్యాంకులు శిథిలావస్థకు చేరుకొని తీవ్ర ప్రమాదాన్ని తలపిస్తున్నాయి. పట్టణంలోని 13వ వార్డులో వాటర్ ట్యాంకు శిథిలావస్థకు చేరుకొని ఏళ్ల గడుస్తుంది. చుట్టుప్రక్కల నివాసం ఉంటున్న ప్రజలు బిక్కుబిక్కుమంటూ రోజులు లెక్క పెట్టుకుంటున్నారు. తక్షణమే ఆ వాటర్ ట్యాంకు తొలగించి కొత్త వాటర్ ట్యాంకును నిర్మించాలి.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

తెలంగాణ రాష్ట్ర కోఇంచార్జి సచిన్ సావంత్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:ప్రతి నెల సమావేశాలు ఏర్పాటు చేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలనితెలంగాణ రాష్ట్ర కోఇంచార్జి సచిన్ సావంత్ పేర్కొన్నారు కరీంనగర్ ఇందిరా భవన్‌లో ఆదివారం జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ అఫైర్స్ కమిటీ సమావేశం ఎఐసిసి కార్యదర్శి,తెలంగాణ రాష్ట్ర కోఇంచార్జి సచిన్ సావంత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గాజంగి నందయ్యతో కలిసి మున్సిపల్ చైర్‌పర్సన్ సమీండ్ల వాణిశ్రీనివాస్ సచిన్ సావంత్‌ను శాలువాతో సత్కరించి, మొక్కను అందజేశారు.ఈ సమావేశంలో జగిత్యాల జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి చేపట్టాల్సిన భవిష్యత్ కార్యాచరణ,పార్టీ కార్యక్రమాల నిర్వహణపై సుదీర్ఘంగా చర్చించారు.ప్రతి నెల క్రమం తప్పకుండా జిల్లా ప్యాక్ సమావేశం నిర్వహిస్తూ,నిర్ణయించిన అజెండా ప్రకారం పార్టీ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని నాయకులకు సూచించారు.కాంగ్రెస్ పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ప్యాక్ సభ్యుడు కంకణబద్ధులై,పూర్తి అంకితభావంతో



పనిచేయాలని సచిన్ సావంత్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ధర్మపురి మున్సిపల్ చైర్‌పర్సన్ వేముల నాగలక్ష్మి ,కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి ముకేష్ కన్నా,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బీరం రాజేష్,ఎన్ఎస్ యుఐ అధ్యక్షులు భార్గవ్, ఎన్ఆర్ఐ సెల్ కన్వీనర్ చాంద్ పాషా,ఎస్సీ సెల్ అధ్యక్షులు దుమాల రాజ్‌కుమార్,ఎస్టి సెల్ అధ్యక్షులు లావుడ్య సురేందర్ నాయక్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు

కత్తి పోట్ల కలకం..!

-యువకుడిపై హత్యాయత్నం కత్తితో దాడి, పరిస్థితి విషమం

-నిమ్మపల్లిలో ఘటచికిత్స పొందుతున్న యువకుడు

కోనరావుపేటరూరల్,ప్రభాతవార్త:



మండలంలోని నిమ్మపల్లి గ్రామంలో ఓ యువకుడిపై కత్తితో దాడిచేయగా తీవ్రగాయాలైన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మల్కపేట గ్రామానికి చెందిన అజయ్ అనే వ్యక్తి ఓ అమ్మాయిని ప్రేమించి పెళ్లిచేసుకున్నాడు. అయితే తన చెల్లెలను ప్రేమించి పెళ్లి చేసుకున్నాడనే కోపంతో సురేష్ అనే వ్యక్తి తన మిత్రుడితో కలిసి అజయ్‌పై కత్తితో దాడి చేశాడు. ఈక్రమంలో అజయ్‌కు తీవ్రగాయాలు కాగా గమనించిన స్థానికులు సిరిసిల్ల ఏరియా దవాఖనకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో అక్కడి నుండి కరీంనగర్ తరలించారు. కాగా కత్తితో దాడి చేసిన వ్యక్తిని పట్టుకుని పోలీసులు విచారణ జరుపుతున్నట్లు సమాచారం. కాగా ప్రేమ వ్యవహారమే ఇంతటి దారుణానికి ఓడిగట్టిందా లేక మరే ఇతర కారణామా అనే విషయాలు తెలియాల్సి ఉంది.

టిప్పర్ ఢీకొని రైతు మృతి

ముస్తాబాద్ ప్రభాత వార్త:

టిప్పర్ ఢీకొని రైతు మృతి చెందిన సంఘటన ముస్తాబాద్ మండలం గూడెం గ్రామశివారులో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన సుల్తాని యాదిరెడ్డి(61)తన భార్య అంజమ్మతో కలిసి ఆదివారం ద్విచక్ర వాహనంపై మాల్లారెడ్డిపేట నుండి అవునూరులో వున్న తన కూతురి వద్దకు వెళ్తుండగా గూడెం గ్రామ శివారులో వున్న పెట్రోల్ పంపు సమీపములో ఎదురుగా వస్తున్న టిప్పర్,ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో యాదిరెడ్డి అక్కడిక్కడే మృతి చెందాడు.మృతుడి భార్య అంజమ్మకు గాయాలు కాగా చికిత్స నిమిత్తం సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై మృతుడి బంధువు సుల్తాని సతీష్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ప్రమాదానికి కారణమైన టిప్పర్ డ్రైవర్ పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ముస్తాబాద్ ఎస్సై జ్యోతి తెలిపారు.

తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల స్వీపర్ స్కావెంజర్స్ యూనియన్ అడ్హాక్ కమిటీ ఎన్నిక

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త :

తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల స్వీపర్ స్కావెంజర్స్ యూనియన్ అడ్హాక్ కమిటీని ఆదివారం మహాత్మ జ్యోతిబాపూలే సర్కస్ గ్రౌండ్ లో జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.జిల్లా కన్వీనర్ గా నేరెళ్ల రమేష్, కో కన్వీనర్ లుగా ఉల్లెందుల లక్ష్మి, గసికంటి అశ్విని, గౌస్ బాషా, మునిగంటి అనిల్ కుమార్, పంతంగి పద్మ, కొంకటి రజిత, రజియా బేగం, షాజియా సమ్రీన్, లింగంపల్లి మమత, కుర్ర పద్మ లు నియమితులయ్యారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు,మీసం లక్ష్మణ్ నియామక పత్రాలు అందజేశారు.

పేకాట స్థావరంపై ఇబ్రహింపట్నం పోలీసుల దాడి

-ఏడుగురు పేకాట పేకాట రాయుళ్లు అరెస్టు..

నగదు స్వాధీనం

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని డబ్బా గ్రామ శివారులో నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై పోలీసులు మెరుపు దాడి నిర్వహించి ఏడుగురు పేకాటరాయుళ్లను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రూపాయలు 8,300 నగదు, పేకముక్కలను స్వాధీనం చేసుకున్నట్లు ఇబ్రహీంపట్నం ఎస్ఐ నవీన్ కుమార్ తెలిపారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, డబ్బా గ్రామ శివారులో కొందరు వ్యక్తులు పేకాట ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారం అందడంతో శనివారం రాత్రి ఇబ్రహీంపట్నం ఎస్ ఐ నవీన్ కుమార్ తన సిబ్బందితో కలిసి ఆకస్మికంగా దాడి నిర్వహించారు.డబ్బా, వర్షకొండ, అమ్మక్కపేట, మెట్‌పల్లి ప్రాంతాలకు చెందిన ఏడుగురు వ్యక్తులు డబ్బులు పెట్టి పేకాట ఆడుతూ పోలీసులకు పట్టుబడ్డారు.దాడి సమయంలో వారి వద్ద ఉన్న రూ.8,300 నగదు, పేకముక్కలను స్వాధీనం చేసుకున్న పోలీసులు, నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పేకాట, జూదం వంటి అక్రమ కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ ఐ నవీన్ కుమార్ హెచ్చరించారు.ప్రజలు అక్రమ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, ఎక్కడైనా పేకాట లేదా ఇతర చట్టవిరుద్ధ కార్యక్రమాలు జరుగుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు.

నేరాలు-దారుణాలు

బేగంపేట పెద్దమ్మ ఆలయంలో చోరీ

సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించిన మంథని సీఐ

రామగిరి ప్రభాతవార్త



రామగిరి మండలం బేగంపేట గ్రామంలోని పెద్దమ్మ దేవాలయంలో శనివారం గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. గ్రామ శివారులో ఉండే పెద్దమ్మ ఆలయాన్ని శుభ్రం చేయడానికి మధునమ్మ అనే మహిళా ఉదయం వెళ్లింది. ఆలయం తలుపులు, తాళాలు పగులగొట్టి ఉన్నాయని గుడి చైర్మన్ బొంతల రవికి సమాచారం అందించింది. ఆలయ పుజారి, చైర్మన్ కలిసి వెళ్లి ఆలయాన్ని పరిశీలించి పోలీసులు సమాచారం అందించారు. మంథని సీఐ బుద్దే స్వామి, రామగిరి ఎస్సై తాడవేణ శ్రీనివాస్ ఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. అమ్మవారి రెండు పుస్తెలు, రెండు ముక్కు పుడకలు, హుండిలోని రూ.500 ఎత్తుకెళ్లినట్లు గుర్తించారు. ఆలయ చైర్మన్ రవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.

అనారోగ్యంతో యువకుడు మృతి

మల్లాపూర్, ప్రభాతవార్త:



అనారోగ్యంతో యువకుడు మృతి చెందడంతో మల్లాపూర్ మండలంలోని కొత్తదాంరాజుపల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఉత్కం హనుమంతు చిన్న కుమారుడు ఉత్కం అజయ్ గత కొన్ని రోజులుగా జ్వరంతో బాధపడుతున్నాడు.మొదట జగిత్యాలలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందిన అజయ్ పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం కరీంనగర్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి మరింత విషమించడంతో ఆదివారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.అజయ్ చదువుకున్న యువకుడిగా, మృదుస్వభావిగా, అందరితో కలుపుగోలుగా ఉండేవాడని గ్రామస్తులు తెలిపారు. చిన్న వయసులోనే మృతి చెందడంతో కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. అజయ్‌కు భార్య, పిల్లలు ఉండటంతో కుటుంబానికి ఈ విషాదం తీరని లోటుగా మారింది.అజయ్ తండ్రి ఉత్కం హనుమంతు గతంలో కొత్తదాంరాజుపల్లి సర్పంచ్‌గా పనిచేయడంతో పాటు గౌడ సంఘం అధ్యక్షుడిగా కూడా సేవలందించారు. ఆయనకు అజయ్ చిన్న కుమారుడు కావడంతో కుమారుడి మృతి కుటుంబ సభ్యులను తీవ్రంగా కలచివేసిందని గ్రామస్థులు పేర్కొ న్నారు.

జూదం ఆడుతున్న ఏడుగురు అరెస్ట్

రూ.6 వేల నగదు, 6 సెల్‌ఫోన్లు, 2 మోటార్ సైకిళ్లు స్వాధీనం

ఓదెల,ప్రభాతవార్త:



పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓదెల మండలం కనగర్తి గ్రామ భగత్‌సింగ్ నగర్ సమీపంలోని చెరువు మత్తడి శివారులో డబ్బులు పందెంగా పెట్టి అక్రమంగా జూదం (3 ముక్కల ఆట) ఆడుతున్న ఏడుగురిని పోత్కపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ.6,000 నగదు, ఆరు మొబైల్ ఫోన్లు, రెండు మోటార్ సైకిళ్లు.1) ఏపీ 15 ఎం 0955హీరో ఫ్యాషన్ ప్లస్,2) ఏపీ 15 బిసి 0832టీవీఎస్ స్టార్ స్పోర్ట్స్, 52 పేకముక్కలను స్వాధీనం చేసుకున్నారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శనివారం (ఆగస్టు 15) సాయంత్రం 4 గంటల ప్రాంతంలో హెడ్ కానిస్టేబుల్ కిషన్, పీసీలు రాజేందర్, రమేష్ పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, చెరువు మత్తడి వద్ద కొందరు వ్యక్తులు డబ్బులు పందెంగా పెట్టి పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందింది. దీంతో పోలీసులు అక్కడికి చేరుకుని మధ్యవర్తుల సమక్షంలో దాడి నిర్వహించి ఏడుగురిని అదుపులోకి తీసుకున్నారు.అరెస్టయిన వారిలో తాళ్లపల్లి శ్రీనివాస్, తాళ్లపల్లి మల్లేష్, తాళ్ళపల్లి శంకర్, కుక్క సదానందం, సర్ధన కొమురవెల్లి, అంబటి రమేష్, తోట శ్రీనివాస్ ఉన్నారు.నిందితులు డబ్బులు పందెంగా పెట్టి 3 ముక్కల ఆట ఆడుతున్నట్లు అంగీకరించడంతో, పంచనామా నిర్వహించి వారి వద్ద ఉన్న నగదు, పేకముక్కలు, మొబైల్ ఫోన్లు, వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా చట్టవ్యతిరేక జూదం వంటి కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షి ంచేది లేదని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోత్కపల్లి ఎస్ఐ సిహెచ్. సనాత్ కుమార్ హెచ్చరించారు.

కోరుట్లలో ఘనంగా శ్రావణ మాస సామూహిక వనభోజన మహోత్సవం

– గ్రామదేవతలు శ్రీ మహాలక్ష్మి,శ్రీ పోచమ్మ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు

కోరుట్ల టౌన్,ప్రభాతవార్త:





పట్టణ ఆర్యవైశ్యసంఘం, కోరుట్ల ఆధ్వర్యంలో శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని నిర్వహించిన సామూహిక వనభోజన మహోత్సవం ఆదివారం భక్తిశ్రద్ధలు, సంప్రదాయ వైభవం, ఆత్మీయతల నడుమ అత్యంత ఘనంగా జరిగింది. పట్టణంలోని ఆర్యవైశ్య సోదర సోదరీమణులు, మహిళలు, యువత, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొనగా, సుమారు 1200 మంది సామూహిక వనభోజనాలను స్వీకరించారు. శ్రావణ మాసంలో గ్రామదేవతలను పూజించడం మన పూర్వీకుల నుంచి వస్తున్న ఆచార సంప్రదాయమని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామదేవతలైన శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, శ్రీ పోచమ్మ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖశాంతులు, సిరిసంపదలతో ఉండాలని, పట్టణం సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు. మహాలక్ష్మి అమ్మవారు ఐశ్వర్యం, ధాన్యం, ధైర్యం, సౌభాగ్యం, శుభాలకు అధిదేవతగా హిందూ సంప్రదాయంలో విశిష్ట స్థానాన్ని కలిగి ఉన్నారని పేర్కొన్నారు. లక్ష్మీ కటాక్షం అంటే కేవలం ధనసంపద మాత్రమే కాదని, కుటుంబంలో ప్రేమ, ఆరోగ్యం, సద్బుద్ధి, సంతృప్తి, ధర్మబద్ధమైన జీవనం కూడా నిజమైన లక్ష్మీ సంపదలేనని వివరించారు. శ్రావణ మాసంలో అమ్మవారిని భక్తిశ్రద్ధలతో ఆరాధించడం ఎంతో పుణ్యప్రదంగా భావిస్తారని తెలిపారు.ఈ వేడుకల్లో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, కోరుట్ల మున్సిపల్‌చైర్మన్ తిరుమల వసంతగంగాధర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పడిగెల శ్రీనివాస్, సంఘ నాయకులతో సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో వనభోజన సమర్పకులు, సనాతన ధర్మ ప్రచార సమితి అధ్యక్షులు మంచాల జగన్ రోజారమణి దంపతులు, ప్రముఖ వ్యాపారవేత్త, విమాక్స్ ఏ సొల్యూషన్స్ ఇండియా సీఈఓ మంచాల విశాల్ దివ్య దంపతులు, 13 సార్లు రాష్ట్ర ప్రభుత్వ నంది అవార్డుల స్వీకర్త, లక్ష్మీపతి ప్రొడక్షన్స్ అధినేత తాటికొండ లక్ష్మీపతి సంధ్య, పట్టణ ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి చౌదరి సూర్యకాంత్, కోశాధికారి ఎలిమి బుచ్చన్న, వాసవి దేవాలయ అధ్యక్షులు పడిగెల పవన్, మున్సిపల్ కౌన్సిలర్ వెలుగురి శ్వేత కిరణ్, మాజీ కౌన్సిలర్లు బట్టు సునీల్, ఆడెపు కమల మధు, అయ్యప్ప దేవాలయ వ్యవస్థాపకులు చిద్రాల నారాయణ గురుస్వామి, కిరాణా వర్తక సంఘం అధ్యక్షులు చిద్రాల అశోక్,మాజీ అధ్యక్షులు నీలిమధు పాల్గొన్నారు.

జీరో వేస్ట్ వార్డు పై అవగాహన కార్యక్రమం

కోరుట్ల, ప్రభాతవార్త:



పట్టణాన్ని స్వచ్ఛంగా, ఆరోగ్యకరంగా మార్చడమే లక్ష్యంగా కోరుట్ల పురపాలక సంఘంలో చెత్త విభజనపై ఎస్ డబ్ల్యూ ఎం 2026 రూల్స్ పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలోని 33వ వార్డ్ లో ఆదివారం మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంత, మున్సిపల్ కమిషనర్ వి. రాఘవేంద్ర, స్థానిక వార్డు కౌన్సిలర్ తో కలిసి వీధివీధినా పర్యటించారు.ఈ సందర్భంగా వారు వార్డులోని ప్రజల వద్దకు వెళ్లి ప్రజలతో నేరుగా మాట్లాడారు. ఇంటి వద్దనే చెత్తను నాలుగు రకాలుగా విభజించాల్సిన అవసరాన్ని వివరించారు.వంటగది వ్యర్థాలు, మిగిలిన ఆహారం, పండ్ల తొక్కలు, ప్లాస్టిక్, కాగితాలు,గాజు ముక్కలు, డబ్బాలు. శానిటరీ చెత్త: వాడిన శానిటరీ ప్యాడ్లు, డయాపర్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు, పెయింట్ డబ్బాలు, మందుల సీసాలు, బ్యాటరీలు.వీటిని వేర్వేరుగా ఉంచి మున్సిపల్ వాహనాలకు అందజేయాలని కోరారు.మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంత మాట్లాడుతూ కోరుట్ల పట్టణాన్ని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, ఇంటి వద్దనే చెత్తను వేరు చేయడం ద్వారా పారిశుధ్య నిర్వహణ సులభతరం కావడం తో పాటు అంటు వ్యాధులు ప్రబలకుండా ఉంటాయన్నారు.మున్సిపల్ కమిషనర్ వి. రాఘవేంద్ర మాట్లాడుతూ జీరో వేస్ట్ వార్డులో వంద శాతం చెత్త విభజన జరగాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టామని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా తడిపొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, శానిటరీ సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో గిరి ప్రదక్షణ

కోరుట్ల, ప్రభాతవార్త :



పట్టణంలోని అయ్యప్ప గుట్ట ప్రాంతంలో గల శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో స్వామి వారి జన్మ నక్షత్రమైన ఉత్తర నక్షత్రాన్ని పురస్కరించుకొని స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయంలో ఉదయం స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివునికి ఇష్టమైన గిరి ప్రదక్షిణ చేయడం వల్ల శివ పుత్రుడైన అయ్యప్ప కృపతో ఇంట్లో సుఖ సంతోషాలు వెల్లివిరుస్తాయని వేదోక్తి చెబుతుండగా వరంగల్, ఉప్పులూర్, జగిత్యాల, మెట్పల్లి, కథలాపూర్, మాదాపూర్, నాగులపేట, సంగెం గ్రామాల నుండి విచ్చేసినటువంటి వందలాదిమంది భక్తులు, మహిళలు, చిన్నారులు గిరి ప్రదక్షిణలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసం కృష్ణారావు ను కలిసిన పైడుమడుగు గ్రామ ప్రజలు

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త :



కోరుట్ల మండలంలోని పైడుమడుగు గ్రామానికి చెందిన సుమారు 50 మంది గ్రామ ప్రజలు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావును కోరుట్ల పట్టణంలోని కృష్ణారావును ఆదివారం జువ్వాడి భవన్ లో కలిశారు. తమ గ్రామానికి సంబంధించిన పలు సమస్యలను కృష్ణారావు దృష్టికి తీసుకురాగా వాటి పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని కృష్ణారావు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు నేమిళ్ల భూమయ్య, నరాల రాజశేఖర్, మ్యాకల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆడబిడ్డ పెండ్లికి మాజీ ఉప సర్పంచ్ సాయం అందజేత

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త

తంగళ్ళపల్లి మండలం ఇందిరమ్మ కాలనీ గ్రామానికి చెందిన నల్ల బాబు కుమార్తె నల్ల అనూష వివాహ సందర్భంగా తన వంతు సాయంగా మాజీ ఉప సర్పంచ్,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అల్వాల సాయిరాం 50 కేజీల బియ్యం అందజేశారు.వివాహ సందర్భంగా తన వంతు సాయం అందించి అండగా నిలిచిన సాయిరాం కు వధువు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు..

కోరుట్ల వార్త



టీఆర్పి చీఫ్ మల్లన్న ను కలిసిన రాజశేఖర్

కోరుట్ల, ప్రభాతవార్త :



తెలంగాణ రాజ్యాధికార పార్టీ కోరుట్ల పట్టణ అధ్యక్షుడు ఎన్నం రాజశేఖర్ టీఆర్పి పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు సాయిని పాపన్న ఆధ్వర్యంలో పార్టీ చీఫ్ తీన్మార్ మల్లన్న ను హైదరబాద్ లోని పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పట్టణంలోని పలు సమస్యల గురించి చర్చించారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ అన్ని సమస్యలకు పార్టీ అధికారం రావటం ఒక్కటే పరిష్కారం అని తెలిపారు. ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేస్తే పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయవచ్చని అన్నారు. టీఆర్పిని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. బీసీల రాజ్యాధికారం, సామాజిక న్యాయం లక్ష్యంగా సెప్టెంబర్ 17 నుంచి పాదయాత్ర ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. పాదయాత్రతో పాటు పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

రాహుల్ కుటుంబానికి బీజేపీ నాయకుల ఆర్థికసాయం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



కోరుట్ల మండలంలోని అయిలాపూర్ గ్రామానికి చెందిన అంకం రాహుల్ రెండు నెలల క్రితం మృతి చెందడంతో, ఆయన కుటుంబాన్ని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. బీజేపీ మండల, గ్రామ శాఖ నాయకులు, కార్యకర్తల సహకారంతో రాహుల్ కుటుంబానికి రూ. 41వేల 555 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సురభి నవీన్ కుమార్ మాట్లాడుతూ రాహుల్ కుటుంబానికి అండగా ఉంటామని, రాహుల్ చెల్లెలి ఉన్నత విద్యకు అవసరమైన సహాయాన్ని కూడా అందిస్తానని హామీ ఇచ్చారు. కుటుంబానికి ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల నాయకులు, గ్రామ శాఖ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కోరెం ఏ ఈ ఓ కు జిల్లా స్థాయి అవార్డు

బోయిన్‌పల్లి, ప్రభాతవార్త :



బోయిన్‌పల్లి మండలం లోని కోరెం వ్యవసాయ విస్తరణ అధికారి లక్ష్మణ్ కు ఉత్తమ జిల్లా స్థాయి సేవాఅవార్డు ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా అందజేశారు.రైతుల సంక్షేమం కోసం చేస్తున్న సేవలకు ఈ గుర్తింపు దక్కిందని ఆయన పేర్కొన్నారు. మండల అధికారులు, రైతులు, ప్రజాప్రతినిధులు ఆయనకు అభినందనలు తెలిపారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి..

రంగపేటలో అభివృద్ధి పనులకు భూమి పూజ

మానుకొండూరు-ప్రభాతవార్త:



రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని మానకొండూరు ఎమ్మెల్యే, టీపీసీసీ రాష్ట్ర చైర్మన్, డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఆదివారం మానకొండూరు మండలంలోని రంగపేట గ్రామంలో రూ. 1.61 కోట్ల వ్యయంతో నూతన గోదాం ప్రహరీ గోడ, సీసీ రోడ్డు, గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం రూ. 15 లక్షల తో నూతనంగా నిర్మించనున్న పనులకు మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని భూమి పూజ చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు అండగా నిలుస్తూ వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. రైతులకు సాగునీరు, పంట పెట్టుబడి, వ్యవసాయానికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు వారి ఆదాయం పెంచే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రైతులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పూర్తిస్థాయిలో అందేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే కవ్వంపల్లి తెలిపారు. వ్యవసాయ రంగ అభివృద్ధితోనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని, రైతుల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు. గ్రామంలో చేపట్టబోయే అభివృద్ధి పనులను నిర్ణీత సమయంలో పూర్తిచేయాలని సూచించారు. ముందుగా అన్నారం గ్రామంలో జరిగిన వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, మానకొండూరు మార్కెట్ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, సొసైటీ చైర్మన్లు ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, నాగిశెట్టి రాజయ్య, రొంటాల లక్ష్మారెడ్డి, గంగుల రామ్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తాళ్ల పెల్లి సంపత్ గౌడ్, మండల సర్పంచుల పోరం అధ్యక్షుడు పెంచాల కిషన్ రావు, సర్పంచులు కొత్త రామ్ రెడ్డి, బుర్ర శ్రీధర్ గౌడ్, కనకం సుజాత సంపత్, మాద లక్ష్మి తిరుపతి, బోట్ల స్వరూప కిషన్, మండల మహిళ అధ్యక్షురాలు దూలం దేవేంద్ర, మండల నాయకులు మందల బక్క రెడ్డి, గోపి శ్రీనివాస్ రెడ్డి, కంకణాల రవీందర్ రెడ్డి, రామిడి శ్రీనివాస్ రెడ్డి, కొండ్ర సురేష్, కనకం కుమార్, చలిగంటి ఓదెలు, గుడాల మహేందర్, రేవెల్లి రాజలింగం, గుడాల శ్రీనివాస్, సంపత్ రెడ్డి, నాగిరెడ్డి, బెడత ప్రభాకర్, ఉప సర్పంచ్ లు కొమురయ్య యాదవ్, రుద్రవరం సాయికుమార్, ఈ ఈ జనార్ధన్, మార్కెట్ పాలకవర్గ సభ్యులు, మండల నాయకులు పాల్గొన్నారు.

అధికార పార్టీలో అంగడంగడి?

పరిశీలకుల ముందే హల్‌చల్.. నగర అధ్యక్ష పదవిపై రచ్చ

నగర అధ్యక్ష పదవికి ఎవరికైనా పోటీ చేసే స్వేచ్ఛ

అడ్డుకుంటానంటూ మాజీ విద్యార్థి నేత హల్‌చల్?

సీనియర్లు, కార్పొరేటర్ల తీవ్ర అభ్యంతరం

క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్



గోదావరిఖని, ప్రభాతవార్త:రామగుండం నగర అధ్యక్ష పదవి ఎంపిక వ్యవహారం అధికార పార్టీ క్యాంపు కార్యాలయంలో ఆదివారం రచ్చకు దారితీసినట్లు సమాచారం. రాష్ట్ర పరిశీలకుల సమక్షంలో జరిగిన సమావేశంలో మాజీ విద్యార్థి సంఘం నాయకుడిగా పనిచేసిన ఓ వివాదాస్పద నేత వ్యవహరించిన తీరు తీవ్ర చర్చకు దారితీసింది. నగర అధ్యక్ష పదవికి ఎవరైనా అర్హత మేరకు దరఖాస్తు చేసుకోవచ్చని పరిశీలకులు స్పష్టం చేసినప్పటికీ.. అందుకు అభ్యంతరం వ్యక్తం చేస్తూ సదరు నాయకుడు హల్‌చల్ చేసినట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.నగర అధ్యక్ష పదవికి దరఖాస్తు చేసుకునే విషయంలో పార్టీ నుంచి ఎలాంటి ఆంక్షలు లేవని పరిశీలకులు స్పష్టం చేసినట్లు తెలిసింది. పార్టీ నియమావళి ప్రకారం అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ అవకాశం ఉంటుందని పేర్కొన్నట్లు సమాచారం. అయితే సమావేశంలో పాల్గొన్న మాజీ విద్యార్థి నాయకుడు ఇందుకు భిన్నంగా వ్యవహరించడంతో సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు తీవ్ర అసహనం వ్యక్తం చేసినట్లు తెలిసింది.

'ఎవరూ దరఖాస్తు చేయొద్దు' అంటూ?

నగర అధ్యక్ష పదవికి ఎవరైనా దరఖాస్తు చేస్తే ఊరుకునేది లేదంటూ సదరు నాయకుడు పరిశీలకుల ముందే హెచ్చరికలు చేసినట్లు సమాచారం. నాయకత్వ ఎంపికపై చర్చించాల్సిన సమావేశంలోనే ఈ తరహా వ్యాఖ్యలు చేయడం పలువురు నేతలను విస్మయానికి గురిచేసినట్లు తెలుస్తోంది. పార్టీ సీనియర్లు, కార్పొరేటర్ల సమక్షంలో చోటుచేసుకున్న పరిణామంతో సమావేశంలో ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం నెలకొన్నట్లు సమాచారం.

గత వివాదాలు తెరపైకి

సదరు మాజీ విద్యార్థి సంఘం నాయకుడిపై గతంలోనూ వివాదాలు ఉన్నాయని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఓ కార్పొరేటర్‌పై దాడి చేసిన ఘటనతోపాటు, పార్టీ నాయకులతో తరచూ విభేదాలు చోటుచేసుకున్నాయని చెబుతున్నారు. తాజాగా రాష్ట్ర పరిశీలకుల ముందే క్రమశిక్షణకు విరుద్ధంగా వ్యవహరించడం మరోసారి ఆయన తీరుపై చర్చకు తెరతీసింది.

సమావేశం నుంచే బయటకు పంపినట్లు..

పార్టీ ప్రతిష్ఠకు భంగం కలిగించేలా వ్యవహరిస్తున్న నాయకుడిపై తక్షణమే క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని కొందరు సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు డిమాండ్ చేసినట్లు సమాచారం. పరిస్థితి మరింత ముదరకుండా సదరు నాయకుడిని సమావేశం నుంచి బయటకు పంపించినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.పార్టీలో ఎవరికైనా తమ అభిప్రాయాలను వ్యక్తం చేసే స్వేచ్ఛ ఉందని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ నగర అధ్యక్ష పదవికి దరఖాస్తు చేసుకోవచ్చని పరిశీలకులు స్పష్టం చేసినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న నాయకుడిపై అధిష్ఠానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్నది ఆసక్తికరంగా మారింది. ఇప్పటికైనా చర్యలు తీసుకుంటారా? లేక వ్యవహారాన్ని యథావిధిగా వదిలేస్తారా? అన్నది పార్టీలో చర్చనీయాంశంగా మారింది.

క్రికెట్ పోటీలో అంబేద్కర్ టీం విజయం

మానకొండూర్, ప్రభాతవార్త :

మండలంలోని వెల్ది గ్రామంలో నిర్వహించిన క్రికెట్ పోటీలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ టీం విజయం సాధించగా, అమ్మభవాని టీం విన్నర్ గా నిలిచారు. 80 స్వతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా వెల్ది గ్రామంలో గ్రామ సర్పంచ్ పెంచాల కిషన్ రావు, ఉప సర్పంచ్ రుద్రవరం సాయికుమార్, గ్రామ వార్డు సభ్యుల ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు నిర్వహించారు. గ్రామంలోని యువత చెడు వ్యసనాలకు అలవాట్లు కావద్దని క్రీడాలపై దృష్టి సారించాలని క్రీడాల కార్లను ప్రోత్సహించే విధంగా



గెలుపొందిన అంబేద్కర్ టీంకు రూ. 3016/, రన్నర్ అమ్మ భవాని టీంకు 1016/ రూపాయలను అందజేసినట్లు గ్రామ సర్పంచ్, మండల సర్పంచుల పోరం అధ్యక్షుడు పెంచాల కిషన్ రావు తెలిపారు.

బొల్లారపు గిరిధర్, కౌన్సిలర్లు, నాయకులు, తదితరులు ఉన్నారు.

ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:జగిత్యాల పట్టణం గాంధీనగర్ లోని 14వ వార్డు చెందిన సర్దార్ ఖాన్ కుటుంబ సభ్యులు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా ఈరోజు గృహప్రవేశానికి హాజరై కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే కి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు...వెంట. సీనియర్ నాయకులు బాలేశంకర్,స్థానిక కౌన్సిలర్



నేటి నుండి ప్రతి సోమవారం ప్రజావాణి

-మండల ప్రజా పరిషత్‌లో నిర్వహణ

చిగురుమామిడి, ప్రభాతవార్త:

గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న గ్రామ స్థాయి, మండల స్థాయి సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించేందుకు ప్రభుత్వం నూతనంగా ప్రతి సోమవారం నుండి మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేస్తున్నట్లు మండల పరిషత్ శాఖ వర్గాలు తెలిపాయి. ప్రతి సోమవారం ఉదయం పది గంటల నుండి మధ్యాహ్నం ఒంటి వరకు ఈ ప్రజావాణి కార్యక్రమ నిర్వహణ ఉంటుందని, మండలం లోని పదిహేడు గ్రామాల ప్రజలు తప్పక ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండల స్థాయి అన్ని శాఖల అధికారులు ఇట్టి ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొంటారు కాబట్టి సమస్యలు అధికారులు నేరుగా వినే విధంగా ఈ వేదిక ఉండ బోతుంది.కాకపొతే ఆర్జీలు తీసుకున్న అధికారులు ఎన్ని రోజుల్లో పరిష్కరిస్తారో అని మండల ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

యెదుగట్టు మల్లన్న స్వామి దివెనలు యాదవ కురుమలపై ఉండాలి

షీప్ బ్రీడర్ కో ఆపరేటివ్ సొసైటీ యూనియన్ చైర్మన్

బాషవేణి మల్లేశం యాదవ్

మానకొండూర్, ప్రభాతవార్త :



మండలంలోని గంగిపల్లి గ్రామంలోని యెదుగట్టు మల్లన్న స్వామి ని గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం జిల్లా యూనియన్ చైర్మన్ బాషవేణి మల్లేశం యాదవ్, పాలకవర్గం సభ్యులు ఆదివారం దర్శించుకున్నారు.ఈ సందర్భంగా మల్లేశం యాదవ్ మాట్లాడుతూ గంగిపెల్లి గ్రామంలోని మల్లన్న స్వామి ఆలయం లో శ్రావణ మాసం సందర్భంగా మొదటి ఆదివారం నిర్వహించే ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాలు పంచుకోవడం అదృష్టం గా భావిస్తున్నాను అని అన్నారు. స్వామి వారి ఆశీస్సులు పశు పోశకలైన యాదవ, కురుమ లపైన ఉండాలని అలాగే స్వామి వారి దీవెనెలు సకలజనుల పై ఉండాలని స్వామి వారి ని కోరుకున్నట్లు తెలిపారు.మల్లన్న స్వామి వారి సాక్షిగా యాదవ కురుమలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఎ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూనియన్ డైరెక్టర్ లు అగిత రవిందర్, కాల్వ సురేష్ యాదవ్, జిల్లెల్ల పర్షరాములు యాదవ్,దాడి ఆంజనేయులు యాదవ్, ముక్కెర సదానందం యాదవ్, చౌటపల్లి రంజిత్ యాదవ్, సందబోయిన ప్రసాద్ యాదవ్ ఆలయ కమిటీ చైర్మన్ సంపత్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ జెట్టి కొమురళ్ళి యాదవ్,జినుక రాజయ్య యాదవ్,బన్క్ తిరుపతి యాదవ్,పొలగాని గట్టయ్య యాదవ్, జిల్లెల్ల ప్రదీప్ యాదవ్,జినుక చిరంజీవి యాదవ్ ,అయిలయ్య యాదవ్ సమ్మయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కూరగాయల వ్యాపారులకు గొడుగుల పంపిణీ

కరీంనగర్ హెల్త్, ప్రభాతవార్త:

నగరంలోని రాంనగర్ ప్రాంతంలో కూరగాయల వ్యాపారులకు ఎండ, వర్షం నుంచి రక్షణ కల్పిస్తూ, వారి వ్యాపారానికి అనుకూలంగా ఉండేలా అలయన్స్ క్లబ్ ఆఫ్ మానేర్, వాసుదేవా హాస్పిటల్ సంయుక్తంగా పెద్ద గొడుగులను తయారు చేయించి ఉచితంగా పంపిణీ చేశారు. రెండో విడతలో కట్టరాంపూర్, భగత్‌నగర్ ప్రాంతాల్లోని మరికొంతమంది కూరగాయల వ్యాపారులకు కూడా గొడుగులను అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గొడుగులను వాసుదేవా హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, అలయన్స్ క్లబ్ ఆఫ్ మానేర్ చార్టర్డ్ ప్రెసిడెంట్ బత్తిని శ్రీనివాస్, కొంజర్ల మహేష్, ఇంజనీర్ కోల అన్నారెడ్డిలు తయారు చేయించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ గుగ్గిల్ల సత్యం, ట్రెజరర్ కే.అంజిబాబు, వైస్ ప్రెసిడెంట్ అర్జిత్ సింగ్, పిఆర్ఓ కుదుజ్, రాజేశం, శ్రీకాంత్, శంకర్, శ్రీనివాస్, ఈద కుమారస్వామి, పులాల శ్యామ్, పండుగ నాగరాజు, సాగర్ రెడ్డి, ప్రసాద్, గాలిపెల్లి నాగేశ్వర్, చెరిమల వెంకటేశ్వర్లు, అల్లాడి ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఇస్కాన్ ఆలయ ఆవరణలో ఘనంగా వనమహోత్సవం

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:

మెట్‌పల్లి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో వనమహోత్సవ కార్యక్రమాన్ని ఆదివారం ఇస్కాన్ ఆలయ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ నర్సరీ నుంచి 100 మొక్కలను పంపిణీ చేసి, రాధా గోవర్ధనధారి మందిరం (ఇస్కాన్ టెంపుల్) ఆవరణలో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ డి. శ్రీనివాస్ మాట్లాడుతూ.. చెట్లు మానవ జీవితానికి ఎంతో అవసరమని అన్నారు. చెట్లు ప్రాణవాయువును అందించడంతో పాటు వాయు కాలుష్యాన్ని తగ్గిస్తాయని, భూగర్భ జలాల సంరక్షణకు దోహదపడతాయని తెలిపారు. ఉష్ణోగ్రతలను నియంత్రిస్తూ పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో చెట్లు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.భావితరాలకు స్వచ్ఛమైన, హరిత వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని



సంరక్షించాలని కమిషనర్ పిలుపునిచ్చారు.కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, వార్డు కౌన్సిలర్ పి. రమేష్, కోఆప్షన్ సభ్యులు, ఇన్‌చార్జి సానిటరీ ఇన్‌స్పెక్టర్ సురేష్ నాయక్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, ఇస్కాన్ ఆలయ నిర్వాహకులు నరహరి ప్రభుదాస్, చౌలమద్ది సర్పంచ్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్లపై బీఆర్ఎస్‌కు మాట్లాడే అర్హత ఎక్కడిది?

- కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ రైస్

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త: బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న దాదాపు పదేళ్ల కాలంలో పేదలకు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయకుండా, ఇప్పుడు పెన్షన్లపై ధర్నాలు చేయడం విడ్డూరంగా ఉందని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ రైస్ విమర్శించారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులైన పేదలకు రేషన్ కార్డులు అందించడంతో పాటు సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు చర్యలు చేపట్టిందన్నారు. వృద్ధులు, బీడీ కార్మికులకు పెన్షన్లు ఇవ్వబోమని ప్రభుత్వం ఎక్కడా ప్రకటించలేదని, అర్హులైన వారికి త్వరలోనే పెన్షన్లు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుంటే, రాజకీయ లబ్ధి కోసం బీఆర్ఎస్ ఆందోళనలు చేయడం సరికాదన్నారు. బీఆర్ఎస్ హయాంలో రేషన్ కార్డులు అందక పేదలు ఎదుర్కొన్న ఇబ్బందులకు ఆ పార్టీ నాయకులు ముందుగా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేయలేదని, సంబంధిత అంశాలపై కోర్టు స్టే ఉన్న



విషయాన్ని ప్రజలకు వివరించకుండా ప్రభుత్వంపై నిందలు వేయడం సమంజసం కాదన్నారు. ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్‌కు పేదలపై నిజమైన చిత్తశుద్ధి ఉంటే, బీఆర్ఎస్ హయాంలో రేషన్ కార్డులు ఎందుకు మంజూరు చేయలేదో ప్రజలకు సమాధానం చెప్పిన తర్వాతే ధర్నాలు, ఆందోళనలు చేపట్టాలని మహమ్మద్ రైస్ సూచించారు.అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మాసుల ప్రవీణ్, బత్తుల నరేష్, పందిరి రమేష్, యూత్ కాంగ్రెస్ నాయకుడు పెంట ప్రణయ్, పట్టణ ప్రధాన కార్యదర్శి కిరణ్, కాంగ్రెస్ నాయకులు ద్యావనపల్లి గణేష్, సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మారుతి, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు సురేష్, మైనార్టీ నాయకుడు షేక్ మొహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న

- సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణలో కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్

మల్లాపూర్, ప్రభాతవార్త: బడుగు, బలహీన వర్గాల హక్కులు,



ఆత్మగౌరవం కోసం పోరాడిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్‌కుమార్ కొనియాడారు.మల్లాపూర్ మండల కేంద్రంలోని నంది చౌరస్తా వద్ద తెలంగాణ చరిత్రలో ధైర్యసాహసాలకు, సామాజిక సమానత్వ పోరాటానికి ప్రతీకగా నిలిచిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ విగ్రహావిష్కరణ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ విగ్రహాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అణగారిన, బడుగు బలహీన వర్గాల పక్షాన నిలిచి సామాజిక చైతన్యానికి పాపన్న గౌడ్ నాంది పలికారన్నారు. ప్రజల్లో ఆత్మగౌరవం, ధైర్యాన్ని నింపిన ఆయన జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.మొఘల్ పాలన కాలంలో పాపన్న గౌడ్ తనకంటూ సైన్యాన్ని



ఏర్పాటు చేసుకుని పోరాటాలు సాగించారని, ఖిలాషాపూర్‌ను కేంద్రంగా చేసుకుని కోటలను నిర్మించి ప్రజల కోసం పరిపాలన సాగించారని తెలిపారు. సామాజిక సమానత్వం, ఆత్మగౌరవం కోసం ఆయన సాగించిన పోరాట వారసత్వం తెలంగాణ చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందన్నారు.పాపన్న గౌడ్ చరిత్రను భావితరాలకు పరిచయం చేయడంలో విగ్రహాలు, స్మారక చిహ్నాలు కీలక పాత్ర పోషిస్తాయని పలువురు పేర్కొన్నారు. నంది చౌరస్తాలో విగ్రహావిష్కరణ సందర్భంగా భారీగా ప్రజలు తరలిరావడంతో ప్రాంతం సందడిగా మారింది.కార్యక్రమంలో మల్లాపూర్ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్, డాక్టర్ రఘు, సురభి నవీన్‌కుమార్, చంద్రశేఖర్ గౌడ్, శరత్ గౌడ్, బండి లింగస్వామి, సంధి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మురపు గంగరాజ్యం, రాజేష్, రంగురామా గౌడ్, గొల్లపల్లి రామ గౌడ్, నాయిని శ్రీనివాస్ గౌడ్, సత్యం, రమేష్, శ్రీనివాస్, ముద్దం సత్యనారాయణ గౌడ్, రాజేంద్రప్రసాద్ గౌడ్, ముద్దం ప్రకాష్ గౌడ్, తిరుమల, అర్జున్, గొట్టిపడత సత్యం, ఆలాల నరసయ్య, నవీన్ గౌడ్ సంఘం నాయకులు, సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, యువత, కుల సంఘాల ప్రతినిధులు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

మెట్‌పల్లి వార్త



తెలంగాణ రక్షణ సేనలో చేరిన వీడీసీ చైర్మన్ మారు సాయి రెడ్డి

- కండువా కప్పి ఆహ్వానించిన డా.రఘు

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:



మెట్ పల్లి మండలం కోనరావుపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ప్రస్తుత వీడీసీ చైర్మన్ మారు సాయి రెడ్డి ఆదివారం తెలంగాణ రక్షణ సేన(టీఆర్ఎస్)లో చేరారు. మెట్ పల్లిలోని పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ టీఆర్ఎస్ ఇంచార్జ్ డాక్టర్ రఘు సాయి రెడ్డి కి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సాయి రెడ్డి తోపాటు ఆయన ఆధ్వర్యంలో దాదాపు 50 మంది టీఆర్ఎస్ లో చేరారు. వీరందరికీ డా.రఘు టీఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

అదనపు లోడ్ తగ్గించిన విద్యుత్ అధికారులు

- ఎస్సీ కాలనీలో రెండు 15 కెవీ ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వర్షకోండ గ్రామంలో గత కొంత కాలంగా ఎస్సీ కాలనీలో పెరుగుతున్న విద్యుత్ వినియోగం కారణంగా ఏర్పడిన అదనపు లోడును తగ్గించేందుకు విద్యుత్ శాఖ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని గ్రామ సర్పంచ్ పోనుకంటి వెంకట్,కాలని వాసులు పలు మార్లు విద్యుత్ శాఖ అదికారులకు సుచించగా కాలనీలో 100 కెవీ సామర్థం గల ట్రాన్స్‌ఫార్మర్‌తో పాటు రెండు 15 కెవీ సింగిల్ ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్లను ఆదివారం ఏర్పాటు చేశారు. ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు ద్వారా తక్కువ వోల్టేజ్, తరచూ విద్యుత్ అంతరాయాలు వంటి సమస్యలు తగ్గి కాలనీవాసులకు మెరుగైన విద్యుత్ సరఫరా అందనున్నట్లు అధికారులు తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి వేగంగా స్పందించి పనులను పూర్తి చేసిన విద్యుత్ శాఖ అధికారుల సేవలను గ్రామ సర్పంచ్ ప్రశంసించారు.ఈ సందర్భంగా మెడిపల్లి వెస్ట్ ఏఈ కట్ట ప్రశాంత్ కుమార్, లైన్‌మన్ రాము, జేఎల్ఎం నవీన్ కుమార్‌లను సర్పంచ్ ప్రత్యేకంగా అభినందించారు. ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సేవలు అందించేందుకు అధికారులు కృషి చేయడం అభినందనీయమన్నారు.

అన్ని శాఖల అధికారులు ప్రజావాణికి రావాలి

- నేటి నుండి మండల పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి

- ఇబ్రహీంపట్నం ఎంపీడీవో సిహెచ్ గణేష్

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:

ప్రజల సమస్యలను నేరుగా స్వీకరించి పరిష్కరించేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని ఇబ్రహీంపట్నం ఎంపీడీవో సిహెచ్ గణేష్ సూచించారు. ఈసందర్భంగా అయన అదివారం మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం నేటి నుండి ప్రారంభమవుతుందని, మండల పరిధిలోని ప్రజలు తమ సమస్యలు, ఫిర్యాదులు, వినతిపత్రాలను సంబంధిత ధ్రువపత్రాలతో సమర్పించవచ్చని పేర్కొన్నారు.ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు రెవెన్యూ, విద్యుత్, వ్యవసాయం, పంచాయతీరాజ్, పౌర సరఫరాలు, విద్య, వైద్యం తదితర శాఖల అధికారులు హాజరై వినతులను స్వీకరించి చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకొని తమ సమస్యల పరిష్కారానికి వినతిపత్రాలు సమర్పించాలన్నారు.



రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో యువ సమ్మేళనం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త :

మండల కేంద్రములో రాష్ట్రయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో ఆదివారం యువ సమ్మేళనం జరిగింది.సమితి మండల అధ్యక్షులు రేగుల కార్తీక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వక్తగా విభాగ్ బౌద్ధిక్ ప్రముఖ్ సామల కిరణ్ పాల్గొని మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో అందరూ దేశం కోసం ప్రతిక్షణం ఆలోచిస్తూ తపనపడేవారని, పోరాటం,అందరి సమైక్య ఆలోచన,జీవితాలను సమర్పిస్తేనే మనకిప్పుడు స్వతంత్రం వచ్చిందని గుర్తు చేశారు.సమాజంలో యువత 60 శాతం పైగా ఉందని మత్తు, మాదకద్రవ్యాలు, మొబైల్ గేమ్స్, ఇంస్టాగ్రామ్ వంటి వాటికి బానిసత్వం కాకుండా వాటిని వదిలేసి సమాజం, వ్యక్తిత్వం,గౌరవం,శారీరక శ్రమ,దేశభక్తి,దైవభక్తి కోసం బ్రతకాలని కోరారు.జీవిత లక్ష్యాలను చేరుకునే క్రమంలో కుటుంబ గౌరవ విలువలను బాధ్యతగా నిర్వహిస్తూ సమాజంలో పౌర విధులను కూడా ఆచరించాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజు,జిల్లా పర్యావరణ ప్రముఖ్ బత్తిని అంజన్న,ఖండ కార్యవాహ తాటిపల్లి మహేష్,సహా కార్యవాహ కాసుపాక కిషన్,బౌద్ధిక్ ప్రముఖ్ నాగసముద్రాల బాలకృష్ణ,శారీరక ప్రముఖ్ కాంకటి శ్రీకాంత్,ప్రచార ప్రముఖ్ చల్ల సాగర్ రెడ్డి,మండల అధ్యక్షులు ఏగుర్ల శ్రీనివాస్,స్వయం సేవకులు పాల్గొన్నారు.



తొలగించిన
తాత్కాలిక రోడ్డుకు మరమ్మతులు

ద్విచక్ర చిన్నపాటి వాహనాల యధావిధిగా రాకపోకలు
బస్సులు నడిచే విధంగా మరమ్మతు చేయాలని డిమాండ్

గంభీరావు పేట, ప్రభాతవార్త:

కాంట్రాక్టర్ తొలగించిన తాత్కాలిక రోడ్డుకు ఎట్టకేలకు మోక్షం లభించింది. గంభీరావుపేట మండలం లింగన్నపేట వాగుపై వేసిన తాత్కాలిక రోడ్డును కాంట్రాక్టర్ తొలగించగా తిరిగి ద్విచక్ర,చిన్నపాటి వాహనాలు పోయే విధంగా మరమ్మత్తు పనులు చేపట్టారు. తొలగించిన మట్టి రోడ్డు స్థానంలో మళ్లీ మరమ్మత్తులు చేయడంతో ఆదివారము ద్విచక్ర వాహనాలు దారి గుండా రాకపోకలు కొనసాగాయి. మండల పరిధిలోని నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్టు ఉధృతంగా పరవళ్ళు తొక్కనప్పటికీ కాంట్రాక్టర్ అత్యుత్సాహంతో లింగన్నపేట వాగుపై ఉన్న తాత్కాలిక రోడ్డు కు గండి కొట్టించారు. దీంతో 10 రోజులుగా సిద్దిపేట నుండి గంభీరావుపేట మీదుగా కామారెడ్డి వెళ్లే బస్సులు,ద్విచక్ర వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి.ద్విచక్ర వాహన దారులు బస్సులు నర్మాల, మల్లారెడ్డిపేట గ్రామం మీదుగా తిరిగి రావలసిన పరిస్థితి నెలకొంది. వరద ఉధృతి లేనప్పటికీ కాంట్రాక్టర్ ఉన్నఫలంగా మట్టిరోడుకు గండి కొట్టడంపై ప్రాంత ప్రజలు కాంట్రాక్టర్ పనితీరును తీవ్రంగా వ్యతిరేకించారు. దీంతో అధికారుల చొరవతో కాంట్రాక్టర్ గండి కొట్టిన మట్టి రోడ్డుకు ద్విచక్ర వాహనాలు పోయే విధంగా మరమత్తులు చేపట్టారు.ఎప్పటిలాగే బస్సులు నడిచే విధంగా మరమ్మత్తు పనులు చేపట్టాలని పంచాయతీ పాలకవర్గ సభ్యులతో పాటు గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.



పద్మశాలి యువజన సంఘం
నామినేషన్ల స్వీకరణ

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త:



సిరిసిల్ల పట్టణ పద్మశాలి యువజన సంఘం ఎన్నికలకు ఎన్నికల అధికారి నామినేషన్లను స్వీకరిస్తున్నారు. ఆదివారం ఉపాధ్యక్ష పదవికి నవీన్ కుమార్ , సిద్ధిరాముల శ్రీనివాస్, డైరెక్టర్ పదవికి నాలుగో వార్డ్ మానాల అరుణ్ కుమార్, ఐదవ వార్డు బింగి పాండు కుమార్, 11వ వార్డుకు బాలకృష్ణ , ప్రవీణ్ , 12వ వార్డు ఆదిత్య, 18 వ వార్డు నిఖిల్, 20వ వార్డు విష్ణు, 21 వార్డు వేణు, 22 వార్డు భరత్, 28 వార్డు సర్వేశ్వర్ , 32వ వార్డు భాస్కర్, 33 వ వార్డు ప్రశాంత్, 34 వ వార్డు వెంకట సాయి, 35 వ వార్డు ప్రశాంత్, 36వ వార్డు వెంకటేష్ అభ్యర్థులుగా దరఖాస్తులను ఎన్నికల యువజన సంఘం అధికారి స్వీకరించారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



మండలములోని రేపాక గ్రామంలో ఇటీవల మరణించిన గుర్రం ఎల్లవ్వగారి కుమారులు గుర్రం భూపతి రెడ్డి,ప్రతాప్ రెడ్డిలను మానకొండూర్ శాసనసభ్యులు డా. కవ్వంపల్లి సత్యనారాయణ ఆదివారం పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ని ప్రకటించారు.అలాగే అనారోగ్యముతో ఉన్న మాజీ ఉపసర్పంచ్ పొట్ల లింగం తండ్రి పొట్ల కొమురయ్య ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి సర్పంచ్ కాత మల్లేశం,ఉపసర్పంచ్ కోదాని మహేష్ గారు,గ్రామ శాఖ అధ్యక్షులు గూడ బాబు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు గన్నారం రమేష్, ఆకుల శ్రీను, లింగంపల్లి శేఖర్, లింగంపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

కరీంనగర్ రూరల్ ఇన్స్పెక్టర్ ను
సన్మానించిన గోపాల్ పల్లి గ్రామస్తులు

ముస్తాబాద్, ప్రభాతవార్త:



గతములో ముస్తాబాద్ పోలీసుస్టేషన్ లో ఏఎస్సైగా విధులు నిర్వహించిన నిరంజన్‌రెడ్డి ప్రస్తుతం కరీంనగర్ రూరల్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్నాడు.స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా గోల్కొండ కోటలో నిర్వహించిన పోలీసు పరెడ్ కార్యక్రమములో భాగంగా శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా పోలీసు విభాగములో ఉత్తమ సేవలు అందించినందుకు గాను నిరంజన్ రెడ్డికి ఉత్తమ విశిష్ట సేవా పురస్కారం అందించారు.ఆదివారం గోపాల్ పల్లె గ్రామాన్ని సందర్శించిన నిరంజన్‌రెడ్డికి గ్రామసర్పంచ్ భూక్యా రజితగురుబాబు శాలువాతో సత్కరించారు.

బోయిన్ పల్లి గ్రామకార్యదర్శి కి
ఉత్తమ ఉద్యోగి అవార్డు

బోయిన్ పల్లి ప్రభాతవార్త ;



బోయిన్ పల్లి గ్రామ కార్యదర్శి పాశం అనిల్ కు జిల్లా ఉత్తమ కార్యదర్శి అవార్డు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా అందజేశారు. వృత్తిపట్ల నిబద్ధతను నిరంతరం గ్రామ ప్రజలకు అనేక సేవలు అందిస్తున్న గ్రామ కార్యదర్శి పాశం అనిల్ కు ఉత్తమ అవార్డు రావడం పట్ల బోయిన్ పల్లి గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. వారి తోటి ఉద్యోగులు కూడా వారిని అభినందించారు.

సిరిసిల్ల వార్త

నాగదేవత ఆలయం ప్రారంభం

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త:



తంగళ్లపల్లి మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయం ఆవరణలో శ్రీ నాగదేవత మండపమును సిరిసిల్ల విద్యానగర్ కు చెందిన వెంగల శివలక్ష్మి నర్సయ్య లు నిర్మించి ఆదివారం ప్రారంభించారు.సిరిసిల్ల పట్టణం విద్యానగర్ కు చెందిన ఈ దంపతులు ఆలయ మండప నిర్మాణం కోసం 1,20,000 రూపాయలు వెచ్చించారు. నాగదేవత కు అభిషేకాలు, అలంకరణ చేసి వేద పండితుల మంత్రోచ్చారణలతో భక్తుల మధ్య ఆలయాన్ని ప్రారంభించారు.నాగుల పంచమి సందర్భంగా నాగదేవత పుట్టకు పాలు పోసే కార్యక్రమాన్ని గ్రామస్తులు ఇక్కడ వినియోగించు కోవాలని ఆలయ నిర్వాహకులు కోరారు.అనంతరం తంగళ్లపల్లి సర్పంచ్ మోర లక్ష్మీరాజం,ఆలయ కమిటీ అధ్యక్షులు బండి చైతన్య లు నాగదేవత మండపాన్ని నిర్మించిన శివలక్ష్మి నరసయ్యలను శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రాపెల్లి ఆనందం, మచ్చ శ్రీనివాస్,సుద్దాల కర్ణాకర్, గజభీంకార్ రాజన్న, సుద్దాల శ్రీనివాస్,జూకంటి శివశంకర్,సామల రమేష్, ఆసాని లక్ష్మారెడ్డి, సామల గణేష్,రెడ్డి పర్శరాం,ప్రదీప్, ప్రకాష్,అర్చకులు విష్ణువర్ధన్,మహేందర్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



మండలంలోని ఆయా గ్రామాల్లో జరిగిన వివాహ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆదివారం పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.వెంకట్రావు పల్లె గ్రామంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్, ఎండ్ర చందన్ తండ్రి,కందికట్కూర్ లో సీనియర్ నాయకుడు తూటి పరుశరాం తండ్రి అనారోగ్యంతో బాధ పడుతుండగా పరామర్శించి వారికి ధైర్యాన్ని కల్పించారు.అనంతరం దాచారంఓ నాయకుడు నాగరాజు తండ్రి కొద్ది రోజుల క్రితం మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి, చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా జెడ్పి మాజీ వైస్ చైర్మన్ వేణు, పార్టీ మండల అధ్యక్షులు పల్లె నర్సింహారెడ్డి, మాజీ సర్పంచ్ జితేందర్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు జెర్సీలు అందజేత

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



మండలములోని వల్లంపట్ల స్పోర్ట్స్ క్లబ్ క్రీడాకారులకు జెర్సీలను గ్రామ యువకులు ఆదివారం అందజేశారు.సుమారు 20 మంది క్రీడాకారులకు జెర్సీలు పంపిణీ చేశారు.గ్రామానికి చెందిన మల్లమారి రాజు,మధు,శేఖర్ లు తమ సొంత ఖర్చులతో జెర్సీలను అందించారు.గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ చిన్న సాయం చేసినట్లు వారు తెలిపారు. క్రీడలతో యువతలో శారీరక,మానసిక ఉత్సాహం పెరుగుతుందని పేర్కొన్నారు.యువత క్రీడలపై ఆసక్తి పెంచుకుని ప్రతిభను చాటుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు,గ్రామ యువకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

నేటి నుంచి మండల స్థాయిలోనూ ప్రజావాణి కార్యక్రమం

-జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ప్రజల సమస్యలను వారి నివాస ప్రాంతాలకు మరింత చేరువలో పరిష్కరించడంతో పాటు, ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం, వేగవంతమైన స్పందనను పెంపొందించేందుకు తెలంగాణ ప్రభుత్వం మండల స్థాయిలోనూ "ప్రజావాణి" కార్యక్రమాన్ని ప్రారంభిం చినట్లు జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రభుత్వం జారీ చేసిన జీ ఓ ప్రకారం, జగిత్యాల జిల్లాలో నేటి నుంచి అనగా 17.08.2026 నుంచి ప్రతి సోమవారం ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంటల వరకు సంబంధిత మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం లో మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.ఇప్పటికే నిర్వహిస్తున్న జిల్లా స్థాయి మరియు రెవెన్యూ డివిజన్ స్థాయి ప్రజావాణి కార్యక్రమాలు యథావిధిగా కొనసాగుతాయని, వీటికి అదనంగా ప్రజలకు మరింత అందుబాటులో ఉండేలా మండల స్థాయి ప్రజావాణిని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని పేర్కొన్నారు.ఎంపీడీఓ నోడల్ అధికారిగా బాధ్యతలుమండల స్థాయి ప్రజావాణి కార్యక్రమానికి సంబంధిత మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎం పి డి ఓ) నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని తెలిపారు. మండల స్థాయిలోని వివిధ శాఖల అధికారులు ప్రజావాణికి తప్పనిసరిగా హాజరై, ప్రజల నుంచి వినతులు స్వీకరించి, సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు ప్రారంభించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.మండల స్థాయి ప్రజావాణికి ఎంపీడీఓ, తహసీల్దార్, మండల పంచాయతీ అధికారి, మండల వ్యవసాయ అధికారి, ఉద్యానవన అధికారి, పశువైద్యాధికారి, మత్స్యశాఖ అధికారి, మండల విద్యాధికారి, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి, సీడీపీఓ, అంగన్‌వాడీ సూపర్‌వైజర్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖల అధికారులు, గృహ నిర్మాణ, గ్రామీణ నీటి సరఫరా, రహదారులు-భవనాలు, నీటిపారుదల, భూగర్భ జల, అటవీ, విద్యుత్ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్‌తో పాటు సంబంధిత ఇతర మండల స్థాయి అధికారులు హాజరవుతారని తెలిపారు.ప్రతి వినతి ఆన్‌లైన్‌లో నమోదు మండల స్థాయి ప్రజావాణిలో అందే ప్రతి వినతిని ఏకీకృత ప్రజావాణి పోర్టల్‌లో తప్పనిసరిగా నమోదు చేస్తారని కలెక్టర్ తెలిపారు. దరఖాస్తుదారులు సమర్పించే వినతిపత్రంతో పాటు సంబంధిత ఆధారాలు, ధ్రువపత్రాలను స్కాన్ చేసి పోర్టల్‌లో అప్‌లోడ్ చేస్తారని పేర్కొన్నారు.వినతి నమోదు చేసిన అనంతరం దరఖాస్తుదారుడికి గ్రీవెన్స్ ఐడీతో కూడిన రసీదు అందజేస్తారని తెలిపారు. ఈ గ్రీవెన్స్ ఐడీ ఆధారంగా దరఖాస్తుదారులు తమ ఫిర్యాదు పరిష్కార స్థితిని తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. ప్రజలు తమ వినతులకు సంబంధించిన పూర్తి వివరాలు, మొబైల్ నంబర్, చిరునామా, అవసరమైన ఆధారాలు, గతంలో సమర్పించిన దరఖాస్తుల వివరాలు ఉంటే వాటిని వెంట తీసుకురావాలని సూచించారు.

మానవత్వం చాటిన చింత సుధీర్

61వ సారి రక్తదానం చేసిన సామాజిక కార్యకర్త

జగిత్యాల టౌన్, ప్రభాత వార్త

జగిత్యాలలోని ప్రభుత్వ మాతా శిశు ఆసుపత్రి లో 5 రోజుల శిశువుకు రక్తదానం చేసి సామాజిక కార్యకర్త చింత సుధీర్ మరోసారి మానవత్వాన్ని చాటుకున్నారు.కోరుట్లకు చెందిన అబ్దుల్ నస్రీన్ దంపతులకు 5 రోజుల క్రితం జన్మించిన శిశువుకు రక్తకణాలు తక్కువగా ఉండటంతో వీ+ రక్తం అత్యవసరంగా అవసరమైంది. ఈ విషయం తెలుసుకున్న వెంటనే సామూహిక రక్తదాత చింత సుధీర్ జగిత్యాల మాత శిశు హాస్పిటల్ లోని ప్రభుత్వ రక్తనిధికి చేరుకుని ఆర్డీపీ రక్తదానం చేశారు. ఇది ఆయన 61వ సారి రక్తదానం కావడం విశేషం. శిశువు త్వరగా కోలుకోవాలని సుధీర్ ప్రార్థించారు.రక్తదానం అనంతరం సుధీర్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువత 65 సంవత్సరాల వరకు రక్తదానం చేయవచ్చని,రక్తదానం చేయడం వల్ల మన ఆరోగ్యం కూడా బాగుంటుందని తెలిపారు.ఈ సందర్భంగా శిశువు బంధువులు, హాస్పిటల్ యాజమాన్యం, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, జగిత్యాల రక్తదాతల బృందం చింత సుధీర్ ను అభినందించి కృతజ్ఞతలు తెలిపారు.

క్రీషి జ్యువెలరీ మొదటి వార్షికోత్సవం సందర్భంగా లక్కీ డ్రా

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

పట్టణంలోని క్రీషి జ్యువెలరీ మొదటి వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన లక్కీ డ్రా కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి క్రీషి జ్యువెలరీ యాజమాన్యానికి మొదటి వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం లక్కీ డ్రా కార్యక్రమాన్ని నిర్వహించి విజేతలను ఎంపిక చేశారు.లక్కీ డ్రాలో గెలుపొందిన విజేతలకు మున్సిపల్ చైర్‌పర్సన్ ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలియజేసి, వారు మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షి ంచారు.ప్రజల ఆదరణ, విశ్వాసంతో క్రీషి జ్యువెలరీ మరింత అభివృద్ధి చెందుతూ భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కోరుకంటి రాము, తాటిపల్లి సర్పంచ్, క్రీషి జ్యువెలరీ యాజమాన్యం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



వృద్ధులను వేదిస్తే చర్యలు

సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్

జగిత్యాల టౌన్, ప్రభాత వార్త:

వయో వృద్ధులను వేధింపులకు గురి చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, సీనియర్ న్యాయ వాది హరి అశోక్ కుమార్ అన్నారు. ఆదివారం పట్టణ ము లోని సీనియర్ సిటిజెన్స్ ఆధ్వర్యంలో వృద్ధులపై దౌర్జన్యం చేసిన ఓ అధికారిపై మానవ హక్కుల కమిషన్ కు ఫిర్యాదు చేసి శిక్ష పడేలా చేసిన అసోసియేషన్ మైనారిటీ ప్రతినిధి జాఫర్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.సి. హన్మంత్ రెడ్డి, రిటైర్డ్ జిల్లా ఫారెస్ట్ అధికారి పి. అశోక్ రావ్, రిటైర్డ్ జిల్లా కో ఆపరేటివ్ అధికారి బొల్లం విజయ్, రిటైర్డ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సయ్యద్ యూసుఫ్ ప్రకాష్ రావు,ఎం. డీ. యాకూబ్,ఎం. డీ. ఇక్బల్,భాస్కర్ రావు,పురుషోత్తం రావు, దుబ్బేశం, యాకుబ్ హుసేన్ తధితరులు పాల్గొన్నారు.



మానవత్వం చాటుకున్న ధర్మారం జాబితాపూర్ యువత

-మృతుడి కుటుంబానికి 43 వేల ఆర్థిక సాయం

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త: జగిత్యాల మండలం రూరల్ ధర్మారం గ్రామానికి చెందిన దీకొండ శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.దీంతో ఆయన కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉండటాన్ని గుర్తించిన ధర్మారం, జాబితాపూర్ గ్రామ యువకులు మానవత్వంతో ముందుకొచ్చారు.తమవంతు సహాయంగా విరాళాలు సేకరించి మొత్తం 43,000 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ మొత్తాన్ని మృతుడు శ్రీనివాస్ భార్యకు గ్రామ సర్పంచ్ పరమాల సుమలత మల్లేష్,ఉప సర్పంచ్ దీకొండ ప్రేమ్‌నాథ్,గ్రామ యువకులు కలిసి అందజేశారు.ఆపద సమయంలో బాధిత కుటుంబానికి అండగా నిలిచిన ధర్మారం జాబితా పూర్ గ్రామ యువకులను పలువురు అభినందించారు.యువతలో సేవాభావం, మానవత్వం వెల్లివిరియడం ఆదర్శనీయమని పేర్కొన్నారు.వారి వెంట అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు నక్క సతీష్,గంగాధరి గంగా నరసయ్య,నీలం గంగారం,ధనేశ్వరరావు నలువాల గంగా రాం,ఈదుల లింగయ్య, రామంచల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



జగిత్యాల వార్త



వాజపేయికి ఘన నివాళులు

జగిత్యాల టౌన్, ప్రభాత వార్త:



మాజీ ప్రధానమంత్రి, భారతరత్న స్వర్గీయ అటల్ బిహారీ వాజపేయి వర్ధంతి సందర్భంగా భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏసీ స్ రాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అటల్ బిహారీ వాజపేయి దేశ సేవకు, జాతీయ రాజకీయాలకు తన జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత నాయకుడని కొనియాడారు. జనసంఘ్ నాయకుడిగా రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించి, భారతీయ జనతా పార్టీ తొలి జాతీయ అధ్యక్షుడిగా, అనంతరం మూడుసార్లు భారత ప్రధానమంత్రిగా దేశానికి విశిష్టమైన సేవలందించారని గుర్తుచేశారు.వాజపేయి ప్రధానమంత్రిగా దేశ అభివృద్ధి, జాతీయ భద్రత, మౌలిక వసతుల అభివృద్ధికి విశేష కృషి చేశారని అన్నారు. రాజకీయ విభేదాలకు అతీతంగా అన్ని వర్గాల గౌరవాన్ని పొందిన ఆయన ఋషితుల్య వ్యక్తిత్వం, అద్భుతమైన వాగ్ధాటి, దేశభక్తి, నైతిక విలువలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.దేశం కోసం ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే నిజమైన నివాళి అని నాయకులు అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లి కాశీనాథం, నారేందుల శ్రీనివాస్, ఎండీ శమీయుద్దీన్, సిరిపురం గంగారాం, గదసు భూమయ్య, కొత్తకొండ బాలయ్య, సంపత్‌రావు, అమునగంటి రాజన్న, శిల గంగారాం, తునిక అంజన్న తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ అంతర్గం గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారు మారంపెల్లి వినోదనరేష్ ల నూతన గృహప్రవేశ మహోత్సవానికి జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ఆడపడుచు కట్నంగా చీరను కానుకగా అందజేశారు.తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించినందుకు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ సర్పంచ్,మాజీ సర్పంచులు,ఉప సర్పంచులు,ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక బాధ్యతను పెంపొందించాలి

●పారమిత విద్యార్థుల ఉచిత ఆరోగ్య శిబిరం

కరీంనగర్ హెల్త్, ప్రభాతవార్త :



పాఠశాలలో పొందుతున్న జ్ఞానాన్ని సమాజానికి ఉపయోగపడే విధంగా ఆచరణలో పెట్టడం ద్వారా విద్యార్థుల్లో సేవా దృక్పథాన్ని, సామాజిక బాధ్యతను పెంపొందించవచ్చని పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ప్రసాద్ రావు అన్నారు. స్థానిక పద్మనగర్ లోని పారమిత హెరిటేజ్ పాఠశాల విద్యార్థులు ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించేందుకు ఆదివారం స్థానిక అంబేద్కర్ స్టేడియంలో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. పాఠశాల సైన్స్ హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో, నర్సింగ్ ఆఫీసర్ సీహెచ్.శ్రీకన్య పర్యవేక్షణలో విద్యార్థులు స్టేడియంకు వచ్చిన వాకర్స్, వివిధ క్రీడల్లో పాల్గొనే క్రీడాకారులకు బీపీ, షుగర్, బిఎంఐ తదితర ప్రాథమిక ఆరోగ్య పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. ఆరోగ్యకరమైన జీవనశైలి, సమతుల్య ఆహారం, నిత్య వ్యాయామం, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాల్సిన అవసరంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపికృష్ణ, కోఆర్డినేటర్ లు నాగరాజు, రాము, సైన్స్ విభాగం ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

17 నుంచి మండల స్థాయిలో ప్రజావాణి

దరఖాస్తులను మండల స్థాయిలోనే అందజేయాలి

ప్రజల సౌకర్యార్థం... కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ కలెక్టరేట్ , ప్రభాతవార్త:

ప్రజల సమస్యలను వారి వద్దకే వెళ్లి పరిష్కరించే లక్ష్యంతో ఆగస్టు 17వ తేదీ నుంచి మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.మండల ప్రజలు తమ సమస్యలు, వినతులు, ఇతర దరఖాస్తులను ప్రతి సోమవారం మండల స్థాయిలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత అధికారులకు సమర్పించాలని కలెక్టర్ సూచించారు. ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని మండల స్థాయిలోనే ప్రజావాణి నిర్వహిస్తున్నందున, తమ సమస్యలు, వినతులు సమర్పించేందుకు జిల్లా కేంద్రానికి రావాల్సిన అవసరం లేదని ఆమె స్పష్టం చేశారు.మండల స్థాయిలో ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల మేరకు సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు అందుబాటులో ఉండేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించి, దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం లేకుండా చూడాలని సూచించారు.ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలు, వినతులు, ఇతర దరఖాస్తులను మండల స్థాయిలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో సమర్పించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా కోరారు.

గురుకులాన్ని సందర్శించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

మానకొండూర్, ప్రభాతవార్త:



మండలంలోని దేవంపల్లి తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలను మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. దేవంపల్లి గురుకులంలో విద్యార్థులకు అందుతున్న విద్య, వసతులు, భోజనం వస్తువుల పట్ల ఎమ్మెల్యే విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో మౌలిక వసతులు, పరిశుభ్రత, విద్యార్థుల సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత అధికారులకు సూచించారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. గురుకులంలో త్రాగు నీటి సమస్య పరిష్కారం కోసం ఆర్వో ప్లాంట్ కు రూ.1.50 లక్షల రూపాయలను ఎస్ జి ఎఫ్ నిధుల ద్వారా మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ చైర్మన్ ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తాళ్లపల్లి సంపత్ గౌడ్, సర్పంచ్ బుర్ర శ్రీధర్ గౌడ్, రామిడి శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ శివప్రసాద్, మనోహర్, మండల నాయకులు పాల్గొన్నారు.

పాఠశాల వర్కర్‌లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త :



ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమిక ఉన్నత, ఉన్నత పాఠశాలల్లో పని చేస్తున్న కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల స్వీపర్, స్కావెంజర్ ల యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు జక్కనపల్లి గణేష్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు మీసం లక్ష్మణ్ లు డిమాండ్ చేశారు. ఆదివారం మహాత్మ జ్యోతిబాపూలే సర్కస్ గ్రౌండ్ లో జరిగిన సమావేశానికి వారు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్వీపర్ లు, స్కావెంజర్ లకు కనీస వేతన చట్టం అమలు చేయాలన్నారు. జీతంలో కోత విధించకుండా ప్రతినెల వర్కర్ ల జీతం నేరుగా బ్యాంకు ఖాతాలలో జమ చేయాలన్నారు. కార్మికులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. పాఠశాల విద్యాశాఖ జీవో నెంబర్ 21 కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా ఉందని అన్నారు. డిమాండ్ల సాధనకై ఐక్య పోరాటాలు అవసరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో నేరెళ్ల రమేష్, ఉల్లెందుల లక్ష్మి, గసికంటి అశ్విని, కొంకటి రజిత, గౌస్ పాషా తదితరులు పాల్గొన్నారు.

సచిన్ సావంత్‌ను సన్మానించిన కవ్వంపల్లి

తిమ్మాపూర్, ప్రభాత వార్త :



కరీంనగర్‌లో ఏఐసీసీ కార్యదర్శికి ఘన సన్మానంకాంగ్రెస్ పార్టీ పొలిటికల్ అఫైర్స్ కమిటీ (పీఏసీ) సమావేశంలో పాల్గొనేందుకు ఆదివారం కరీంనగర్‌కు విచ్చేసిన ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్‌ను టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా డీసీసీ అధ్యక్షుడు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి సచిన్ సావంత్‌కు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ బాబు, పార్టీ నాయకులు ఉట్కూరి నరేందర్ రెడ్డి, పులి కృష్ణ, గోపు మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ వార్త

స్మార్ట్ రేషన్ కార్డుల్లో ప్రధాని మోదీ ఫొటో పెట్టాలి

-బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి యాదగిరి సునీల్ రావు



కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:

తెలంగాణ ప్రభుత్వం జారీ చేస్తున్న నూతన స్మార్ట్ రేషన్ కార్డుల్లో ప్రధాని నరేంద్ర మోదీ ఫొటోను ముద్రించాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన ద్వారా దేశవ్యాప్తంగా కోట్లాది మంది పేదలకు ఉచితంగా రేషన్ బియ్యం అందిస్తున్నట్లు ఆది వారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణలో సైతం సుమారు రెండు కోట్ల మంది ప్రజలకు కేంద్ర ప్రభుత్వం ఉచితంగా రేషన్ బియ్యం అందిస్తోందని పేర్కొన్నారు. పేద ప్రజలు ఆకలితో అలమటించకూడదనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందన్నారు. ఈ పథకాన్ని 2031 వరకు కొనసాగించేలా నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా జారీ చేస్తున్న స్మార్ట్ రేషన్ కార్డుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫొటోలను ముద్రించి, ప్రధాని నరేంద్ర మోదీ ఫొటోను పెట్టకపోవడం విచారకరమన్నారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకం ద్వారా రాష్ట్ర ప్రజలకు ప్రయోజనం కలుగుతున్నందున ప్రధాని ఫొటోను కూడా ముద్రించాలని డిమాండ్ చేశారు. కేంద్ర నిధులతో చేపట్టే కార్యక్రమాల్లో రాష్ట్ర ప్రభుత్వ పెద్దలకు గౌరవం కల్పిస్తున్నట్లుగానే, కేంద్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించిన కార్డుల్లో ప్రధానమంత్రికి తగిన ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.

బోయవాడలో బోనాలు

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లా కేంద్రంలోని బోయవాడలో గంగమ్మ బోనాల వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆయన బోనం ఎత్తుకొని ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గంగమ్మ తల్లి దివ్య ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.వేడుకల్లో బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, కార్పొరేటర్ తాటి ప్రభావతి, మాజీ కార్పొరేటర్ సోహన్ సింగ్, ఆలయ కమిటీ అధ్యక్షుడు గడప మల్లేశం,నాయకులు కర్ర సూర్య శేఖర్, కన్న కృష్ణ, నేతి రవి వర్మ, గంగాధర చందు, స్వామి, నవీన్, ఆలయ కమిటీ ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి సర్పంచ్ ఆర్థిక సహాయం

మానకొండూర్, ప్రభాతవార్త: మండలంలోని శంషాబాద్ గ్రామంలో గట్టు సావిత్రి మృతి చెందింది. ఆదివారం గ్రామ సర్పంచ్ మెరుగు కళావతి సంపత్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు దహన సంస్కారాలకు రూ. 3016 రూపాయలను అందించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు



నిరుద్యోగ ధర్నాను జయప్రదం చేయండి... సిపిఎం జిల్లా కార్యదర్శి వాసుదేవరెడ్డి

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త:



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రంగాల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టరేట్ ఎదుట ఆగస్టు 20న నిర్వహించ తలపెట్టిన నిరుద్యోగ ధర్నాను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందని, వెంటనే ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన యూత్ డిక్లరేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. 20 వేల కానిస్టేబుల్ పోస్టులు ఖాళీ ఉంటే కేవలం 5 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ వేయడం శోచనీయమన్నారు. ఉద్యోగ అవకాశం వచ్చేవరకు నిరుద్యోగ భృతి నెలకు 4వేలు ప్రకటించి అమలు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఆచరణలో పూర్తిగా వైఫల్యం చెందారన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు సెక్టార్కు కారు చౌకగా విక్రయిస్తూ, ఉద్యోగ అవకాశాలు లేకుండా యువతను నిర్వీర్యం చేస్తున్నారన్నారు. యువత దేశానికి చోదక శక్తిగా ఉండే విధంగా పరిశ్రమలు నెలకొల్పి ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. ప్రతి ఏటా నిరుద్యోగం పెరిగి, యువకుల్లో అసంతృప్తి పెరుగుతుంది అనడానికి ఇటీవల జరిగిన ఢిల్లీ ఉద్యమమే ఉదాహరణ అన్నారు. నిరుద్యోగ సమస్య పరిష్కరించకుంటే అలాంటి ఉద్యమాలు దేశంలో మరిన్ని వస్తాయన్నారు. దేశంలో మతోన్మాద రాజకీయాలకు కాలం చెల్లిందన్నారు. కుల మతాల మధ్య చిచ్చు పెడుతూ పబ్బం గడుపుకునే రోజులు పోయాయన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతు నడ్డి విరిచే విధంగా కాంప్లెక్స్ చెరువుల ధరలు విపరీతంగా పెంచాలని తద్వారా పెట్టబడును పెరిగి రైతాంగం దివాలా తీసే పరిస్థితి దాపురించిందన్నారు. శాస్త్రీయ పద్ధతిలో అన్ని రకాల పంటలకు కనీస మద్దతు ధరలు నిర్ణయించి, అమలు చేయాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి సంవత్సరం జూన్ లో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని హామీ ఇచ్చి మాటలకే పరిమితమైందన్నారు. రాజీవ్ యువ వికాసం అటకెక్కించారా అని ప్రశ్నించారు. స్థానిక సమస్యలపై ఆందోళన పోరాటాలు ఉధృతం చేయాలన్నారు. విద్యా, వైద్య రంగాలు ప్రభుత్వ ఆధీనంలోనే నడవాలన్నారు. విద్య ,వైద్యం ఉచితంగా ప్రజలందరికీ అందించాల్సిన బాధ్యత పాలక ప్రభుత్వాలపై ఉందన్నారు. కష్టపడ్డ సొమ్ములన్నీ ప్రైవేటు విద్యకు వైద్యానికి ఖర్చు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేటు విద్యా, వైద్య సంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం చేయాలన్నారు. ప్రభుత్వ విద్యా వైద్య రంగాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. ఆగస్టు 20 వరకు క్షేత్రస్థాయిలో సర్వేలు నిర్వహిస్తామని ఆగస్టు 21 నుండి 25 వరకు రౌండ్ టేబుల్ సమావేశాలు, సదస్సులు నిర్వహిస్తామన్నారు. ఆగస్టు 31న మండల కార్యాలయాల ముందు ప్రజా సమస్యలపై ధర్నాలు నిర్వహిస్తామని తెలిపారు. సెప్టెంబర్ 10 నుండి 17 వరకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు నిర్వహిస్తామన్నారు. తెలంగాణలో జరిగిన సాయుధ పోరాటాన్ని కొన్ని పార్టీలు మొత్తం రంగు పులుముతూ వక్రీకరిస్తున్నాయని, ప్రజలకు ఆనాడు జరిగిన ఆయుధ పోరాట వాస్తవాలను వివరిస్తామన్నారు. ఈ సందర్భంగా మోటార్ సైకిల్ యాత్రలు, సదస్సులు, సెమినార్లు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. మూడు నెలలుగా పెండింగ్లో ఉన్న ఉపాధి హామీ పథకంలోని సిబ్బందికి వేతనాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నియోజవర్గంలో ఉన్న ప్రజా సమస్యలపై పాలక పార్టీలు దృష్టి పెట్టి పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి కొప్పుల శంకర్, మండల నాయకులు కొంకట చంద్రయ్య, బైస చేరాలు, మహేష్ రవి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దివంగత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి 8వ వర్ధంతి వేడుకలు

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;



భారతదేశ మాజీ ప్రధానమంత్రి, భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, భారతరత్న దివంగత అటల్ బిహారీ వాజపేయి 8వ వర్ధంతి సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు ఆధ్వర్యంలో ఆదివారం జమ్మికుంట పట్టణంలో వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈసందర్భంగా కొలకాని రాజు, ఆకుల రాజేందర్, శీలం శ్రీనివాస్ మాట్లాడుతూ వాజపేయి దేశ సేవకోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప నేత అని, వాజపేయి రాజకీయ జీవితంలో సిద్ధాంతాల పట్ల నిబద్ధత, ప్రజాస్వామ్య విలువల పట్ల గౌరవం, పార్లమెంటరీ సంప్రదాయాల పట్ల గౌరవం, ప్రత్యర్థి పార్టీల నాయకులతో కూడ అజాతశత్రువుగా వ్యవహరించడం ఆయన ప్రత్యేకతగా చెప్పవచ్చునని అన్నారు. తన సుపరిపాలన, జాతీయ భావాలు, భారత రాజకీయాల్లో చెరగని ముద్ర వేశారు. దేశ అభివృద్ధి, సమగ్రత, శాంతి కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయం అనిఅటల్ జీ చూపిన దేశభక్తి, సేవా స్ఫూర్తి, విలువలతో కూడిన రాజకీయ మార్గం నేటి తరానికి ఆదర్శప్రాయం అని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే మనం అందించే నిజమైన నివాళి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధానకార్యదర్శి కైలాసకోటి గణేష్, ఉపాధ్యక్షులు ఆడువాల శ్రీధర్, కేస స్వరూప, యువమోర్చ అధ్యక్షులు తుర్పాటి శంకర్, మహిళా మోర్చ అధ్యక్షురాలు గంగాభవాని, కనుమల్ల లక్ష్మి, సులోచన, కొండాపర్తి ప్రవీణ్, గట్టు సాయిరాం, బద్రి యాదవ్, పనికారి రమేష్, చందా సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల హక్కులను కాలరాస్తే సహించేది లేదు

- ఐజేయూ జాతీయ కార్యవర్గ సభ్యుడు శేఖర్
- హుజురాబాద్‌లో భగ్గుమన్న అక్షర యోధులు
- కాంగ్రెస్ పార్టీ వార్తల సంపూర్ణ బహిష్కరణ

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:



రెండు దశాబ్దాల సుదీర్ఘ పోరాటంతో సాధించుకున్న జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై అక్రమ కేసులు బనాయిస్తే సహించే ప్రసక్తే లేదని ఐజేయూ జాతీయ కార్యవర్గ సభ్యుడు నగునూరి శేఖర్ హెచ్చరించారు. కాంగ్రెస్ నాయకుడు గూడూరు స్వామిరెడ్డి పెట్టిన వివాదాస్పద కేసును తక్షణమే ఉపసంహరింపజేయాలని డిమాండ్ చేస్తూ హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో జర్నలిస్టులు నిరవధిక రిలే నిరాహార దీక్షలకు దిగారు.

టీయూడబ్ల్యూజే (ఐజేయూ)హుజురాబాద్ ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రారంభమైన ఈదీక్షా శిబిరానికి టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు గాండ్ల శ్రీనివాస్‌తో కలిసి నగునూరి శేఖర్ ముఖ్య అతిథిగా హాజరై సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా నగునూరి శేఖర్ మాట్లాడుతూ...నిత్యం ప్రజా సమస్యలపై గళమెత్తే జర్నలిస్టులు తమ సొంతింటి కల కోసం 20 ఏళ్లుగా అలుపెరగని పోరాటం చేశారని ఈ సందర్భంగా శేఖర్ గుర్తుచేశారు. ప్రభుత్వం చట్టబద్ధంగా కేటాయించిన ఇళ్ల స్థలాలపై కాంగ్రెస్ నాయకుడు స్వామిరెడ్డి స్వార్థ ప్రయోజనాల కోసం కక్షపూరితంగా అడ్డుపడటం దుర్మార్గమన్నారు. శ్రమజీవులైన మీడియా ప్రతినిధులను మానసిక క్షోభకు గురిచేస్తున్న తీరును ప్రజాస్వామ్య వాదులంతా ఖండించాలని పిలుపునిచ్చారు. మంత్రులు వెంటనే జోక్యం చేసుకుని ఈ కేసును బేషరతుగా ఎత్తివేయించాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అల్టిమేటం జారీ చేశారు.

అధికార కాంగ్రెస్ పార్టీ వార్తల సంపూర్ణ బహిష్కరణ....

ఇళ్లస్థలాల వివాదంపై అధికార కాంగ్రెస్‌పార్టీ నాయకత్వం ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తోందని, సమస్య పరిష్కారంలో నిరక్ష్యంగా వ్యవహరి స్తోందని హుజూరాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కాయిత రాములు, ప్రధాన కార్యదర్శి కామిని రవీందర్ ధ్వజమెత్తారు. జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్లపై కాంగ్రెస్ అధిష్టానం స్పష్టమైన వైఖరి ప్రకటించి, సమస్యను పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందన్నారు. అప్పటి వరకు హుజురాబాద్ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన అన్ని రకాల వార్తలు,ప్రెస్‌మీట్లు,అధికారిక కార్యక్రమాలను సంపూర్ణంగా బహిష్కరిస్తున్నట్లు వారు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రతినిధులు కేదాసి శ్రీధర్, నిమ్మటూరి సాయికృష్ణ, సమ్మెట సతీష్, బొడ్డు శ్రీనివాస్, మచ్చిక చందు, బేకుల సాగర్, పోతరాజు సంపత్, బండి సాయికృష్ణ, నాగవెళ్లి రాజు, భారత రజనీకాంత్, టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్ర సంపత్ గౌడ్, మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, సామాజికవేత్త సబ్బాని వెంకట్, బీసీ జేఏసీ నాయకులు చందుపట్ల జనార్ధన్, వెంకటేష్, దేవసాని ప్రియదర్శిని, జేఏసీ నాయకులు వేల్పుల రత్నం, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మాడుగుల ఓదెలు, ముదిరాజ్ సంఘం నాయకులు కొలిపాక సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

హుజూరాబాద్ వార్త

జోరు నీది... నిధులు నావి!

వొడితల ప్రణవ్‌కు సీఎం రేవంత్ పవర్ బూస్టర్

ఇల్లందకుంట, ప్రభాతవార్త:



పరకాల సభా వేదికపై సీఎం రేవంత్ రెడ్డి, హుజురాబాద్ కాంగ్రెస్ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు మధ్య జరిగిన ఆత్మీయ ముచ్చట ఇప్పుడు స్థానిక పొలిటికల్ సర్కిల్స్‌లో భలే ఆసక్తికరంగా మారింది...! సభకు విచ్చేసిన సీఎంకు ప్రణవ్ ఘనంగా స్వాగతం పలకగానే, రేవంత్ రెడ్డి ఎంతో ఆప్యాయంగా భుజం తట్టి ఏం ప్రణవ్... బాగున్నావా...! అంటూ పలకరించిన తీరు అందరి దృష్టిని ఆకర్షించింది. ఊరికే పలకరించి వదిలేయకుండా ప్రణవ్ పనితీరు కు సీఎం వంద మార్కులు వేసేశారు. జనాలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ... సంక్షేమ పథకాలను వాళ్ళ గడప దాకా తీసుకెళ్తున్నావ్... అందుకే నీ గ్రాఫ్ అమాంతం పెరిగిపోయింది అని ప్రశంసించారు. నీ దూకుడు (రువ్వాడి) ఇంకా పెంచు.. ఇదే జోరు కంటిన్యూ చెయ్... నువ్వు అడుగు ముందుకు వేయి, హుజురాబాద్ సమగ్ర అభివృద్ధికి ఎన్ని నిధులైనా సరే నేనున్నాను కదా...! అంటూ సీఎం రేవంత్ ఇచ్చిన భరోసాతో ప్రణవ్‌తో పాటు అక్కడున్న క్యాడర్ అంతా ఫుల్ ఖుషీ అయిపోయారు.

ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షునిగా ఓదెలు

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త:



ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఆదివారం 16.8.2026 కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం నాగం పేట గ్రామంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్ పి జమ్మికుంట మండలం ఇన్చార్జి తునికి వసంత్ మాదిగ ఆధ్వర్యంలో గ్రామ కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది. నాగంపేట ఎంఎస్పి గ్రామ అధ్యక్షులుగా మోరే ఓదెలు, అధికార ప్రతినిధిగా రాచపల్లి ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా మోరే రాజేందర్, ప్రధాన కార్యదర్శి రాచపల్లి శంకర్, ఉపాధ్యక్షులుగా రాచపల్లి ఈదయ్య స్వామి, కోశాధికారిగా కన్నూరు సురేష్, కార్యదర్శిగా రాచపల్లి సంపత్, కార్యవర్గ సభ్యులుగా కన్నూరు రవి, రాచపల్లి మహేందర్, మోరే మొగిలి, కన్నూరి మొగిలి, ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులుగా రాచపల్లి మహేష్, అధికార ప్రతినిధి రాచపల్లి సంపత్ , ప్రధాన కార్యదర్శి రాచపల్లి దేవేందర్, ఆరుముళ్ళ ప్రశాంత్, ఉపాధ్యక్షులుగా రాచపల్లి రాజేందర్, రాచపల్లి శశి కుమార్, రామ్, రాజ్ కుమార్, కోశాధికారి రాచపల్లి కుమార్, కార్యదర్శిలు రాచపల్లి రాజేందర్, మోరే వంశీ, రాచపల్లి ఆనంద్ లతో పాటు పలువురు ఎన్నికైనట్లు తునికి వసంత్ తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పార్టీ పరంగా కుల సంఘం పరంగా అందరికి అందుబాటులో ఉంటూ వారి కష్ట, సుఖాలలో ముందుటానని వారు పేర్కొన్నారు.

పర్యావరణ పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను పూజించాలి

ప్రభుత్వ విప్,శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు

రంగంపల్లి వద్ద మట్టి విగ్రహాల తయారీ కేంద్రం ప్రారంభం

పెద్దపల్లి, ప్రభాతవార్త: పర్యావరణ పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను పూజించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు అన్నారు. ఆదివారం పెద్దపల్లి పట్టణంలోని 11వ వార్డు రంగంపల్లి వద్ద శివశక్తి కళా ఆర్ట్స్ వారి మట్టి విగ్రహాల తయారీ కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు ప్రారంభించారు. అనంతరం మాట్లాడారు. రానున్న వినాయక చవితి సందర్భంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలో మట్టి వినాయకుల తయారీ కేంద్రాన్ని ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. పర్యావరణాన్ని కాపాడుకోవడానికి, భావితరాలకు మట్టి విగ్రహాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. చెరువులు, వాగుల్లో మట్టి విగ్రహాలు నిమజ్జనం చేసినప్పుడు



పర్యావరణానికి ఎలాంటి హాని ఉండదని చెప్పారు. ప్రజలందరూ మట్టి వినాయకులను పూజించి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య, కౌన్సిలర్లు పూదరి అనూష మహేందర్, అక్కేపల్లి సుజాత క్రాంతి, తూముల లత సుభాష్, నాయకులు భూతగడ్డ సంపత్, అమెరిశెట్టి సతీష్, కటికేనపల్లి రవి, తూముల శ్రీనివాస్, వైద వెంకన్న, తూముల రవితేజ పాల్గొన్నారు.

ఘనంగా గుజ్జుల రామకృష్ణ రెడ్డి జన్మదిన వేడుకలు

అంతర్గాం,ప్రభాత వార్త :



రామగుండం పట్టణం లోని రైల్వే స్టేషన్ సమీపాన గల తబితా అనాథ ఆశ్రమంలో ఆదివారం బీజేపీ రాష్ట్ర నాయకురాలు కందుల సంధ్యా రాణి పోచం ఆధ్వర్యంలో బీజేపీ శ్రేణులు మాజీ ఎమ్మెల్యే బీజేపీ సీనియర్ నాయకుడు గుజ్జుల రామకృష్ణ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు. ఆశ్రమ నిర్వాహణ కోసం క్వింటాల్ బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. అనంతరం బీజేపీ అంతర్గాం మండల అధ్యక్షుడు బోడకుంట సుభాష్ మాట్లాడారు. విద్యార్థి దశలోనే ఎబివిపి ద్వారా ప్రజా జీవితాన్ని ప్రారంభించిన గుజ్జుల రామకృష్ణ రెడ్డి అనతి కాలంలోనే సర్పంచ్, జడ్పీటీసీ,పదవులను చేపట్టి పెద్దపల్లి ఎమ్మెల్యే గా గెలిచి పెద్దపల్లి నియోజకవర్గం అభివృద్ధి కి బాటలు వేసి విశేషంగా కృషి చేసారని కొనియాడారు. ఉత్తర తెలంగాణ లోని జిల్లాల్లో బీజేపీ బలోపేతానికి కృషి చేసి ఎందరో కార్యకర్తలను నాయకులుగా తీర్చిదిద్దిన ఘనత గుజ్జుల కే దక్కుతుందని పేర్కొన్నారు.కార్యక్రమం లో బీజేపీ నాయకులు గుండబోయిన భూమయ్య, ఊరుగొండ అపర్ణ, నర్సయ్య,కొల్లూరి లక్ష్మణ్, చిలువేరి కుమార్, అరవింద్, సంతోష్, రాజేందర్, సురేష్,తదితరులు పాల్గొన్నారు..

ట్రాలీ యూనియన్ నూతన కార్యవర్గ సభ్యులకు మున్సిపల్ చైర్మన్ శుభాకాంక్షలు

పెద్దపల్లి, ప్రభాతవార్త:

ట్రాలీ యూనియన్ నూతన కార్యవర్గ సభ్యులకు మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం పెద్దపల్లి ట్రాలీ యూనియన్ నూతన కార్యవర్గ సభ్యులు మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్యను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య నూతనంగా ఎన్నికైన నాయకులను అభినందించారు. యూనియన్ సభ్యులు కార్మికుల సంక్షేమానికి కృషి చేయాలని సూచించారు. సమాజంలో రవాణా రంగానికి ట్రాలీ కార్మికులు అందిస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. కార్మికుల



సమస్యల పరిష్కారానికి, వారి సంక్షేమానికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రాలీ యూనియన్ అధ్యక్షులు సైంధ్ల తిరుపతి, ఉపాధ్యక్షులు దండ అనిల్, జనరల్ సెక్రటరీ బొడ్డుపల్లి శ్రీనివాస్, క్యాషియర్ గాండ్ల మధుకర్, సలహాదారుడు అల్వాల సంతోష్, ప్రచారకుడు మచ్చ మహేష్ పాల్గొన్నారు.

విధుల నిర్లక్ష్యంపై అంగన్వాడీ టీచర్ సస్పెన్షన్ : జిల్లా కలెక్టర్

ఓదెల, ప్రభాతవార్త:

ఓదెల మండల కేంద్రంలో ఓదెల॥ అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడి టీచర్‌గా పనిచేస్తున్న జె. ప్రమీలను విధుల నిర్వహణలో నిరక్ష్య, అంగన్వాడీ కేంద్రం నిర్వహణలో లోపాలు, ప్రభుత్వ సేవల అమలులో నిరక్ష్యం తదితర ఆరోపణల నేపథ్యంలో సస్పెండ్ చేసినట్లు జిల్లా కలెక్టర్ మరియు ఇంచార్జ్ మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ అధికారి కోయ శ్రీహర్ష తెలిపారు. అంగన్వాడీ టీచర్‌గా పనిచేస్తున్న జె. ప్రమీల విధుల నిర్వహణకు సంబంధించి పలు ఆరోపణలు పేర్కొన్నట్లు కలెక్టర్ తెలిపారు. పిల్లలు, గర్భిణీలు, బాలింతలకు అందించాల్సిన సేవల అమలులో నిరక్ష్యం వహిస్తున్నట్లు, ముందస్తు సమాచారం లేకుండా అంగన్వాడీ కేంద్రాన్ని మూసివేసినట్లు తెలిపారు.ఆరోపణల తీవ్రత, లబ్ధిదారుల ప్రయోజనాలు, అంగన్వాడీ కేంద్రం ద్వారా ప్రభుత్వ సేవలు నిరంతరాయంగా కొనసాగాల్సిన అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని, విషయం పూర్తిగా పరిశీలించబడే వరకు జె. ప్రమీలను అంగన్వాడీ సేవల నుంచి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.సస్పెన్షన్ కాలంలో ఓదెల॥ అంగన్వాడీ కేంద్రం సేవలకు అంతరాయం కలగకుండా సంబంధిత సూపర్వైజర్ అందుబాటులో ఉన్న అంగన్వాడీ టీచర్‌కు కేంద్రం పూర్తి బాధ్యతలు అప్పగించాలని కలెక్టర్ ఆదేశించారు. సీడీపీవో, సంబంధిత సూపర్వైజర్ ఉత్తర్వులను తక్షణమే అమలు చేసి నివేదిక సమర్పించాలని సూచించారు.అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు అందించే పౌష్టికాహారం, గుడ్లు, ఇతర సంక్షేమ సేవల్లో ఎలాంటి నిరక్ష్యాన్ని సహించబోమని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. అంగన్వాడీ సిబ్బంది విధులను బాధ్యతాయుతంగా నిర్వహిస్తూ లబ్ధిదారులకు ప్రభుత్వ సేవలు సకాలంలో అందేలా చూడాలని ఆదేశించారు.

పెండింగ్ కూలీ డబ్బులు వెంటనే చెల్లించాలి

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గురజాల శ్రీధర్ డిమాండ్

బోయిన్ పల్లి ప్రభాత వార్త బోయిన్ పల్లి మండలం వరద వెల్లి గ్రామ పంచాయతీ హామ్లెట్ గ్రామము దుబ్బ పల్లిలో పత్రిక సమావేశం సందర్భంగారాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉన్నటువంటి ఉపాధి హామీ కూలీల గత మే నెలలో చేసినటువంటి,పెండింగ్ కూలి డబ్బులు, ఇంతకుముందు కూడా చేసినటువంటి ఉపాధి హామీ పనుల డబ్బులు పడకపోవడం వల్ల ఉపాధి హామీ కూలీలు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న పరిస్థితులలో కేంద్ర



రాష్ట్ర ప్రభుత్వాలు బేషరతుగా జిల్లాలో ఉన్నటువంటి అన్ని గ్రామాల్లో పనిచేస్తున్నటువంటి ఉపాధి హామీ కూలీల పెండింగ్ కూలి డబ్బులు వెంటనే చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం తరఫున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్య క్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం జిల్లా కార్యదర్శి గురజాల శ్రీధర్, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు రామంచ అశోక్, పసులరాజలింగం, కడకుంట్ల పోచయ్య, రామంచ కాశయ్య, కడకుంట్ల దుర్గమ్మ, కడకుంట్ల కమల, కడకుంట్ల చిలుక తదితరులు పాల్గొన్నారు.

పెద్దపల్లి వార్త

అంగన్వాడీ సేవల అమలులో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు

కలెక్టర్, ఇంచార్జ్ మహిళా అభివృద్ధి

శిశు సంక్షేమ శాఖ అధికారి కోయ శ్రీహర్ష

ఓదెల2 అంగన్వాడీ టీచర్ జె. ప్రమీల సస్పెన్షన్



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: అంగన్వాడీ సేవల అమలులో నిరక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ఇంచార్జ్ మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ అధికారి కోయ శ్రీహర్ష తెలిపారు. ఓదెల2 అంగన్వాడీ కేంద్రంలో టీచర్‌గా పనిచేస్తున్న జె. ప్రమీలను విధుల నిర్వహణలో నిరక్ష్యం, కేంద్రం నిర్వహణలో లోపాలు, ప్రభుత్వ సేవల అమలులో అలసత్వం వహించినందుకు సస్పెండ్ చేస్తూ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. పిల్లలు, గర్భిణులు, బాలింతలకు అందించే పౌష్టికాహారం, గుడ్లు, ఇతర సంక్షేమ సేవల్లో నిరక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అంగన్వాడీ సిబ్బంది విధులను బాధ్యతాయుతంగా నిర్వహిస్తూ లబ్ధిదారులకు ప్రభుత్వ సేవలు సకాలంలో అందేలా చూడాలని ఆదేశించారు. సస్పెన్షన్ కాలంలో ఓదెల2 కేంద్రంలో సేవలు ఆగిపోకుండా వేరే టీచర్‌కు బాధ్యతలు అప్పగించాలని సూచించారు. పౌర సంక్షేమ అభివృద్ధి అధికారి, సూపర్‌వైజర్ ఉత్తర్వులను తక్షణమే అమలు చేసి నివేదిక సమర్పించాలని చెప్పారు. లబ్ధిదారుల ప్రయోజనాలే లక్ష్యంగా ముందస్తు సమాచారం లేకుండా కేంద్రాన్ని మూసివేసే వారిపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సేవలు సక్రమంగా అందించాలని కోరారు.

సమస్యల పరిష్కారం కోసం జిల్లా కేంద్రానికి రావాల్సిన అవసరం లేదు

– కలెక్టర్ కోయ శ్రీహర్ష

ప్రతి సోమవారం మండల కేంద్రాల్లో దరఖాస్తుల స్వీకరణ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: సమస్యల పరిష్కారం కోసం జిల్లా కేంద్రానికి రావాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. ఆదివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఒక ప్రకటన విడుదల చేశారు. ఆగస్టు 17 నుండి మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని అందుబాటులోకి తెస్తున్నట్లు వివరించారు. ప్రజల సౌకర్యార్థం ప్రతి సోమవారం మండల కేంద్రాల్లోనే వినతులు స్వీకరిస్తామని చెప్పారు. మండల స్థాయిలో వచ్చే దరఖాస్తులను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి నిబంధనల ప్రకారం పరిష్కరించాలని ఆదేశించారు. దూరభారం తగ్గించేందుకు చేపట్టిన ఈ విధానాన్ని ప్రజలందరూ ఉపయోగించుకుని వినతులు సమర్పించాలని కోరారు.

ఇందిరమ్మఇల్లు,హాకా ఫార్మర్ సెంటర్‌ను ప్రారంభించిన విప్ విజయరమణారావు

ఓదెల,ప్రభాతవార్త:



ఓదెల మండలంలోని గుంపుల గ్రామంలో ప్రభుత్వం నుండి రూపాయలు ఐదు లక్షల నిధుల మంజూరుతో నూతనంగా నిర్మాణం చేపట్టిన "ఇందిరమ్మ ఇళ్లను"ప్రారంభించి అనంతరం అదే గ్రామంలో రైతుల అవసరాల దృష్ట్యా ఏర్పాటు చేసిన "హాకా ఫార్మర్ సర్వీస్ సెంటర్" ను స్థానిక నాయకులతో కలిసి ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ప్రారంభించారుఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి గుంపుల గ్రామ సర్పంచ్, పలు గ్రామాల సర్పంచ్లు, ఉపసర్పంచ్లు, సింగిల్ విండో డైరెక్టర్లు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ టు రాయపట్నం రోడ్డును తక్షణం పునర్నిర్మించాలి

- ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆపాలి

- బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి

చొప్పదండి,ప్రభాతవార్త:



కరీంనగర్ నుంచి రాయపట్నం వరకు ఉన్న ప్రధాన రహదారి పూర్తిగా ధ్వంసమై, అడుగడుగునా భారీ గుంతలు ఏర్పడటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆదివారం విలేకరులతో కృష్ణారెడ్డి మాట్లాడుతూఈ రహదారిపై గుంతలను తప్పించుకునేందుకు వాహనాలు ఎదురెదురుగా ప్రయాణించాల్సి రావడంతో ప్రమాదాల ముప్పు మరింత పెరుగుతోందని ఆయన అన్నారు. ఇప్పటికే ఈ రహదారిపై జరిగిన ప్రమాదాల్లో పలువురు ప్రాణాలు కోల్పోగా, మరికొందరు శాశ్వత అంగవైకల్యానికి గురయ్యారని తెలిపారు.అయినప్పటికీ ప్రభుత్వం, సంబంధిత అధికారులు శాశ్వత పరిష్కారం చూపకపోవడం తీవ్ర నిరక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. రాష్ట్ర కేబినెట్ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ సైతం ఈ రహదారిపై తరచుగా ప్రయాణిస్తారని, పరిస్థితి ఇంత దారుణంగా ఉన్నప్పటికీ రహదారి పునర్నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టకపోవడం బాధాకరమని సింగిరెడ్డి కృష్ణారెడ్డి అన్నారు. ఈ రహదారి నిర్మాణానికి సంబంధించిన జీవితకాలం పూర్తయినందున, ఎన్నిసార్లు తాత్కాలిక మరమ్మతులు చేపట్టినా రెండు మూడు నెలల్లోనే మళ్లీ గుంతలు ఏర్పడుతున్నాయని ఆయన పేర్కొన్నారు. గుంతలు పూడ్చే తాత్కాలిక పనులకు బదులుగా నాణ్యతా ప్రమాణాలతో పూర్తిస్థాయి రహదారి పునర్నిర్మాణం చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజల ప్రాణాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం తక్షణమే నిధులు మంజూరు చేసి, కరీంనగర్-రాయపట్నం రోడ్డును యుద్ధప్రాతిపదికన పునర్నిర్మించాలని సింగిరెడ్డి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు.

ఎస్సీ కార్పొరేషన్ రుణాలు రాష్ట్ర ప్రభుత్వం క్షణమే మంజూరు చేయాలి

- బిజెపి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు బత్తుల లక్ష్మీనారాయణ డిమాండ్

చొప్పదండి,ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ లో ఎస్సీ కార్పొరేషన్ కు నిధులు కేటాయించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం దళితులకు మాత్రం ఇంతవరకు కార్పొరేషన్ నుండి సబ్సిడీ రుణాలు మంజూరు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిరక్ష్యంగా దళితులపై వివక్ష చూపుతుందని రాజీవ్ యువ వికాస్ పేరుతో యువకులు చాలామంది దరఖాస్తు చేసుకున్నప్పటికీ రుణాలు ఇవ్వడంలో పూర్తి నిరక్ష్యం గా వ్యవహరిస్తుందని తక్షణమే దరఖాస్తు చేసుకున్న అందరికీ రుణాలు తక్షణమే మంజూరు చేయాలని బిజెపి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు బత్తుల లక్ష్మీనారాయణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనేకమంది షెడ్యూల్ కులాల యువతకు ఉపాధి కల్పించే ఎస్సీ సబ్సిడీ రుణాలను ప్రతి ఏటా మంజూరు చేయాల్సి ఉండగా ఇంతవరకు మంజూరు చేయక పోవడం తో కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎస్సీల పట్ల ఎంత ప్రేమ ఉందో అర్థం అవుతుందన్నారు. ఎంతో మంది ఉపాధి పొందేందుకై ఎస్సీ సబ్సిడీ రుణాలకే ఎదురుచూస్తున్నారని, ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి తక్షణమే ఎస్సీ సబ్సిడీ రుణాలను విడుదల చేసి ఎస్సీల సంక్షేమానికి పాటుపడాలని లక్ష్మీనారాయణ కోరారు. లేని పక్షంలో రాష్ట్ర ప్రభుత్వం పై పోరాటం చేస్తామని హెచ్చరించారు.

పెట్రోల్ పంపును ప్రారంభించిన ఓడితెల ప్రణవ్

- రిటైర్డ్ డీఎస్పీ రాం నరసిహ్మారెడ్డి

ఇల్లందుకుంట, ప్రభాతవార్త :



కరీంనగర్ జిల్లా ఇల్లందుకుంట మండల కేంద్రంలోని ఇండియన్ ఆయిల్ కంపెనీ లిమిటెడ్ నూతనంగా ఏర్పాటు చేసిన పెట్రోల్ పంపును హుజురాబాద్ నియోజక వర్గ ఇంచార్జి ఓడితల ప్రణవ్, రిటైర్డ్ డీఎస్పీ రాం నరసిహ్మారెడ్డి లు ప్రారంభించారు.ఈ సందర్భంగా పెట్రోల్ పంపు ప్రొప్రైటర్ దార సదానందం వారిని శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన పెట్రోల్, డీజిల్ అందించాల న్నారు. వాహనదారులు పెట్రోల్ డీజిల్ కోసం జమ్మికుంట మండల కేంద్రానికి తరలివెళ్లవల్సి న అవసరం ఉంటుందని అందుకు గాను వాహన దారుల సౌకర్యార్థం ఇక్కడ పెట్రోల్ పంపు ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్ది కుమార్, దేశినీ కోటి , సారంగపాణి, సుంకరి రమేష్, ఇల్లందకుంట ఆలయ చైర్మెన్ ఇంగిలే రామారావు లతో పలువురు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టి వేత..కేసు నమోదు

వీణవంక , ప్రభాత వార్త:



వీణవంక మండలము కొండపాక మానేరు వాగు నుండి గత కొద్ది రోజుల నుండి అదే గ్రామానికి చెందిన ఇసుక ట్రాక్టర్ యజమానులు ఎలాంటి అనుమతులు రవాణా కొనసాగిస్తు న్నారు.అందులో భాగంగా శనివారం రోజు అదే గ్రామానికి చెందిన మూడు ట్రాక్టర్ల లో అక్రమం గా రామకృష్ణాపూర్ మీదుగా వీణవంకకు తరలిస్తుండగా సమాచారమందు కొన్న బ్లూకోట్ ట్రాక్టర్లను పట్టుకునేందుకు వెళ్లగా, ముందస్తుగా ట్రాక్టర్ల పైలెట్ ద్వారా సమ్మచారమందుకొన్న ఇసుక ట్రాక్టర్ లు పోతిరెడ్డిపల్లి వైపు వెళ్తుండగా ఒక ట్రాక్టర్ ను పట్టుకోగా, గమనించిన మిగతా ట్రాక్టర్ల డ్రైవర్ల ఇసుకను రోడ్ల పై అన్లోడ్ చేసి పరుగెత్తారు. పట్టుకొన్న ట్రాక్టర్,డ్రైవర్ పై కేసు నమోదు చేసినట్లు స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఆదివారం తెలిపారు.

బాలవికాస ఆధ్వర్యంలో రామన్నపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:



వైద్య చికిత్స కోసం ఆస్పత్రులకు వెళ్లలేక ఇబ్బందులు పడుతున్న సామాన్య ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలు ఎంతగానో ఉపయోగపడతాయని జమ్మికుంట మండలం మూడో వార్డు కౌన్సిలర్ కొలకాని రాజకుమారి-రాజు అన్నారు.బాలవికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రామన్నపల్లి గ్రామంలోని భూలక్ష్మి గద్దె ఆవరణలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. హనుమకొండ శ్రీ లక్ష్మీనరసింహ, లుమినస్ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో గైనకాలజిస్టులు డాక్టర్ శ్రీనిజ, డాక్టర్ సంకీర్తన మాట్లాడుతూ ప్రతి ఆరు నెలలకు ఒకసారి తప్పనిసరిగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రస్తుత సీజన్‌లో వచ్చే వివిధ రకాల వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని కోరారు.పేద, సామాన్య ప్రజలకు ఉపయోగపడే విధంగా బాలవికాస సంస్థ ఆధ్వర్యంలో భవిష్యత్తులో కూడా మరిన్ని ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించాలని కౌన్సిలర్ కొలకాని రాజకుమారి-రాజు కోరారు.ఈ కార్యక్రమంలో బాలవికాస సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన, కోఆర్డినేటర్లు సుమలత, స్వాతి, ఆసియా హాస్పిటల్స్ పీఆర్వోలు సంపత్ రెడ్డి, భిక్షపతి, రాజేష్, సిబ్బంది భారతి, కృష్ణవేణి, గ్రామస్తులు బోనగిరి ప్రణీత్, పర్వత సుమన్, తురాయి తిరుపతి తదితరులతో పాటు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఉచిత ఆరోగ్య శిబిరం...

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:

పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాల విద్యార్థులు ఆదివారం కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. పాఠశాల సైన్స్ హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో, నర్సింగ్ ఆఫీసర్ పర్యవేక్షణలో జరిగిన ఈ శిబిరంలో విద్యార్థులు స్టేడియానికి వచ్చిన వాకర్స్, క్రీడాకారులకు బీపీ, షుగర్,తదితర ప్రాథమిక ఆరోగ్య పరీక్షలను ఉచితంగా నిర్వహించి, ఆరోగ్యకరమైన జీవనశైలిపై అవగాహన కల్పించారు. విద్యార్థుల్లో సేవా దృక్పథాన్ని, సామాజిక బాధ్యతను పెంపొందించడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ప్రసాద్ రావు పేర్కొన్నారు.



నేడు మల్యాల లో ప్రజావాణి కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలి

మల్యాల, ప్రభాతవార్త:

స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేందుకుగాను ప్రభుత్వం ఇకపై మండల స్థాయిలో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని చేపట్టాలని నిర్ణయించింది, మండల ప్రజావాణికి ఎంపీడీవో నోడల్ అధికారిగా బాధ్యతలు నిర్వహిస్తారు, ఈ మేరకు సోమవారం మల్యాల మండల పరిషత్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు, ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరిగే కార్యక్రమంలో ఆర్జీదారుల దరఖాస్తు లను ప్రత్యేక పోర్టల్ లో నమోదు చేసి రసీదు అందజేస్తారు, కార్యక్రమానికి వివిధ శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొంటారు, కాగా, సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రజావాణి నోడల్ అధికారి, ఎంపిడిఓ స్వాతి కోరారు.

గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తుల రిమాండ్

జమ్మికుంట/ హుజురాబాద్, ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఎఫ్‌సిఐ గోదాంల సమీపంలో 230 గ్రాముల గంజాయి విక్రయిస్తుండగా ఇద్దరు వ్యక్తులను పక్కా సమాచారంతో అరెస్టు చేసినట్లు జమ్మికుంట పట్టణ సిఐ ఎస్ రామకృష్ణగౌడ్ ఆదివారం సాయంత్రం విలేకరుల సమావేశంలో వెల్లడించారు.అరెస్టు అయిన వారిలో నాగిరెడ్డి హరిప్రసాద్, హైద్రాబాద్ కెపిహెచ్‌బి కి చెందిన వ్యక్తి కాగా, మరో వ్యక్తి దుర్గం కార్తిక్ మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన వ్యక్తి అని సిఐ తెలిపారు.ఈ ఇద్దరు వ్యక్తులు గంజాయి సేవించే అలవాటుకు గురై సులభంగా ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో మహారాష్ట్ర లోని నాగాపూర్ ప్రాంతానికి వెళ్లి అక్కడ గుర్తు తెలియని వ్యక్తి వద్ద నుండి గంజాయి కొనుగోలు చేసి 15వ తేది రాత్రి రైలుబండిలో జమ్మికుంటలో దిగి, విక్రయించేందుకు యత్నిస్తుండగా పక్కా సమాచారంతో అరెస్టు చేసినట్లు సిఐ రామకృష్ణగౌడ్ వెల్లడించారు. పట్టుబడ్డ గంజాయి విలువ 11,400 రూపాయలు ఉండగా, వారి వద్ద రెండు సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.విలేకరుల సమావేశంలో జమ్మికుంట ఎస్సై జె రవి, హుజురాబాద్ ఎస్సై కె రవి,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు నాన్న జ్ఞాపకార్థం ఎల్ ఈ డి టీవీ అందజేత

అనంత పల్లి మాజీ ఎంపీటీసీ వంగపల్లి రాజిరెడ్డి

బోయిన్ పల్లి ప్రభాత వార్త



బోయిన్ పల్లి మండలం లోని అనంతపల్లి గ్రామంలో మాజీ ఎంపీటీసీ వంగపల్లి రాజి రెడ్డి వారి నాన్న వంగపల్లి కేశవ రెడ్డి జ్ఞాపకార్థం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ పాఠశాల లోని విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందని ఎల్ఈడి టీవీని అందజేశారు. మాజీ ఎంపిటిసి వంగపల్లి రాజిరెడ్డి సేవాభావం దాతృత్వం అభినందనీయం అని పలువురు హర్షం వ్యక్తం చేశారు.

అభివృద్ధి. సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం పెద్దపీట

– ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

చందుర్తి ,ఆగస్టు 16, ప్రభాతవార్త :





అభివృద్ధి సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనలో భాగంగా పేదల సంక్షేమంతో పాటు రాష్ట్ర అభివృద్ధికి సమాన ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతోందని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండలంలో ఆశీరెడ్డిపల్లి గ్రామంలో 20 లక్షలతో నిర్మిస్తున్న నూతన గ్రామ పంచాయతీ భవనానికి ఆదివారం విప్ భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలను ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యం పంపిణీ వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. పేదలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డుల పంపిణీకి శ్రీకారం చుట్టామని, రాజన్న సిరిసిల్ల జిల్లాలో సుమారు 24 వేల కొత్త కుటుంబాలకు రేషన్ కార్డులు అందించామని ఆది శ్రీనివాస్ తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం సుమారు 1.96 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయని చెప్పారు. రేషన్ కార్డును కేవలం సరుకుల కోసం కాకుండా పేద కుటుంబాలకు ఒక ముఖ్యమైన గుర్తింపు కార్డుగా ప్రభుత్వం అందిస్తోంద న్నారు.పేదలు కూడా సంపన్నులతో సమానంగా నాణ్యమైన సన్నబియ్యం తినాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ చేస్తోందని తెలిపారు. పేదల సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఒక్కో కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నామని చెప్పారు. దేశంలో పేదల ఇళ్ల నిర్మాణానికి ఇంత పెద్ద మొత్తంలో సాయం అందిస్తున్న రాష్ట్రాల్లో తెలంగాణ ముందంజలో ఉందన్నారు.

ఆరు గ్యారంటీల్లో ఇప్పటికే ఐదు గ్యారంటీలను అమలు చేశామని, రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసినట్లు తెలిపారు. అర్హులైన వితంతువులు, ఒంటరి మహిళలు, వివిధ దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి పెన్షన్లు అందించే ప్రక్రియను కూడా ప్రభుత్వం చేపడుతోందన్నారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు క్లిష్టంగా ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం వెనుకడుగు వేయడం లేదని అన్నారు. గత పాలనలో రాష్ట్రంపై భారీగా అప్పుల భారం పడిందని, ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని చెప్పారు. తన రాజకీయ ప్రస్థానంతో ఆశిరెడ్డిపల్లెకు విడదీయరాని అనుబంధం ఉందని తెలిపారు. 1995లో కొచ్చేరు చెరువుకు గండి పడిన తర్వాత, తాను జెడ్పీటీసీగా ఉన్న సమయంలో 1996లో పాదయాత్ర చేసి చెరువు మరమ్మతులకు రూ.45 లక్షలు మంజూరు చేయించేందుకు కృషి చేసినట్లు గుర్తు చేశారు.

ప్రస్తుతం కొచ్చేరు చెరువులోకి నీటిని తీసుకురావడానికి కాలువ నిర్మాణం కోసం చర్యలు చేపడుతున్నామని తెలిపారు. కాలువ కోసం భూమి కోల్పోయే రైతులకు ప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.ఎర్రచెరువు, పటేల్ చెరువు, కొచ్చేరు చెరువుల్లో నీరు నిల్వ ఉండేలా చర్యలు చేపడితే మండలంలోని సుమారు 18 గ్రామాల్లో భూగర్భ జలాలు పెరిగే అవకాశం ఉంటుందని అన్నారు.వేములవాడ నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఆది శ్రీనివాస్ తెలిపారు. వేములవాడ మూడో వంతెన నిర్మాణం, రోడ్ల విస్తరణ పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. రాజన్న ఆలయ అభివృద్ధికి భారీగా నిధులు కేటాయించడం తనకు లభించిన అరుదైన అవకాశంగా భావిస్తున్నానన్నారు.బాసర నుంచి భద్రాచలం వరకు దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కూడా అందులో భాగమని తెలిపారు. చందుర్తి మండలానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు కావడం గర్వకారణమన్నారు. తాను నాలుగు సార్లు ఎన్నికల్లో ఓడిపోయినా ప్రజల మధ్యే ఉంటూ ఐదోసారి ఎమ్మెల్యేగా గెలిచే అవకాశం పొందానని గుర్తు చేశారు. వేములవాడ నియోజకవర్గ ప్రజలకు నా ఎమ్మెల్యే పదవిని అంకితం చేశాను. ప్రజల సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే నా లక్ష్యం అని విప్ స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొజ్జ మల్లేశం, రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి, ఆత్మ కమిటీ చైర్మన్ మస్కు ముకుందరెడ్డి, నాయకులు నాగం కుమార్, పొద్దుపొడుపు లింగారెడ్డి, చింతపంటి రామస్వామి,అంచే రాంరెడ్డి, కటకం మల్లేశం, దూది శ్రీనివాసరెడ్డి, నల్మసు భూమిరెడ్డి,బాబు,దేవ స్వామి, రాజయ్య, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కదలనంటున్న కార్యదర్శులు : బదిలీలైన రీలివ్ కానీ వైనం

– కుర్చీని పట్టుకుని పాకులాడుతున్న సెక్రటరీలు

– బదిలీని నిలిపివేయాలంటూ ఓ కార్యదర్శి కలెక్టర్‌కు విన్నపం

– ఉన్నతాధికారుల ఆదేశాలను భేఖాతరు

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

గ్రామపంచాయతీ కార్యదర్శులు బదిలీలైనప్పటికీ వెళ్లిపోకుండా బిష్మించుకు కూర్చుంటున్నారు. ఉన్నతాధికారులు కార్యదర్శులను మరోచోటికి బదిలీ చేసినప్పటికీ వెళ్లకుండా పనిచేస్తున్న చోటే ఉంటామంటూ పట్టుబడుతున్నారు. బదిలీలను నిలిపివేయాలని పలువురు అధికార పార్టీల నేతల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. బదిలీ చేసేందుకు ఇచ్చిన ఉత్తర్వులు వెలువడి వారం రోజులు గడిచిన రిలీవ్ కాకపోవడంపై మండలంలో చర్చనీయాంశంగా మారింది. కోనరావుపేట మండలంలో 28 గ్రామపంచాయతీలు ఉండగా బదిలీల ప్రక్రియలో భాగంగా ఇటీవల 11మంది కార్యదర్శులను బదిలీ చేస్తున్నట్లు జిల్లా పంచాయతీ అధికారి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ క్రమంలో మరిమడ్ల గ్రామపంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వర్తించిన విజయ్ బదిలీపై వెళ్లగా, వట్టిమల్ల గొల్లపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి వేణుకు అదనపు బాధ్యతలు అప్పగించారు. దీంతో సదరు కార్యదర్శి ఇప్పటికే దూర భారం ఎక్కువ అవుతుందని అదనపు బాధ్యతలు తీసివేయాలంటూ జిల్లా కలెక్టర్ గరిమా అగ్రవాల్‌కు మొరపెట్టుకున్నారు. విషయం తెలిసిన ఎంపీడీవో మరిమడ్లకే పూర్తి బాధ్యతలు అప్పగిస్తూ ఆదేశాలు జారీ చేశారు. అప్పటినుండి మరిమడ్ల బాధ్యతలు తీసుకోవడంలో మీనమేషాలు లెక్కిస్తున్నారు. అదే విధంగా నిమ్మపల్లి కార్యదర్శి లక్ష్మిని ధర్మారం గ్రామానికి బదిలీ చేయగా, సుద్దాల కార్యదర్శి అభిలాష్‌ని నిమ్మపల్లి కార్యదర్శిగా బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. అయితే సుద్దాల,



నిమ్మపల్లి కార్యదర్శులు రిలీవ్ కాకపోవడంతో ఎక్కడివారు అక్కడే విధులు నిర్వహిస్తున్నారు. అయితే నిమ్మపల్లి కార్యదర్శి లక్ష్మిని తొలగించాలని స్థానిక ప్రజలు ఎంపీడీవోకు ఫిర్యాదు చేశారు. అయిన కూడా ఆ కార్యదర్శి అక్కడి నుండి రిలీవ్ కాకపోవడంతో గ్రామస్తులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఉన్నతాధికారులు 11మంది బదిలీ చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ వారి ఆదేశాలను భేఖాతరు చేస్తూ ఉన్నచోటనే పనిచేసేందుకు పైరవీలను ముమ్మరం చేస్తున్నట్లు సమాచారం. ఒకేచోట ఏళ్లుగా పనిచేసిన అనుభవంతో పాటు కలిసొచ్చిన పంచాయతీలు కావడంతో అక్కడి నుండి కదలేమని కార్యదర్శులు స్థానికులతో చెప్పుతున్నట్లు తెలుస్తుంది. ఏది ఏమైనా పంచాయతీ కార్యదర్శి బదిలీలు అయినప్పటికీ వారం రోజులుగా వెళ్లకపోవడంపై రాజకీయ జోక్యమా లేక ఉన్నతాధికారుల ఆదేశాల భేఖాతరనే కోణంలో మండలంలో జోరుగు చర్చ సాగుతోంది. ఈ విషయమై వివరణ కోరేందుకు మండల పంచాయతీ అధికారి అరిఫ్‌ను ఫోన్‌లో వివరణ కోరేందుకు ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు.

వేములవాడ వార్త

బోయినపల్లి సెక్షన్‌లో విశిష్ట సేవలకు ఉత్తమ ఉద్యోగి అవార్డు

బోయిన్‌పల్లి, ప్రభాతవార్త:



బోయినపల్లి విద్యుత్ పంపిణీ సెక్షన్‌లో విధి నిర్వహణలో ప్రతిభ, అంకితభావం, వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడంలో కనబరిచిన విశిష్ట పనితీరుకు గాను టి జి ఎన్‌పిడిసిఎల్ సిఎం డి కె. వరుణ్ రెడ్డి.చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగి అవార్డు అందుకున్న జీ.ప్రశాంత్ అసిస్టెంట్ ఇంజనీర్ కార్పొరేట్ ఆఫీస్ వరంగల్ లో అందజేశారు. బోయిన పల్లి సెక్షన్ పరిధిలో విద్యుత్ సరఫరాను నిరంతరాయంగా కొనసాగిం చేందుకు, విద్యుత్ అంతరాయాలను త్వరితగతిన పరిష్కరించేందుకు, వినియోగదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు చేసిన కృషిని గుర్తించి ఈ అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా అవార్డు అందుకున్నందుకు నా సేవలను గుర్తించి అవార్డుతో సత్కరించిన టీ జీ కె. వరుణ్ రెడి కి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా సంస్థకు మరింత సమర్థవంతంగా సేవలందిస్తూ,వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

పంట చేన్లలో చెట్ల కొమ్మలు

చందుర్తి, ప్రభాతవార్త:



చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామ శివారులోని వేములవాడ కోరుట్ల ప్రధాన రహదారి ప్రక్కన నూతనంగా ఏర్పాటు చేస్తున్న విద్యుత్ లైన్ కోసం చెట్లను నరికి పంట పొలాల్లో వేశారని రైతులు ఆరోపిస్తున్నారు. చెట్ల కొమ్మలను పంట పొలాల్లో నరికి వేయడంతో, సంబంధిత విద్యుత్ పనుల కాంట్రాక్టర్ ను పంట పొలాల్లో ఎందుకు కొమ్మలు వేస్తున్నారని రైతులు అడిగితే ఎక్కడ చెప్పుకుంటారో చెప్పుకోండని, ఇష్టం వచ్చినట్లుగా, మాట్లాడడం, వ్యవహార తీరు చాలా అభ్యంతరకరంగా ఉందని రైతులు వాపోయారు. చెట్ల కొమ్మలను తొలగిస్తామని కూడా బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్నారన్నారు. అధికారులు చర్య తీసుకొని రైతులకు నష్టపరిహారం అందించాలని కోరుతున్నారు.

బీసీ ఆత్మగౌరవ భవనాలను నిర్మించాలి

బోయిన్ పల్లి ప్రభాత వార్త :

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బిసి ఆత్మగౌరవ భవనాలను నిర్మించాలని బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి అతికం రాజశేఖర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అత్యధిక స్థాయిలో ఉన్న బీసీలకు రాష్ట్ర ప్రభుత్వం సముచితమైన న్యాయం చేయాలని తెలిపారు. బీసీ ప్రత్యేక ఆత్మ గౌరవ భవనాలను నిర్మించి బిసి యువతకు చేయూతను అందించే విధంగా బీసీ ప్రత్యేక రుణాలను మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బీసీ రాజ్యాధికార సంస్థ నాయకులు పాల్గొన్నారు.

రామగుండంలో ఈ నెల 19న పర్యటన

ఏర్పాట్లను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు
సభాస్థలి, రహదారులపై ప్రత్యేక దృష్టి
విజయవంతం చేసేందుకు సమన్వయంతో చర్యలు

గోదావరిఖని, ప్రభాతవార్త:

రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ఆధ్వర్యంలో ఈ నెల 19న రామగుండంలో జరగనున్న మంత్రుల పర్యటనకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇందులో భాగంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఠాకూర్ అయోధ్యసింగ్, నగర మేయర్ మహంకాళి స్వామి, కార్పొరేటర్లు ముస్తఫా, ఈసంపెల్లి అంజుల్, గట్ల రమేష్, సిరిశెట్టి సతీష్, వడ్లూరి రవి, మాజీ కార్పొరేటర్ కన్నూరి సతీష్ తదితరులు పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు. పర్యటనకు వచ్చే మంత్రులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని నాయకులు సూచించారు. సభా ప్రాంగణం, రహదారులు, పార్కింగ్ ప్రాంతాలు, ప్రజలు కూర్చునే ప్రదేశాలను పరిశీలించి అవసరమైన చర్యలపై చర్చించారు.



పర్యటనకు పెద్ద సంఖ్యలో ప్రజలు, పార్టీ శ్రేణులు హాజరయ్యే అవకాశం ఉన్నందున ట్రాఫిక్, భద్రత, తాగునీరు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని నిర్ణయించారు. ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ ఆధ్వర్యంలో మంత్రుల పర్యటనను విజయవంతం చేసేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తున్నారని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జూలపల్లి లో 7వ వార్డు సభ్యురాలు రామమ్మకు ఘన సన్మానం

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి గ్రామంలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో 7వ వార్డు సభ్యురాలు మానుమండ్ల రామమ్మను ఘనంగా సన్మానించారు. అంబేద్కర్ సంఘం అధ్యక్షులు నెరువట్ల ఆనంద్ ఆధ్వర్యంలో రామమ్మకు శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘం అధ్యక్షులు నెరువట్ల ఆనంద్ మాట్లాడుతూ.. మానుమండ్ల రామమ్మ గ్రామపంచాయతీ కార్మికురాలిగా పనిచేసి, అదే గ్రామపంచాయతీలో 7వ వార్డు జనరల్ మహిళ స్థానంలో పోటీ చేసి ఎన్నిక కావడం పట్ల దళిత సంఘాల తరఫున సంతోషం వ్యక్తం చేశారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం కల్పించిన హక్కుల ఫలితంగానే మహిళలు, దళితులు రాజకీయంగా ఎదిగి ప్రజాసేవలో భాగస్వాములు అవుతున్నారని అన్నారు. 7వ వార్డులో గుడ్ మార్నింగ్ కార్యక్రమం ద్వారా ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను తెలుసు కుంటూ, గ్రామపంచాయతీ పాలకవర్గం సహకారంతో వార్డును అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తూ రామమ్మ సేవలందిస్తున్నారని తెలి పారు. ఆమె ప్రజాసేవను గుర్తించి అంబేద్కర్ సంఘం నాయకులు సన్మానించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నెరువట్ల దుర్గయ్య, మానుమండ్ల మల్లేశం, ఎదుల్ల మల్లేశం, మానుమండ్ల దుర్గయ్య, నెరువట్ల కిష్టయ్య, మానుమండ్ల భూమయ్య, నెరువట్ల రాజు, బెజ్జంకి సతీష్, ఇరుగురాళ్ల ప్రభాకర్, అవునూరి కుమార్, మానుమండ్ల రాజయ్య, మానుమండ్ల తిరుపతి, మానుమండ్ల వేణు పాల్గొన్నారు.

విద్యుత్ వినియోగదారుల సమస్యలకు సత్వర పరిష్కారం

ప్రతి సోమవారం టీజీ ఎన్పీడీసీఎల్‌లో విద్యుత్ ప్రజావాణి



జగిత్యాల టౌన్,ప్రభ వార్త విద్యుత్ వినియోగదారులకు మరింత చేరువగా ఉంటూ, వారి సమస్యలు, ఫిర్యాదులను నేరుగా స్వీకరించి సకాలంలో పరిష్కరించేందుకు టీజీ ఎన్పీడీసీఎల్ ఆధ్వర్యంలో ప్రతి సోమవారం విద్యుత్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జగిత్యాల సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ బి. సుదర్శనం తెలిపారు. వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడమే సంస్థ ప్రధాన లక్ష్యమని, ఇందులో భాగంగా టీజీ ఎన్పీడీసీఎల్ పరిధిలోని సర్కిళ్లలోని సర్కిల్ కార్యాలయాలు, డివిజన్ కార్యాలయాలు, ఈఆర్వోలు, సబ్ డివిజన్ కార్యాలయాలు, సెక్షన్ కార్యాలయాల్లో విద్యుత్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎస్ఈ తెలిపారు. ప్రతి సోమవారం ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంట వరకు డివిజన్ కార్యాలయాలు, ఈఆర్వోలు, సబ్ డివిజన్ కార్యాలయాలు, సెక్షన్ కార్యాలయాల్లో వినియోగదారులు తమ ఫిర్యాదులను నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. అదే రోజు మధ్యాహ్నం 3:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు సర్కిల్ కార్యాలయాల్లో విద్యుత్ ప్రజావాణి నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. విద్యుత్ ప్రజావాణి ద్వారా అందిన ప్రతి ఫిర్యాదును నమోదు చేసి, సంబంధిత అధికారులకు అప్పగించి, నిర్ణీత సమయంలో పరిష్కరించేలా ప్రత్యేక పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఫిర్యాదుల పరిష్కార పురోగతిపై క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహిస్తూ, వినియోగదారుల సమస్యలు పెండింగ్‌లో ఉండకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు వినతిపత్రం అందించిన కౌన్సిలర్ సిరికొండ వరలక్ష్మిశ్రీనివాస్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల పట్టణంలోని 13వ వార్డులో వివిధ కుల సంఘాల భవనాల నిర్మాణం, ఆధ్యాత్మిక క్షేత్రాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతూ వార్డు కౌన్సిలర్ సిరికొండ వరలక్ష్మి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కు వినతిపత్రం సమర్పించారు. వార్డు పరిధిలోని యాదవ సంఘం భవనం, ఎస్.సి. సంఘం భవనాల నిర్మాణంతో పాటు గంగపుత్ర లక్ష్మీనరసింహ స్వామి దేవస్థాన ప్రాంగణంలో అవసరమైన మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి పనులకు తగిన నిధులు మంజూరు చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యేను కోరారు. ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ వినతిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్, సదరు భవనాల నిర్మాణాలు, ఆలయ అభివృద్ధి పనుల ప్రక్రియను వీలైనంత త్వరగా ముందుకు తీసుకెళ్లేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

బాధిత రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

ప్రభాత వార్త కోనరావుపేట కోనరావుపేట మండలంలో వడగండ్ల వానతో పంటలు నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని బీజేపీ కోనరావుపేట మండల శాఖ అధ్యక్షుడు మిర్యాల్ కార్ బాలాజీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ.. గతంలో వడగండ్ల వాన కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోయారని, ప్రభుత్వం నష్టపరిహారం అందిస్తామని హామీ ఇచ్చి అధికారులతో పంట నష్టం సర్వే చేయించిందన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు నష్టపోయిన ప్రాంతాలను సందర్శించినప్పటికీ ఇప్పటివరకు బాధిత రైతులకు ఒక్క రూపాయి కూడా పరిహారం అందలేదని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వడగండ్ల వాన బాధిత రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. పరిహారం చెల్లించకపోతే రైతులతో కలిసి బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో అజ్మీర తండా సర్పంచ్ అజ్మీర జయరాం, మండల ఉపాధ్యక్షులు చింతల పరుశరాములు, చీకటి మధు, బూత్ అధ్యక్షులు ధూర్ల శంకర్, పొన్నం మహేష్, చౌటపల్లి వెంకన్న, పిల్లి వెంకటేష్, దుండిగల బాలరాజ్, మల్లెబోయిన విజయ్, డాక్టర్ మల్లయ్య, మోతుకు భాను, కస్తూరి సంజీవరెడ్డి, చక్రాల పరుశురాములు, అజ్మీర కళ్యాణ్, లొడియా తిరుపతి, లకవత్ శ్రీహరి, లకవత్ దేవేందర్‌తో పాటు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మంథని వార్త



ఆదివారహ స్వామిని దర్శించుకున్న మున్సిపల్ చైర్మన్

రామగిరి ప్రభాతవార్త:



కమాన్ పూర్ మండల కేంద్రంలోని సుప్రసిద్ధ శ్రీ ఆది వరహాల స్వామిని మంథని మున్సిపల్ చైర్మన్ పోడ్నాల శ్రీనివాస్ దంపతులు ఆదివారం దర్శించుకున్నారు. శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని స్వామి వారికి చైర్మన్ పోడ్నాల శ్రీనివాస్ దంపతులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఆయనకు ఆలయ పూజారులు అర్చన మరియు అభిషేకం చేయించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ చైర్మన్ ముస్త్యాల దామోదర్ మరియు పాలకవర్గం చైర్మన్ శ్రీనివాస్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం స్వామి వారి చిత్రపటం అందజేశారు. అలాగే శ్రీ ఆది వరహస్వామి ఆలయ చైర్మన్ ముస్త్యాల దామోదర్ తోపాటు పాలకవర్గాన్ని మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ బూస శ్రీనివాస్, సదయ్య తోపాటు పలువురు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలం జిల్లెల్లపల్లె సర్పంచ్ గడ్డం రాజేశం ముదిరాజ్ కుమారుడు గడ్డం సంతోష్ ముదిరాజ్ శ్రావ్యల వివాహం ధర్మారంలోని మహేశ్వర ఫంక్షన్ హాల్ ఆదివారం జరిగింది. ఈ వివాహ వేడుకల్లో ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. మంత్రి వెంట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం ముదిరాజ్, ముత్తారం మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు బియ్యని శివకుమార్ ముదిరాజ్, ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ సర్పంచ్‌లు, నాయకులున్నారు.

కేంద్రీయ విద్యాలయం లో ప్రవేశాలలో ఆన్లైన్ లాటరీ తేదీలు సవరణ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: పరిపాలనాపరమైన కారణాల వల్ల జగిత్యాల జిల్లా కేంద్రీయ విద్యాలయం చెల్గల్ లో ప్రవేశాల కోసం నిర్వహించాల్సిన ఆన్లైన్ లాటరీ తేదీలను సవరించినట్లు కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. బాలవాటిక 1, 2, 3 తరగతులలో ప్రవేశాల కోసం ఈ నెల 26వ తేదీన ఉదయం 11 గంటల నుండి లాటరీ ప్రక్రియను చేపట్టనున్నారు. అలాగే 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు గల ఖాళీల భర్తీకి ఈ నెల 27వ తేదీన ఉదయం 11 గంటల నుండి లాటరీ నిర్వహిస్తామని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు అందరూ ఈ సవరించిన షెడ్యూల్ను గమనించి, నిర్దేశిత సమయంలో హాజరై సహకరించాల్సిందిగా కోరడమైనది.

రెండు గ్రామ పంచాయతీల పరిధిలో పట్టపగలు రెండు దొంగతనాలు

నిద్రమత్తులో హుజురాబాద్ పోలీసులు
విలేజ్ పోలీస్ ఆఫీసర్ల నిఘా కరువు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:



కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చెల్పూర్, శాలపల్లి ఇందిరానగర్ గ్రామపంచాయతీలలో వ్యవసాయ పనులకు వెళ్లిన రైతుల ఇండ్లలో పట్టపగలు రెండు ఇండ్ల తాళాలు పగలగొట్టి బంగారం, వెండి, నగదు మొత్తాలను దొంగలు ఎత్తుకెళ్లారు. ఆదివారం పొద్దుపోయాక హుజురాబాద్ పోలీసులు, కరీంనగర్ కు చెందిన క్లూస్ టీం అధికారులు రాత్రి 8:30 గంటల ప్రాంతంలో దొంగతనం చేసిన దొంగల వేలి ముద్రల కార్యక్రమాన్ని చేపట్టారు. పూర్తి వివరాలలోకి వెళితే... మేజర్ గ్రామపంచాయతీ చెల్పూర్ పరిధిలోని తోకలపల్లి కి చెందిన సోమసాని నారాయణ, ఆయన కుటుంబ సభ్యులు ఇండ్లకు తాళం వేసి ఉదయం వ్యవసాయ పనులకు వెళ్లారు. మిట్టమధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో గుర్తు తెలియని దుండగులు ఇంటి తాళాలు పగలగొట్టి రెండు తులాల బంగారం, 70 తులాల వెండి, 30 వేల రూపాయల నగదు దుండగులు ఎత్తుకెళ్లారు. వ్యవసాయ పనులకు వెళ్లి వచ్చిన నారాయణ కుటుంబ సభ్యులు ఇంటి తాళాలు పగలగొట్టి ఉండడంతో ఒక్కసారిగా అవ్వక్కయ్యారు. జరిగిన సంఘటనను ఇరుగుపొరుగు వారికి, గ్రామ పెద్దలకు తెలియపరచి హుజురాబాద్ పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించారు. ఇదిలా ఉండగా.. ఈ గ్రామ సమీపాన ఉన్న శాలపల్లి ఇందిరానగర్ గ్రామంలో ఇదే రోజున ఆదివారం మధ్యాహ్నం గుర్తు తెలియని దుండగులు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ వేల్పుల సీనయ్య అల్లుడు కుమార్ ఇంటి తాళాలు పగలగొట్టి 20 వేల రూపాయల నగదు, కొద్ది మొత్తంలో బంగారాన్ని దుండగులు ఎత్తుకెళ్లినట్లు హుజురాబాద్ పోలీసులకు సమాచారం అందించారు. హుజురాబాద్ పోలీసులు ఆలస్యంగా కేసును స్వీకరించినప్పటికీ శాస్త్రీయ కోణంలో క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ ను రంగంలోకి దించి సమగ్ర విచారణకు దర్యాప్తు చేపట్టారు.

పోలీసుల పెట్రోలింగ్ నిల్...

హుజురాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అనేక గ్రామాలలో పోలీసులు పెట్రోలింగ్ ఈ మధ్యకాలంలో పూర్తిగా కనుమరుగు అయిపోయిందని పలు గ్రామాల ప్రజలు బాహాటంగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చెల్పూర్, శాలపల్లి ఇందిరానగర్ గ్రామాలకు చెందిన సంబంధిత విలేజ్ పోలీస్ ఆఫీసర్ గ్రామాల వైపు కన్నెత్తి చూడడం లేదని రెండు గ్రామాల ప్రజలు బాహాటంగా అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పోలీసు ఉన్నతాధికారులు హుజురాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో పగలు, రాత్రి వేళల్లో పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, దొంగతనానికి పాల్పడిన వారిని గుర్తించి చట్టపరంగా శిక్షించాలని రెండు గ్రామాల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

రోడ్డుపై పార్కింగ్... ట్రాఫిక్ జామ్...

పార్కింగ్ లేకుండా దుకాణాలు
రోడ్ల పైననే బండ్ల పార్కింగ్
ఇబ్బందులు పడుతున్న వాహనదారులు
నియంత్రణకు చర్యలు శూన్యం

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త : పట్టణంలో దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలంటే పార్కింగ్ తప్పనిసరి. ఆ దుకాణానికి వాహనాలపై వచ్చే వినియోగదారులు దుకాణ యాజమాన్యం ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలంలో వాహనాలను నిలుపుకోవాల్సి ఉంటుంది. ముఖ్యంగా ప్రధాన రహదారుల వెంట ఉన్న దుకాణాలు, వాణిజ్య సముదాయాల వద్ద ప్రత్యేక పార్కింగ్ సదుపాయం లేకపోవడంతో వినియోగదారులు తమ వాహనాలను రోడ్డుపైనే నిలిపివేస్తున్నారు. తరచూ ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడుతున్నాయి.

పార్కింగ్ లేకుండా దుకాణాలు

చాలా వాణిజ్య ప్రాంతాల్లో దుకాణాల ముందు వాహనాలు నిలిపేందుకు ప్రత్యేక స్థలం లేకపోవడం సమస్యకు ప్రధాన కారణంగా కనిపిస్తోంది. దుకాణానికి వచ్చిన ద్విచక్ర వాహనాలు, కార్లు రహదారి పక్కనే వరుసగా నిలిచిపోతుండటంతో వాహనాల రాకపోకలకు ఇబ్బంది ఏర్పడుతోంది. రద్దీ సమయాల్లో పరిస్థితి మరింత తీవ్రమవుతోంది.

రోడ్ల పైననే బండ్ల పార్కింగ్

'చిన్న పని' అంటూ వాహనాలను రోడ్డుపైనే వదిలి దుకాణాల్లోకి వెళ్లడం కూడా సమస్యను పెంచుతోంది. ఫలితంగా చిన్నపాటి అడ్డంకి క్రమంగా పెద్ద ట్రాఫిక్ సమస్యగా మారుతోంది. ఉదయం, సాయంత్రం వేళల్లో రద్దీ



పెరగడంతో పరిస్థితి మరింత ఇబ్బందికరంగా మారుతోంది.

ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

రోడ్డుపై విచ్చలవిడిగా పార్కింగ్ చేయడం కేవలం ట్రాఫిక్ సమస్యకే పరిమితం కాదు. వెనకవైపు ప్రయాణిస్తున్న వాహనదారులు అటువైపుగా వెళ్లాల్సి వచ్చినప్పుడు రోడ్డుపై నిలిచిన వాహనాలు తీవ్ర అడ్డంకిగా మారే ప్రమాదం ఉంది.

నియంత్రణకు చర్యలు శూన్యం

కరీంనగర్ వంటి అభివృద్ధి చెందుతున్న పట్టణాల్లో కూడా సమస్యను ముందుగానే గుర్తించి శాశ్వత పరిష్కారాలపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. క్రమబద్ధమైన పార్కింగ్ ఏర్పాటు చేయకపోవడం సమస్య తీవ్రతకు దారితీస్తుంది. మార్కెట్ ప్రాంతాల్లో పార్కింగ్ స్థలాలను గుర్తించడం, రోడ్డు ఆక్రమణలను తొలగించడం, ఫుట్‌పాత్‌లను పాదచారులకు అందుబాటులోకి తీసుకురావడం, ట్రాఫిక్ నిబంధనలను కఠినంగా అమలు చేయడం ద్వారా సమస్యను కొంతవరకు నియంత్రించవచ్చు. సమస్య పరిష్కారం కోసం మున్సిపల్ అధికారులు గాని, పోలీస్ యంత్రాంగం కానీ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని పట్టణ ప్రజలు వాపోతున్నారు.

నేడు ఎంపీడీవో ఆఫీసులో ప్రజావాణి



గొల్లపల్లి, ఆగస్టు 16 (ప్రభాతవార్త): ప్రజల సమస్యలను స్థానిక స్థాయిలోనే త్వరితగతిన పరిష్కరించేందుకు తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమం ప్రతి సోమవారం గొల్లపల్లి మండల కేంద్రంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రవీందర్ రావు తెలిపారు.నేటి నుండి ప్రారంభించనున్న ప్రజావాణి ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు గొల్లపల్లి మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మండల స్థాయి వివిధ శాఖల అధికారులు హాజరై ప్రజల నుంచి సమస్యలు, వినతులు, ఫిర్యాదులను స్వీకరించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపడతారని తెలిపారు.మండల ప్రజలు తమ సమస్యలు, వినతులు, ఫిర్యాదులను ప్రజావాణి కార్యక్రమంలో సమర్పించి, ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కోరారు.

బతుకమ్మ తెప్ప కు నిధులు మంజూరు చేయాలని చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యంకు వినతిపత్రం అందజేత

బోయిన్ పల్లి ప్రభాత వార్త:

బోయిన్ పల్లి మండలంలోని బూరుగుపల్లి గ్రామంలో బతుకమ్మ తెప్ప కు నిధులు మంజూరు చేయాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కొలుపుల ప్రవీణ్ ఆధ్వర్యంలో చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కు కరీంనగర్ జిల్లా కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బురుగుపల్లి గ్రామంలో బతుకమ్మ తెప్ప లేకపోవడం వల్ల గ్రామంలోని మహిళలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కావున నిధులు మంజూరు చేసి నిర్మాణానికి కృషి చేయాలని తెలిపినట్లు పేర్కొన్నారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు అతి త్వరలో మంజూరు ప్రొసీడింగ్ కాపీ ఇస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ కల్లె పల్లి చంద్రయ్య, 4 వార్డు సభ్యులు అతికం రాజశేఖర్ గౌడ్, గ్రామ కాంగ్రెస్ నాయకులు అతికం చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

ధర్మపురి వార్త

పారిశుద్ధ్య కార్మికుడికి ఆర్థిక చేయూత

గొల్లపల్లి, ఆగస్టు 16 (ప్రభాతవార్త):



మండలంలోని బీబీరాజ్‌పల్లిలో పారిశుద్ధ్య కార్మికుడిగా పనిచేస్తున్న దొనకొండ రాజన్న ఇటీవల అనారోగ్యానికి గురై పక్షవాతం బారిన పడ్డారు. నిరుపేద కుటుంబానికి చెందిన రాజన్న పరిస్థితిని తెలుసుకున్న సామాజిక సేవకుడు ఎడమల భోజేందర్‌రెడ్డి మానవతా దృక్పథంతో స్పందించి చికిత్స కోసం రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని శంకర్రావుపేట గ్రామ సర్పంచ్ గోలి గంగారెడ్డి, ఉప సర్పంచ్ గుర్రం రంజిత్‌రెడ్డి చేతుల మీదుగా రాజన్న కుటుంబ సభ్యులకు అందజేశారు. కష్టకాలంలో ఉన్న నిరుపేద పారిశుద్ధ్య కార్మికుడికి భోజేందర్‌రెడ్డి అండగా నిలవడంపై గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సరసాని మధురెడ్డి, శ్రీరాములపల్లి సర్పంచ్ శోభన్‌గౌడ్, ఉప సర్పంచ్ కవిత రాజేందర్‌రెడ్డి, గుర్రం మల్లారెడ్డి, గోలి రమేష్, దొనకొండ తిరుపతి చారి, దొనకొండ మహేష్, సురేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

నృసింహాలయంలో కలీంనగర్ జిల్లా కలెక్టర్ పూజలు

ధర్మపురి,ప్రభాతవార్త:



ప్రముఖ పుణ్యక్షేత్రమైన ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయాన్ని కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా ఆదివారం తమ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు, మీడ పండితులు దేవాలయంలోని అన్ని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆశీర్వచనం చేశారు. దేవస్థానం సూపరింటెండెంట్ శ్రీనివాస్ స్వామివారి శేషవస్త్రం తో పాటు చిత్రపటాన్ని అందించారు.

ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌ను కలిసిన గంగపుత్ర సంఘం నాయకులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణ 13వ వార్డు కి చెందిన యాదవ సంఘం, గంగపుత్ర సంఘం,సభ్యులు శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ నీ మర్యాదపూర్వకంగా కలిసి సంఘాలకు నిధులు మంజూరు చేయాలని కోరగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కి ధన్యవాదాలు తెలిపారు...వెంట. వార్డు కౌన్సిలర్ సంఘ నాయకులు, పెద్దలు తదితరులు ఉన్నారు..

ప్రమాదాలకు పిలుపు.. గోపాల్ పల్లె మలుపు

- గోపాల్‌పల్లి బ్రిడ్జికి మోక్షం ఎప్పుడు?
- వాహనదారులకు తప్పని తిప్పలు
- పాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణం

ముస్తాబాద్ ప్రభాత వార్త:



ముస్తాబాద్ మండలం గోపాల్‌పల్లి కెనాల్ కాలువ వద్ద సరైన రహదారి, బ్రిడ్జి లేక వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సరైన దారి లేకపోవడంతో కార్లు, ద్విచక్ర వాహనదారులు కాలువలో పడే పరిస్థితి నెలకొంది.గత కొన్ని రోజుల క్రితం కూడా కారు,ద్విచక్ర వాహనదారులకు ప్రమాదం తృటిలో తప్పింది.ఇప్పటికే దాదాపు నాలుగైదు ఘటనలు చోటుచేసుకున్నట్లు స్థానికులు చెబుతున్నారు.ఓ వాహనదారుడు కాలువలో పడిన సమయంలో నీటి ప్రవాహం తక్కువగా ఉండటంతో ప్రాణాపాయం తప్పింది.మరోవైపు నీరు ప్రవహిస్తున్న సమయంలో వాహనం కాలువలో పడితే పరిస్థితి ఎలా ఉంటుందోనని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాహనదారులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని రాకపోకలు సాగించాల్సిన దుస్థితి నెలకొంది.చిన్నపాటి పొరపాటు జరిగినా ప్రాణనష్టం జరిగే ప్రమాదం ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం వ్యక్తం చేస్తున్నారు. చిన్నపాటి రోడ్డు నుండి వెళ్లాలంటే మరో వాహనము నిలుపాల్సిన పరిస్థితి నెలకొంటుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గోపాల్‌పల్లి బ్రిడ్జి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని,బ్రిడ్జినిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి వాహనదారులకు సురక్షితమైన రాకపోకల మార్గం కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.

అధికారులు వెంటనే స్పందించాలి



బ్రిడ్జి నిర్మాణం పూర్తికాకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇప్పటికే పలుమార్లు వాహనదారులు కాలువలో పడే ఘటనలు చోటుచేసుకున్నాయని, అదృష్టవశాత్తూ ప్రాణనష్టం తప్పిందన్నారు.ప్రస్తుతం వాహనదారులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని రాకపోకలు సాగించాల్సిన పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే స్పందించి బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేయడంతో పాటు, అప్పటివరకు ప్రమాదాలు జరగకుండా తాత్కాలిక రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు సమస్యను అత్యవసరంగా పరిష్కరించాలని బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు విజ్ఞప్తి చేశారు.

-బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు, జెగ్గ నరేష్

కాలువలో పడిపోతున్న వాహనాలు



సరైన రహదారి లేకపోవడంతో కార్లు, ద్విచక్ర వాహనాలు కాలువలో పడుతున్నాయని తెలిపారు.ఇప్పటికే నాలుగైదు సార్లు వాహనదారులు ప్రమాదాల బారిన పడిన ఘటనలు చోటుచేసుకున్నాయని, అదృష్టవశాత్తూ ప్రాణనష్టం తప్పిందన్నారు. కాలువలో నీటి ప్రవాహం ఉన్న సమయంలో వాహనం పడితే ప్రాణాపాయం తప్పదని ఆందోళన వ్యక్తం చేశారు.అధికారులు ఇప్పటికైనా స్పందించి బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేయాలని, అప్పటివరకు వాహనదారులకు ఎలాంటి ప్రమాదం జరగకుండా రక్షణ చర్యలు చేపట్టాలని స్థానికులు కోరారు.

-గ్రామస్తుడు, బోదాస్ మహేష్, గోపాల్ పల్లి

ఘనంగా మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణ రెడ్డి జన్మదిన వేడుకలు

- -భారీ బైక్ ర్యాలీ... ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు, బ్రెడ్ పంపిణీ

పెద్దపల్లి, ప్రభాతవార్త :



పెద్దపల్లి నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం తన రాజకీయ జీవితాన్ని అంకితం చేసిన బీజేపీ మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణ రెడ్డి 67వ జన్మదిన వేడుకలు పెద్దపల్లి గుజ్జుల రామకృష్ణారెడ్డి నివాసంలో ఘనంగా నిర్వహించారు. గుజ్జుల ఆప్త మిత్రులు టిఆర్ఎస్ నాయకులు కౌసిక హరి, రామకృష్ణారెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.బీజేపీ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్లె సదానందం మాట్లాడుతూ.. గుజ్జుల రామకృష్ణ రెడ్డి ఎల్లప్పుడూ ప్రజలతో మమేకమై, వారి సమస్యలను తెలుసుకుంటూ పరిష్కారం కోసం నిరంతరం కృషి చేసే నాయకుడని కొనియాడారు. పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధితో పాటు బలహీన వర్గాల హక్కుల పరిరక్షణ కోసం ఆయన చేసిన సేవలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. విలువలతో కూడిన రాజకీయాలు, ప్రజల పట్ల బాధ్యత, పార్టీ కార్యకర్తల పట్ల ఆప్యాయత గుజ్జుల రామకృష్ణ రెడ్డి ప్రత్యేకతలని పేర్కొన్నారు. ఆయన రాజకీయ ప్రస్థానం యువతకు, పార్టీ కార్యకర్తలకు స్ఫూర్తిదాయకమని తెలిపారు. గుజ్జుల రామకృష్ణ రెడ్డి సంపూర్ణ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవిస్తూ, మరింత కాలం ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షి ంచారు. జన్మదిన వేడుకల్లో భాగంగా గుజ్జుల రామకృష్ణ రెడ్డి అభిమానులు, బీజేపీ కార్యకర్తలు ఆయన నివాసం నుంచి సుమారు 500 ద్విచక్ర వాహనాలతో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. పెద్దపల్లి పట్టణంలోని బస్టాండ్ నుంచి జెండా చౌరస్తా వరకు సాగిన ఈ ర్యాలీ ఉత్సాహభరితంగా కొనసాగింది. అనంతరం జెండా చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి గుజ్జుల రామకృష్ణ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు అక్కడ చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, రోగులకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. "ప్రజాసేవే లక్ష్యంగా.. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా.." గుజ్జుల రామకృష్ణ రెడ్డి మరింత ఉత్సాహంతో ప్రజాసేవలో ముందుకు సాగాలని ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, జంగ చక్రధర్ రెడ్డి, కన్నం అంజయ్య , ఠాకూర్ రామ్ సింగ్, శ్రీనివాస్ గౌడ్, పెండ్యాల కరుణాకర్, వెల్దంపల్లి శ్రీనివాసరావు, మోటం నర్సింగ్,కార్యకర్తలు, గుజ్జుల రామకృష్ణ రెడ్డి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలి

- శాతవాహన యూనివర్సిటీ బీసీ ఉమేష్ కుమార్
- శ్రీ చైతన్య ఫార్మసీ కళాశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



ప్రతి విద్యార్థి కష్టపడి క్రమశిక్షణతో చదివి భవిష్యత్తులో ఉన్నతమైన స్థాయికి ఎదగాలని శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఉమేష్ కుమార్ సూచించారు.శ్రీ చైతన్య ఫార్మసీ కళాశాలలో మొదటి గ్రాడ్యుయేషన్ డే ప్రోగ్రామ్ ను శుక్ర వారం కళాశాల ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా శాతవాహయూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఉమేష్ కుమార్ పాల్గొనిసరస్వతి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించినారు. అనంతరం విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. కళాశాల చైర్మన్ ముద్దసానిరమేష్ రెడ్డి తో కల్సి ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మొదట ప్రిన్సిపాల్ రామ నరసింహ రెడ్డి ప్రగతి నివేదిక చదివి వినిపించారు. ముఖ్య అతిథి ఉమేష్ కుమార్ మాట్లాడుతూ...విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయిలో ఉండాలని, ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని సూచించారు. కళాశాలకు, తల్లిదండ్రులకు పేరు వచ్చేలా ఎదగాలని కోరారు. పట్టా సర్టిఫికెట్లను అందుకున్న విద్యార్థులను అభినందించారు. విద్యార్థులను ప్రోత్సహిం చేందుకు ఇలాంటి ప్రోగ్రామ్ లు దోహదపడతాయని అన్నారు. సీనియర్లు తమ జూనియర్ విద్యార్థులకు ఆదర్శంగా నిలువాలని సూచించారు. ఫార్మసీ విద్యార్థుల కోసం రానున్న కాలంలో శాతవాహన యూనివర్సిటీలో ప్లేస్మెంట్ డ్రైవ్ నిర్వహిస్తామని అందులో శ్రీ చైతన్య కళాశాల విద్యార్థులు పాల్గొనాలని వైస్ ఛాన్సలర్ కోరారు. కళాశాల చైర్మన్ముద్దసాని రమేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రాణాలను కాపాడే ప్రొఫెషనల్ లో ఉన్న ఫార్మసీ విద్యార్థుల సేవలు దేశానికి అవసరమని అన్నారు. సక్సెస్ అనేది మీ చేతిలో ఉందని, అందరూ అలెర్ట్ గా ఉండి ఎప్పటికపుడు అప్డేట్ అవుతూ మారుతున్న టెక్నాలజీ కి అనుగుణముగా మారి ఎదగాలని సూచించారు. వర్క్ హార్డ్, ఛాలెంజ్ లు వస్తాయి, ఎదుర్కొని నిలబడాలని తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని కోరారు.పట్టా పొందిన విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉండాలనిడైరెక్టర్ నరేందర్ రెడ్డి, సెక్రటరీ సాయిచైతన్య రెడ్డి ఆకాంక్షించారు. 2012 నుండి 2026 వరకు యూనివర్సిటీ స్థాయిలో బంగారు పథకాలను సాధించిన, కళాశాలలో పేపర్లుగా నిలిచిన విద్యార్థులకు ముఖ్య అతిథి ఫార్మసీ పట్టా సర్టిఫికెట్లను అందించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య కళాశాలడైరెక్టర్ కర్ర నరేందర్ రెడ్డి, సెక్రటరీ సాయిచైతన్య రెడ్డి, ప్రిన్సిపాల్ రామ్ నరసింహ రెడ్డి, శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలల ప్రిన్సిపల్స్ వెంకటేశ్వర్లు, ప్రసాద రాజు, ఫ్యాకల్టీ,విద్యార్థులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన జర్నలిస్టులు

సాయి కృష్ణ-శ్రీజ దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన ప్రెస్ క్లబ్ సభ్యులు

పెద్దపల్లి, ప్రభాతవార్త: వార్త పత్రిక పెద్దపల్లి రూరల్ రిపోర్టర్ జల్ది శంకర్-లక్ష్మి దంపతుల కుమారుడు జల్ది సాయి కృష్ణ శ్రీజ వివాహ వేడుకలు పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని రెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఆదివారం ఘనంగా జరిగాయి. మీ వివాహ వేడుకల్లో వార్త, ఇతర పత్రికల జర్నలిస్టులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వధూవరులు జల్ది సాయి కృష్ణ-శ్రీజలను జర్నలిస్టులు ఆశీర్వదిం,చి శుభాకాంక్షలు తెలిపారు. వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ వ్యవస్థాపకులు అరెల్లి మల్లేష్, పెద్దపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడ్ల శ్రీనివాస్, టీయూడబ్ల్యూజే (హెచ్143) నేషనల్ కౌన్సిల్ మెంబర్ అంకరి ప్రకాష్, జర్నలిస్టులు కాల్వ రమేష్, కొమరోజు చంద్రమోహన్, పీవీ రావు, చిందం రమేష్, చెరుకు శంకర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



మండలానికే ప్రజావాణి!

జిల్లా కేంద్రానికి వెళ్లే బాధ తప్పినట్టే

ప్రతి సోమవారం మండల కేంద్రాల్లోనే అర్జీల స్వీకరణ

సమయం, ప్రయాణ ఖర్చులు మిగులుతాయని ప్రజల హర్షం

స్థానికంగానే సమస్యల పరిష్కారానికి అవకాశం

మున్సిపల్ కార్పొరేషన్ లో కూడా ప్రజావాణి ఏర్పాటు చేయాలని ప్రజాసంఘాల వినతి



గోదావరిఖని ,ప్రభాతవార్త: సమస్య చెప్పుకునేందుకు జిల్లా కేంద్రానికి వెళ్లాల్సిన అవసరం లేకుండా మండల కేంద్రాల్లోనే ప్రజావాణి నిర్వహించాలన్న జిల్లా యంత్రాంగం నిర్ణయంపై ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోంది. ఆగస్టు 17 నుంచి ప్రతి సోమవారం మండల స్థాయిలో ప్రజావాణి నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ప్రకటించారు. దీంతో గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఎంతోకాలంగా ఉన్న ఇబ్బందికి పరిష్కారం లభించినట్లయింది. ముఖ్యంగా దూర మండలాల నుంచి జిల్లా కేంద్రానికి రావాల్సిన పరిస్థితి తప్పనుండటంతో ప్రయాణ సమయం, రవాణా ఖర్చులు ఆదా కానున్నాయి.

ఇన్నాళ్లూ.. జిల్లా కేంద్రానికే

ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే ప్రజావాణికి దరఖాస్తు సమర్పించేందుకు పలువురు జిల్లా కేంద్రానికి రావాల్సి వచ్చేది. ఒక చిన్న సమస్యకు కూడా బస్సులు, ఆటోలు, ఇతర రవాణా మార్గాలపై ఆధారపడి పెద్దపల్లి రావాల్సిన పరిస్థితి ఉండేది. దూర ప్రాంతాల ప్రజలకు ఇది మరింత భారంగా మారేది. ఉదయం బయలుదేరితే తిరిగి ఇంటికి చేరుకునే వరకు రోజంతా గడిచిపోయేది. రోజువారీ కూలి పనులు చేసుకునేవారు అయితే ఒక రోజు ఆదాయాన్ని కూడా కోల్పోయేవారు.

మండల కేంద్రంలోనే అర్జీ

కొత్త విధానంతో ఇక ఈ ఇబ్బందులు తగ్గనున్నాయి. ప్రజలు తమ మండల కేంద్రంలోనే ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణికి హాజరై సమస్యలు, వినతులు, ఇతర దరఖాస్తులను సంబంధిత అధికారులకు అందజేయవచ్చు. తమ ప్రాంతానికి సంబంధించిన సమస్యలను స్థానికంగానే అధికారుల దృష్టికి తీసుకెళ్లే అవకాశం కలగనుంది. దీంతో అధికారులను కలవడానికి జిల్లా కేంద్రం వరకు వెళ్లాల్సిన అవసరం ఉండదని ప్రజలు చెబుతున్నారు.

వృద్ధులు.. మహిళలకు వెసులుబాటు

జిల్లా కేంద్రానికి వెళ్లడం వృద్ధులు, మహిళలు, దివ్యాంగులు, కూలీలు, రైతులకు అనేక సందర్భాల్లో ఇబ్బందికరంగా ఉంటుంది. రవాణా సౌకర్యం సరిగా లేకపోవడం, ఇతరులపై ఆధారపడాల్సి రావడం వంటి సమస్యలు ఎదురవుతుంటాయి. మండల స్థాయిలోనే ప్రజావాణి అందుబాటులోకి రావడంతో వీరికి మరింత వెసులుబాటు కలగనుంది. అవసరమైన పత్రాలతో మండల కేంద్రానికి చేరుకుని దరఖాస్తు సమర్పించి తిరిగి తమ పనులకు వెళ్లే అవకాశం ఉంటుంది.

అధికారులకు చేరువలో సమస్యలు

స్థానిక సమస్యలపై మండల స్థాయి అధికారులకు ఇప్పటికే అవగాహన ఉండటం మరో ప్రయోజనం. భూ వివాదాలు, పింఛన్లు, రేషన్, ఇళ్ల పథకాలు, తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు, విద్యుత్తు, వ్యవసాయం తదితర అంశాలపై వచ్చే దరఖాస్తులను సంబంధిత శాఖలకు పంపించి పరిష్కారానికి చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. సమస్యను చెప్పుకునేందుకు ప్రజలు దూరం వెళ్లాల్సిన అవసరం లేకపోవడం పాలనను మరింత ప్రజలకు చేరువ చేస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

స్వీకరణతో సరిపెట్టొద్దు

అయితే మండల స్థాయిలో ప్రజావాణి నిర్వహించడంతోనే కార్యక్రమం విజయవంతమైనట్లు కాదని ప్రజలు అంటున్నారు. వచ్చిన ప్రతి దరఖాస్తును అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల మేరకు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలి. పరిష్కారం సాధ్యం కాని సమస్యలైతే కారణాలను దరఖాస్తుదారులకు స్పష్టంగా తెలియజేయాలి. దరఖాస్తులపై తీసుకున్న చర్యలను నమోదు చేసి పర్యవేక్షి స్తే ప్రజావాణిపై మరింత నమ్మకం పెరుగుతుంది.

ప్రజలకు.. ప్రభుత్వానికి ప్రయోజనం

మండల స్థాయిలో ప్రజావాణి నిర్వహించడం వల్ల ప్రజల సమస్యలు స్థానికంగానే గుర్తించే అవకాశం పెరుగుతుంది. అదే సమయంలో జిల్లా స్థాయిలో దరఖాస్తుల భారమూ తగ్గుతుంది. చిన్న సమస్యల కోసం జిల్లా కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి తగ్గుతుంది. అవసరమైన సందర్భాల్లో మాత్రమే ఉన్నతాధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లే అవకాశం ఉంటుంది.'ప్రజల వద్దకే పాలన' అన్న భావనకు మండల ప్రజావాణి ఆచరణాత్మక రూపమని పలువురు పేర్కొంటున్నారు. ఆగస్టు 17 నుంచి ప్రారంభమయ్యే ఈ కార్యక్రమం ద్వారా తమ సమస్యలకు సత్వర పరిష్కారం లభించాలని ప్రజలు ఆశిస్తున్నారు. కలెక్టర్ తీసుకున్న నిర్ణయం కేవలం దరఖాస్తుల స్వీకరణకే పరిమితం కాకుండా.. పరిష్కార వేదికగా మారితే ప్రజలకు మరింత ప్రయోజనం చేకూరనుంది.రామగుండం కార్పొరేషన్ పరిధిలో కూడా ప్రజావాణి ఏర్పాటు చేస్తే ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించే వీలవుతుందని ప్రజా సంఘాలు వినతి చేస్తున్నాయి. కార్పొరేషన్లో ఏరోజుకారోజు విచ్చలవిడిగా సమస్యలు పేరుకపోతుండడం అధికారులు పట్టించుకోకపోవడం ఇబ్బందులకు గురిచేస్తున్నాయి .ఇటువంటి పరిస్థితులలో ప్రజావాణి కార్పొరేషన్ లో కూడా ఏర్పాటు చేస్తే చక్కటి ఫలితాలను అందిస్తుందని వారు కోరుతున్నారు.

రేషన్ కార్డుపై మోదీ బొమ్మ వేయాల్సిందే

-తుమ్మల శ్రీనివాస్ రావు

బయ్యారం,ప్రభాతవార్త,ఆగస్టు16:



తెలంగాణలో పంపిణి చేస్తున్న రేషన్ కార్డులపై ప్రధాని మోదీ బొమ్మ వేయాల్సిందేనని బీజేపీ బయ్యారం మండల ప్రధాన కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం అర్హులైన వారికి రేషన్ కార్డులు పంపిణీ చేపట్టనున్న నేపథ్యంలో రేషన్ కార్డులపై సీఎం రేవంత్,డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క,మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిల ఫొటోలు మాత్రమే ప్రింట్ చెయ్యడంపై బీజేపీ పార్టీ బయ్యారం మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రావు స్పందించారు.తెలంగాణలో రేషన్ కార్డు వినియోగదారులకు రాష్ట్ర ప్రభుత్వం కేవలం కిలో బియ్యం మాత్రమే ఇస్తోందని,కానీ కేంద్ర ప్రభుత్వం 5 కిలోలు ఇస్తోందని గుర్తు చేశారు.ఎక్కువ బియ్యం కేంద్రం ఇస్తున్నప్పుడు మోదీ ఫొటో వేయకుండా కార్డులు ఎలా పంపిణీ చేస్తారని శ్రీనివాస్ రావు ప్రశ్నిస్తున్నారు.మోదీ ఫొటో వేశాకే రేషన్ కార్డులు పంపిణీ చెయ్యాలని, అప్పటి దాకా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిలిపి వేయాలని డిమాండ్ చేశారు.అలాగే మోదీ ఫొటో లేకుండా కార్డుల పంపిణీ చేపడితే పార్టీ తరపున నిరసన కార్యక్రమాలు చేపడుతామని తుమ్మల ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

రైతు బీమా పాలసీ ప్రీమియం చెల్లించాలి

-సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు శ్రీనివాస్

గార్ల,ఆగస్టు16,ప్రభాతవార్త:



రైతుభీమా పాలసీ ప్రీమియం చెల్లించాలని సిపిఐ రాష్ట్ర సమితి సుభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఈ నెల 13నాటికి రైతు బీమాపాలసీ ముగిసినట్లుగా పత్రికల్లో వార్తవచ్చిందని ఈ విషయంలో రాష్ట్రప్రభుత్వ నిరక్ష్యాన్ని భారతకమ్యూనిస్టు పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. వెంటనే రైతులకు రైతు బీమా కొనసాగునట్లు ప్రీమియం చెల్లించాలని ఈ విషయంలో నిర్లక్ష్యం చేసిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పై గౌరవ ముఖ్యమంత్రి అలాగే గౌరవ వ్యవసాయ శాఖ మాత్యులు స్పందించి ప్రభుత్వము నుండి వెంటనే ప్రీమియం చెల్లించేట్లు చర్యలు తీసుకోవాలని లేనట్లయితే ప్రతిరోజు చనిపోయే అనేక మంది రైతులకు అన్యాయం జరుగుతుందని అన్నారు.వాళ్ల కుటుంబాలు రోడ్డు పాలవుతాయని అన్నారు. ఈ స్కీము ప్రతి గంట పాదాన్యమైన సమయంగా భావించి వెంటనే ప్రీమియం చెల్లించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. దేశంలో ఉన్న అభ్యుదయ వామపక్ష ఇతర వివిధ రంగాలలో పనిచేసే ప్రశ్నించే గొంతుకలు కేంద్ర ప్రభుత్వానికి అర్థమయ్యే పద్ధతిలో నిరసన వ్యక్తం చేయాలన్నారు. ప్రధానమంత్రి మాటలను ఖండిస్తున్నామని బేషరతుగా ప్రధాని మేదో నక్సల్స్ అనే మాటను ఉపసంహరించుకోవాలని చేసుకోవాలని డిమాండ్ చేశారు.

మాజీ మంత్రి రెడ్యా నాయక్‌ను పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు

మరిపెడ: ఆగస్టు 16;(ప్రభాత వార్త);

ఇటీవల మాజీ మంత్రి డీఎస్ రెడ్యా నాయక్‌కు కారు ప్రమాదం జరిగిన నేపథ్యంలో మరిపెడ పట్టణంలోని 4వ వార్డుకు చెందిన బీఆర్ఎస్ నాయకులు ఆయన స్వగ్రామమైన ఉగ్గంపల్లికి వెళ్లి పరామర్శించారు. ప్రమాదం నుంచి ఆయన సురక్షితంగా బయటపడటంతో నాయకులు, కార్యకర్తలు ఊరట వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రెడ్యా నాయక్‌ను కలిసి ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు, ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. తనను పరామర్శించేందుకు వచ్చిన అభిమానులు, కార్యకర్తలకు రెడ్యా నాయక్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా రెడ్యా నాయక్ మాట్లాడుతూ..ా అభిమానులు, కార్యకర్తల ఆశీస్సులే నాకు శ్రీరామరక్ష. మీ అందరి ప్రేమాభిమానాలు, ఆశీస్సులు ఎల్లప్పుడూ నాకు అండగా ఉంటాయి" అని అన్నారు. తనపై అభిమానంతో పరామర్శించేందుకు వచ్చిన నాయకులు, కార్యకర్తలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బల్లెం సురేష్, మక్సూద్, బల్లెం రామన్న, కొప్పుల రాము, సందుల యాకూబ్, రవి, జనక రమేష్, దోమల అరవింద్ తదితరులు పాల్గొన్నారు.



సీతారామ ప్రాజెక్టుపై వాస్తవాలు వెల్లడిస్తాం

ఆగస్టు 18న సీపీఎం ఉమ్మడి జిల్లా నాయకత్వం పరిశీలన

కొత్తగూడెం టౌన్, ఆగష్టు 16 ప్రభాతవార్త:



సీతారామ, సీతమ్మ సాగర్ ప్రాజెక్టులపై వాస్తవాలను ప్రజలకు వెల్లడించేందుకు ఆగస్టు 18న సీపీఎం ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయకత్వం ప్రాజెక్టుల పరిశీలన చేపట్టనున్నట్లు జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు తెలిపారు. మంచికంటి భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సీతారామ కాలువ ద్వారా తుమ్మల చెరువుకు నీరు అందించి 7.89 లక్షల ఎకరాలకు సాగునీరు ఇస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేసిన ప్రకటన ఆచరణలో కనిపించలేదని విమర్శించారు. మంత్రుల మాటలు నమ్మి నార్లు పోసిన రైతులకు నిరాశే మిగిలిందన్నారు. సీతమ్మ సాగర్ బహుళ ప్రయోజన ప్రాజెక్టుపై ప్రభుత్వం దృష్టి సారించడం లేదని ఆరోపించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 413 చెరువులకు సీతారామ ద్వారా సాగునీరు అందించే అవకాశం ఉన్నా ప్రభుత్వం విఫలమైందన్నారు. పాత డీపీఆర్ ప్రకారం కిన్నెరసాని, రోళ్లపాడు, బయ్యారం చెరువులకు నీరు అందించాలని డిమాండ్ చేశారు. సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు అన్నవరపు కనకయ్య మాట్లాడుతూ.. ఆగస్టు 18న జరిగే పరిశీలన కార్యక్రమంలో అశ్వాపురం, బూర్గంపాడు, ములకలపల్లి, పాల్వంచ, అన్నపురెడ్డిపల్లి, చండ్రుగొండ, జూలూరుపాడు మండలాల రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ, కె. బ్రహ్మచారి, లిక్కి బాలరాజు, రేపాకుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

తీజ్ వేడుకల్లో పాల్గొన్న జగ్గుతండ సర్పంచ్ బొల్లి జయంతి

బయ్యారం,ప్రభాతవార్త,ఆగస్టు16:

శ్రావణమాసంలో గిరిజనులు అత్యంత సాంప్రదాయంగా జరుపుకునే తీజ్ పండుగ వేడుకలు జగ్గుతండ పంచాయతీలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు సర్పంచ్ బొల్లి జయంతి వెంకటకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై స్థానిక బంజారా సోదరీమణులతో ఆడి పాడారు. ఈ సందర్భంగా సర్పంచ్ జయంతి వెంకటకృష్ణ మాట్లాడుతూ ఆ దేవుని ఆశీస్సులతో గ్రామంలోని ప్రజలందరూ కుల మతాలకతీతంగా అందరి పండుగలను కలిసిమెలిసి జరుపుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బానోత్ స్వాతి,దుర్గారావు,లలిత గ్రామస్తులు సైదులు, వెంకటేష్,గ్రామ పెద్దలు, సోదరులు, సోదరిమణులు, ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ ముందస్తు జయంతి వేడుకలు

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామంలోని అంబేద్కర్ కూడలి వద్ద బహుజన వీరుడు, బడుగు బలహీన వర్గాల ఆత్మగౌరవ ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి ఉత్సవాలను ముందస్తుగా అత్యంత ఘనంగా నిర్వహించారు. " సర్దార్ సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం" తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు గండి రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఉత్సాహ భరిత వాతావరణంలో జరిగాయి.ముందుగా అంబేద్కర్ కూడలి వద్ద ఏర్పాటు చేసిన సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పాపన్న గౌడ్ అమరవీరుల స్ఫూర్తిని స్మరించుకుంటూ జోహార్లు అర్పించారు. జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని సంఘం నాయకులు, యువకులు కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి, అలాగే స్థానిక ప్రజలకు స్వీట్లు పండ్లను ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గండి రంజిత్ కుమార్ మాట్లాడుతూ...నిరంకుశ పాలకుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించి, సబ్బండ వర్గాలకు రాజ్యాధికారం సాధించిపెట్టిన మొట్టమొదటి బహుజన చక్రవర్తి సర్వాయి పాపన్న గౌడ్ అని ఆయన పోరాట స్ఫూర్తి, పౌరుషం, ధైర్యసాహసాలు నేటి యువతకు భావితరాలకు ఎంతో ఆదర్శం. ఆయన ఆశయ సాధన కోసం బడుగు, బలహీన వర్గాలు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా జనగామ జిల్లాను సర్దార్ సర్వాయి పాపన్న జిల్లాగా ప్రకటించాలని రాష్ట్ర



ప్రభుత్వానికి విన్నవించారు. ఐదు సంవత్సరాలు గడుస్తున్న ప్రమాదవశాత్తు తాడిచెట్టి పైనుండి మరణించిన కుటుంబాలకు ఐదు లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించక పోవడం బాధాకరమని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి చనిపోయిన గీత కార్మికుల కుటుంబాలకు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో స్థానిక గౌడ సంఘం నాయకులు, గ్రామస్తులు, యువకులు సర్వాయి పాపన్న అభిమానులు వెంకటేశ్వర పల్లి గ్రామ ఉపసర్పంచ్ రేవెల్లి వెంకటేశ్వర్లు కోరపల్లి మాజీ ఎంపిటిసి సభ్యులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ వార్డ్ మెంబర్లు బండారి ప్రశాంత్ గోదారి కొమరయ్య మాట్ల సురేష్ మైనార్టీ యువ నాయకులు సజాద్ మహమ్మద్ పౌడాల లక్ష్మ య్య పింగిలి శ్రీనివాస్ పెంగిలి రమేష్ గండి యాదగిరి మొగిలిపాక లక్ష్మ ణ్ గౌడ్, ఉయ్యాల రాకేష్ గడ్డం శ్రీనివాస్ ఉయ్యాల సారయ్య రాహుల్ గండి చంద్రమోళి తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ రేషన్ కార్డులో ప్రధాని నరేంద్ర మోదీ ఫోటో తప్పనిసరిగా పెట్టాలి

బీజేపీ మండల అధ్యక్షులు ఎడపల్లి పరశురాములు

బోయిన్‌పల్లి, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా పంపిణీ చేయనున్న స్మార్ట్ రేషన్ కార్డులో కేవలం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటో మాత్రమే కాకుండా, భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఫోటోను కూడా తప్పనిసరిగా ముద్రించాలని భారతీయ జనతా పార్టీ బోయిన్‌పల్లి మండల శాఖ డిమాండ్ చేస్తోంది.దేశవ్యాప్తంగా అమలవుతున్న ప్రజా పంపిణీ వ్యవస్థలో కేంద్ర ప్రభుత్వమే కీలకపాత్ర పోషిస్తూ, ఆహార ధాన్యాల సరఫరా మరియు సబ్సిడీ ద్వారా రాష్ట్రాలకు, ప్రజలకు భారీగా సహకరిస్తోంది. తెలంగాణ ప్రజలకు అందుతున్న రేషన్‌లో కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యం అత్యంత కీలకమైనది.అందువల్ల స్మార్ట్ రేషన్ కార్డుపై రాష్ట్ర ముఖ్యమంత్రి ఫోటోతో పాటు, కేంద్ర ప్రభుత్వ సహకారాన్ని ప్రతిబింబించేలా ప్రధానమంత్రి



నరేంద్రమోదీ ఫోటోను కూడా సముచితంగా ముద్రించాలని బీజేపీ బోయిన్‌పల్లి మండలశాఖ డిమాండ్ చేస్తోంది.ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు,ఆహార భద్రత విషయంలో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని ప్రజలకు తెలియజేయడం ప్రభుత్వ బాధ్యత. రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజా సంక్షేమ పథకాలను వ్యక్తిగత ప్రచార వేదికలుగా మార్చకూడదు.స్మార్ట్ రేషన్ కార్డులో ప్రధాని నరేంద్ర మోదీ ఫోటోను చేర్చడంపై రాష్ట్ర ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాము.లేనిపక్షంలో బీజేపీ బోయిన్ పల్లి మండల శాఖ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమం, ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఎడపల్లి పరశురామ్ హెచ్చరించారు.

ఫోటోగ్రఫీ పోటీల్లో కంది భజరంగ్ ప్రసాద్‌కు ద్వితీయ బహుమతి

జాతీయ, రాష్ట్ర స్థాయిలో 82 అవార్డులతో అరుదైన గుర్తింపు

నల్గొండ , ఆగస్టు 16,ప్రభాతవార:



ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ స్టేట్ ఫోటో జర్నలిస్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫోటోగ్రఫీ పోటీలలో నల్లగొండ జిల్లా సాక్షి సీనియర్ ఫోటో జర్నలిస్ట్ కంది భజరంగ్ ప్రసాద్ ద్వితీయ బహుమతిని కైవసం చేసుకున్నారు. ఆయన ప్రతిభకు గుర్తింపుగా ద్వితీయ బహుమతితో పాటు నగదు పురస్కారాన్ని ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా అందజేయనున్నట్లు తెలంగాణ స్టేట్ ఫోటో జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షుడు ఏ. గంగాధర్, ప్రధాన కార్యదర్శి కే.ఎన్. హరి ఒక ప్రకటనలో తెలిపారు.ఫోటో జర్నలిజం రంగంలో కంది భజరంగ్ ప్రసాద్ అందిస్తున్న సేవలు, ఆయన తీసిన ఛాయాచిత్రాల్లోని సామాజిక స్పృహ, సృజనాత్మకత, సమకాలీన అంశాలను కళ్లకు కట్టినట్లు ఆవిష్కరించే నైపుణ్యానికి ఈ అవార్డు మరోసారి నిదర్శనంగా నిలిచింది. వార్తా సంఘటనలను కేవలం చిత్రాలుగా కాకుండా, వాటి వెనుక ఉన్న భావాన్ని, సమస్యను, ప్రజల జీవన పరిస్థితులను ప్రతిబింబించేలా ఆయన ఛాయాచిత్రాలు ఉండటం విశేషం.



ఒక సంఘటనను మాత్రమే కాకుండా, ఆ సంఘటనకు సంబంధించిన పూర్తి భావోద్వేగాన్ని ప్రేక్షకులకు అందించడమే మంచి ఫోటో జర్నలిజం లక్ష్య మని నిరూపిస్తూ కంది భజరంగ్ ప్రసాద్ అనేక ఛాయాచిత్రాలను అందించారు. ఆయన సాధించిన 82 అవార్డులు ఫోటోగ్రఫీ పట్ల ఆయనకున్న అంకితభావానికి, వృత్తి నైపుణ్యానికి నిదర్శనంగా పలువురు పేర్కొన్నారు.

82 అవార్డులతో అరుదైన ఘనత

కంది భజరంగ్ ప్రసాద్ ఇప్పటికే ఫోటో జర్నలిజం రంగంలో తనదైన ముద్ర వేసుకున్నారు. ఇప్పటివరకు జాతీయ, రాష్ట్ర స్థాయిలో మొత్తం 82 అవార్డులు సాధించడం విశేషం. వివిధ సామాజిక, రాజకీయ, సాంస్కృతిక, ప్రజా సమస్యలకు సంబంధించిన సంఘటనలను తన కెమెరాలో బంధిస్తూ ఎన్నో సందర్భాల్లో ప్రశంసలు, పురస్కారాలు అందుకున్నారు.ఒక ఫోటోలో

అభినందనల వెల్లువ

ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీల్లో ద్వితీయ బహుమతి సాధించడంతో కంది భజరంగ్ ప్రసాద్‌కు జర్నలిస్టులు, ఫోటో జర్నలిస్టులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు అభినందనలు తెలిపారు. జాతీయ, రాష్ట్ర స్థాయిలో 82 అవార్డులు సాధిస్తూ నల్లగొండ జిల్లాకు, ఫోటో జర్నలిజం రంగానికి గుర్తింపు తీసుకురావడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా లభిస్తున్న ఈ పురస్కారం తన ఫోటో జర్నలిజం ప్రయాణంలో మరింత ప్రోత్సాహాన్ని అందిస్తుందని, భవిష్యత్‌లో మరింత నాణ్యమైన, సామాజిక స్పృహ కలిగిన ఛాయాచిత్రాలను అందించేందుకు ఇది స్ఫూర్తినిస్తుందని కంది భజరంగ్ ప్రసాద్ తెలిపారు.

ఘనంగా బోనాల పండుగ

నడిగూడెం, ఆగస్టు 16, ప్రభాతవార్త:

మండలంలోని బృందావనపురం గ్రామంలో బోనాల పండుగ ఆదివారం ఘనంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. బోనాలను ఎత్తుకొని గ్రామ వీధుల గుండా ఊరేగింపుగా ముత్యాలమ్మ గుడి వద్దకు చేరుకొని పూజలు చేపట్టారు. మొక్కులు తీర్చుకున్నారు. వర్షాలు బాగా కురవాలని పంటలు బాగా పండాలని ముత్యాలమ్మ దేవతను ప్రార్థించారు. కోరిన కోరికలు నెరవేరాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తేజస్విని, సర్పంచి కంభంపాటి సరిత చైతన్య, ఉపసర్పంచ్ పుట్టా సైరమ్మ గౌడ్ తదితరులు పాల్గొని పూజలు నిర్వహించారు.

రెండు బస్సులు ఢీ తప్పిన పెను ప్రమాదం

ఊపిరి పీల్చుకున్న ప్రయాణికులు

మునగాల, ఆగస్టు 16, ప్రభాతవార్త:



సూర్యాపేట జిల్లా మునగాల మండల పరిధిలోని ఆకుపాముల వద్ద ఎన్ హెచ్ 65 నెంబర్ జాతీయ రహదారి పై రెండు బస్సులు ఢీకొన్న ఘటనలో పెను ప్రమాదం తప్పిన సంఘటన ఆదివారం తెల్లవారు జామున చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జాతీయ రహదారి పై రెండు బస్సులు ఢీకొట్టడంతో 63 మంది ప్రయాణికుల కు ఈ ప్రమాదం లో ముగ్గురికి స్వల్ప గాయాలైనట్లు పోలీసులు తెలిపారు.నర్సాపూర్ నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్న శ్రీకృష్ణ ట్రావెల్స్ ప్రైవేట్ బస్సును, ఏలూరు నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్న ఏపీఎస్ఆర్టీసీ సూపర్ లగ్జరీ బస్సు వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. దీంతో రెండు బస్సులు ఒక్కసారిగా అదుపుతప్పి ప్రమాదానికి గురైనట్లు తెలిపారు.డ్రైవర్ఇరుక్కుపోవడంతో ఉక్కంఠ ప్రమాద తీవ్రతతో ఏపీఎస్ఆర్టీసీ బస్సు డ్రైవర్ క్యాబిన్ లోఇరుక్కుపోయాడు. దీంతో పోలీసు సిబ్బంది, ఎన్‌హెచ్65 సిబ్బంది, ఫైర్ సిబ్బంది. డ్రైవర్‌ను బయటకు తీసేందుకు సుమారు రెండు గంటల పాటు శ్రమించి సురక్షితంగా బయటకు తీశారు.ప్రమాద సమయంలో శ్రీకృష్ణ ట్రావెల్స్ బస్సులో 31 మంది, ఏపీఎస్ఆర్టీసీ సూపర్ లగ్జరీ బస్సులో 32 మంది ప్రయాణికులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. మొత్తం 63 మంది ప్రయాణికులు ఉండగా, అదృష్టవశాత్తూ ప్రాణనష్టం జరగలేదన్నారు. ముగ్గురికి స్వల్ప గాయాలు కాగా, మిగిలిన ప్రయాణికులు సురక్షితంగా గమ్య స్థలానికి చేరేలా చర్యలుతీసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సంజీవరెడ్డి తెలిపారు.

ఘనంగా సంతోష్ రెడ్డి జన్మదిన వేడుకలు

మిర్యాలగూడ, ఆగస్టు 16 ప్రభాతవార్త



మిర్యాలగూడ పట్టణం హౌసింగ్ బోర్డు లోని 5 వార్డ్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి రెడబోతు సంతోష్ రెడ్డి జన్మదిన వేడుకలను స్థానిక బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లబోతు భాస్కరరావు సమక్షంలో కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంతోష్ రెడ్డిని శాలువాలు, పూలమాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పెద్ది శ్రీనివాస్ గౌడ్, 17వ వార్డు ఇంచార్జ్ గంట శ్రావణ్ రెడ్డి, నాయకులు పద్మ శెట్టి కోటేశ్వరరావు, తిరంశెట్టి కోటేశ్వరరావు, చిన్న, దుర్గాప్రసాద్, అంజన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభగల విద్యార్థులకు బి ఎల్ ఆర్ బ్రదర్స్ విద్యా కానుక

మిర్యాలగూడ, ఆగస్టు 16 ప్రభాతవార్త



స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా మిర్యాలగూడ మండలం తుంగపాడు జడ్పి ఉన్నత పాఠశాలలో 2025 26 విద్యాసంవత్సరం పదోతరగతిలో ప్రతిభ చాటిన ఇద్దరు విద్యార్థులకు బీ ఎల్ ఆర్ బ్రదర్స్ ప్రతినిధి సూదిరెడ్డి శేఖర్ రెడ్డి ఆదివారం రూ. 5 వేల చొప్పున నగదు పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీ ఎల్ ఆర్ విద్యా కానుక ద్వారా ప్రభుత్వ బడుల్లో చదివే ప్రతిభగల విద్యార్థులను సంస్థ ప్రోత్సహిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం నూరుశాతం ఉత్తీర్ణత సాధించడం పట్ల ఉపాధ్యాయ సిబ్బందిని సన్మానించారు. ఈ కార్యక్రమం లో తుంగపాడు సర్పంచ్ బెడుదూరి వెంకట్ రెడ్డి, ఉప సర్పంచ్ నర్సింహా ప్రధానోపాధ్యాయురా లు మంగళ, నాయకులు కంచుగట్ల లింగయ్య యాదవ్, మచ్చ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.